తెలుగు మాసపత్రిక

# కమలవాణి

రూ.25/-
పేజీలు : 52
సంపుటి : 27 సంచిక : 7 ఆగస్టు 2026

# KAMALAVANI

- ప్రభుత్వ ఫలాలతో ప్రజలకు చేరువవుదాం



- విశాఖలో భాజపా రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో భాజపా జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్
- మన కలల్ని సాకారం చేసుకుందాం
- స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రధాని మోడీ







తిరుమలలో ఉత్తరప్రదేశ్ సిఎం యోగీ ఆదిత్యనాథ్,
భాజపా రాష్ట్ర అధ్యక్షులు పీవిఎన్ మాధవ్



తెలుగు మాసపత్రిక

# కమలవాణి

KAMALAVANI

సంపుటి : 27 సంచిక : 8 ఆగస్టు 2026

## లోపలి పేజీల్లో


ప్రభుత్వ ఫలాలతో ప్రజలకు చేరువవుదాం 4
ప్రతి గ్రామంలో కమలం వికసించాలి 8
రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో రాజకీయ తీర్మానం 12
ధన్యవాద తీర్మానం 14
గొప్ప కలను సాకారం చేసుకునేలా భారత్ అడుగులు 16
దేశ ఐక్యతకు పునరంకితం కావాలి 20
రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైన సేవా సంకల్ప్ అభియాన్ 26
యువతే దేశ నిర్మాతలు 28
సేవ కోసమే రాజకీయాల్లోకి 30
వికసిత్ భారత్ లక్ష్యసాధనలో యువతదే కీలకపాత్ర 32
దేశ శ్రేయస్సుకోరేవారు నాయకులు 34
విముక్త జాతుల అభ్యున్నతికి కేంద్రం కట్టుబడి ఉంది 36
డీనోటిఫైడ్ జాతులకు సామాజిక న్యాయం, ఆర్థిక సాధికారత అందించడమే 38
మహనీయుల త్యాగాలకు, కార్యకర్తల శ్రమకు ప్రతీక 40
భాజపా జాతీయ నూతన కార్యవర్గం 45
న్యూఢిల్లీలో బ్రిక్స్ సదస్సు విజయవంతం 46
నిర్ణయాల అమలుకు 'బ్రిక్స్ శాశ్వత యంత్రాంగం 50
ఐరాస, ఆర్థిక సంస్థల్లో సంస్కరణలు తప్పనిసరి 52
ప్రధాని మోడీ సమావేశాలు 54
ఆంధ్రప్రదేశ్‌లో ప్రజారోగ్య వ్యవస్థకు భారీ ఊతం 58
పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు ప్రారంభం 60


మీ వార్తలు, సంబంధిత ఫొటోలు, ఫొటోలోని వారి పేర్లు, బాధ్యతలతో సహా మెయిల్‌లో కూడా కమలవాణికి పంపించవచ్చు. మీరు పంపాల్సిన చిరునామా ఈ మెయిల్ Kamalavani 2017@ gmail.com

Published and Printed by NUKALA MADHUKAR on behalf of Bharateeya Janata Party and Printed at Kala Jyoti Process Pvt Ltd, Nidumukkala village, Tadikonda mandal,GUNTUR - 522016. A.P. Editor : VAMARAJU SREE SATYA MURTY Phone: 0866-2441135

Vulluri Gangadhar, Associate Editor,
Ch.Srinivas, Sub Editor

## సంపాదకీయం

# మోదీ కర్మయోగానికి సేవా నీరాజనం

ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోదీ ప్రజా జీవితంలో అలుపెరగకుండా శ్రమిస్తూ, 13 ఏళ్లు గుజరాత్ ముఖ్యమంత్రిగా, 12 ఏళ్లు భారత ప్రధానిగా మొత్తంగా 25 వసంతాల సుదీర్ఘ, చారిత్రక ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్నారు. ఈ అద్భుత ఘట్టాన్ని పురస్కరించుకుని భాజపా సెప్టెంబర్ 17వ తేదీ నుంచి అక్టోబర్ 17వ తేదీ వరకు దేశ వ్యాప్తంగా నెలరోజుల పాటు 'సేవా సంకల్ప అభియాన్' పేరిట ఒక బృహత్తర సేవా యజ్ఞానికి శ్రీకారం చుట్టింది. మోదీ ప్రవేశపెట్టిన విశిష్ట ప్రజా సంక్షేమ పథకాలను క్షేత్ర స్థాయిలో ప్రతి సామాన్యుడికి చేరువ చేయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం సాగుతోంది. దీనిలో భాగంగా మన ఆంధ్రప్రదేశ్‌లోనూ 13 రకాల వినూత్న సేవా కార్యక్రమాలను రూపొందించి దిగ్విజయంగా ప్రారంభించడం విశేషం.

గత 25 ఏళ్ల సుదీర్ఘ పాలనలో నరేంద్ర మోదీ గారు ఒక్క రోజు కూడా సెలవు తీసుకోలేదు. రోజుకు 16 నుంచి 18 గంటల పాటు నిరంతరం శ్రమిస్తూ, అవినీతి మరకలేని స్వచ్ఛమైన నాయకత్వాన్ని దేశానికి అందించారు. గుజరాత్ సీఎంగా భూకంప విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని ఆదర్శంగా పునర్నిర్మించడమే కాకుండా, 'సమరస్ గ్రామ యోజన', 'వైబ్రెంట్ గుజరాత్' లాంటి పథకాలతో సుపరిపాలనకు నమూనాగా నిలిపారు. అదే స్ఫూర్తితో ప్రధానిగా దేశ పగ్గాలు చేపట్టి సుమారు 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటకు తీసుకు వచ్చారు. 80 కోట్ల మందికి ఉచిత రేషన్, పక్కా ఇళ్లు, మరుగుదొడ్లు, ఆయుష్మాన్ భారత్ ద్వారా రూ. 5 లక్షల ఉచిత వైద్యం అందించి పేదల పాలిట ఆశాకిరణమయ్యారు. పద్మ అవార్డులను ఢిల్లీ సిఫారసు ల సంస్కృతి నుంచి విముక్తం చేసి, క్షేత్రస్థాయిలో సేవలందిస్తున్న నిజమైన సజ్జన శక్తికి దక్కేలా చేశారు.

ఆర్టికల్ 370, ట్రిపుల్ తలాక్ రద్దు లాంటి సాహసోపేత నిర్ణయాలతో జాతీయ భద్రతను పటిష్టం చేశారు. ఒకప్పుడు 'పాలసీ పక్షవాతం'లో ఉన్న దేశాన్ని నేడు జీఎస్టీ, జామ్ ట్రినిటీ, డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లాంటి కీలక సంస్కరణలతో ప్రపంచంలోనే అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా నిలిపారు. నూతన పార్లమెంట్ భవనంలో సెంగోల్ ప్రతిష్ఠాపన, చట్టసభల్లో మహిళలకు 33% రిజర్వేషన్లు, ఏకలవ్య పాఠశాలలు, ఆదిత్య-ఎల్1, చంద్రయాన్ లాంటి ప్రయోగాలతో సాంస్కృతిక, శాస్త్రీయ రంగాల్లో భారత పతాకాన్ని సగర్వంగా ఎగురవేశారు. 36 దేశాల అత్యున్నత పురస్కారాలు అందుకుని, 68 శాతం అప్రూవల్ రేటింగ్‌తో ప్రపంచంలోనే అత్యంత ప్రజాదరణ గల నాయకుడిగా విరాజిల్లుతున్న మోదీ గారికి మద్దతుగా ప్రతి కార్యకర్త ఈ 'సేవా సంకల్ప అభియాన్'లో భాగస్వామ్యమై నవభారత నిర్మాణానికి పునరంకితం కావాలి.

# ప్రభుత్వ ఫలాలతో ప్రజలకు చేరువవుదాం



## విశాఖ భాజపా రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో కార్యకర్తలకు

## జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్ ఆదేశం

భాజపా ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించడం ద్వారా ప్రజల మద్దతు పొందేలా కృషి చేయాలని భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నితిన్ నబిన్ పార్టీ కార్యకర్తలను, నాయకులను కోరారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సమావేశం విశాఖపట్నంలో ఆగస్టు 18న జరిగింది. ఈ సమావేవానికి ముఖ్యఅతిథిగా శ్రీ నితిన్ నబిన్ హాజరయ్యారు. భాజపా సంఘటనా జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీ బి.ఎల్.సంతోష్‌జీ, సంఘటన జాతీయ సహ ప్రధాన కార్యదర్శి శ్రీ శివప్రకాష్‌జీ, భాజపా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పి.వి.ఎన్. మాధవ్, భాజపా జాతీయ ఉపాధ్యక్షురాలు శ్రీమతి డి. పురందేశ్వరి, కేంద్రమంత్రి శ్రీ భూపతిరాజు శ్రీనివాసవర్మ, రాష్ట్రమంత్రి శ్రీ వై. సత్యకుమార్, రాష్ట్ర సంఘటనా ప్రధాన కార్యదర్శి శ్రీ మధుకర్‌జీ, లోక్‌సభ, రాజ్యసభ సభ్యులు, ఎమ్మెల్యేలు, జిల్లా ఇన్‌ఛార్జులు, మండల అధ్యక్షులు రాష్ట్ర పదాధికారులు, తదితరులు పాల్గొన్న ఈ సమావేశంలో రాబోయే కాలంలో అనుసరించాల్సిన వ్యూహాలపై సుదీర్ఘమైన, స్ఫూర్తిదాయకమైన దిశానిర్దేశం చేశారు. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వ అభివృద్ధి పథకాలు, సంక్షేమ కార్యక్రమాలను సమాజంలోని అట్టడుగు వర్గాలకు, ప్రతి గడపకూ చేరేలా చూడాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అదే సమయంలో, ప్రతిపక్షాలు అనుసరిస్తున్న ప్రతికూల రాజకీయాలకు ప్రజాస్వామ్యబద్ధంగా, హుందాగా సమాధానం చెప్పాలని కోరారు. బూత్ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పార్టీ సంస్థాగత వ్యవస్థను మరింత బలోపేతం చేయాల్సిన ఆవశ్యకతను ఆయన ఈ సమావేశంలో నొక్కి చెప్పారు.

### సింహాచల శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి దర్శనం

రాష్ట్ర కార్యవర్గ సమావేశాలకు హాజరయ్యే ముందు, శ్రీ నితిన్ నబిన్ విశాఖపట్నంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన సింహాచలాన్ని సందర్శించారు. అక్కడ కొలువై ఉన్న శ్రీ వరాహ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. విష్ణుమూర్తి యొక్క విశిష్టమైన వరాహ-నరసింహ అవతారమైన స్వామివారిని అత్యంత భక్తిశ్రద్ధలతో, శాస్త్రోక్తంగా దర్శించుకుని, రాష్ట్ర ప్రజల శ్రేయస్సుకోసం ప్రార్థించారు.

ఆధ్యాత్మిక కార్యక్రమాల అనంతరం, ఆయన నేరుగా విశాఖపట్నంలోని సమావేశ ప్రాంగణానికి చేరుకున్నారు. అక్కడ లాంఛనంగా భాజపా జెండాను ఎగురవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా భాజపా ఆంధ్రప్రదేశ్ విభాగం ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన ప్రదర్శనను ఆయన ఆసక్తిగా తిలకించారు.



భాజపా రాష్ట్ర కార్యవర్గ సమావేశం

రాష్ట్రం నలుమూలలనుంచి తీసుకువచ్చిన వివిధ ఉత్పత్తులు, పార్టీ కార్యక్రమాల విశేషాలు ఆ ప్రదర్శనలో కొలువుదీరాయి.

సమావేశాన్ని ఉద్దేశించి శ్రీ నితిన్ నబిన్ మాట్లాడుతూ, తాను కేవలం నేటి కార్యకర్తలను మాత్రమే కాకుండా, 2047 నాటికి 'వికసిత్ భారత్' (అభివృద్ధి చెందిన భారతదేశం) నిర్మాణ కలను సాకారం చేయబోయే భవిష్యత్తు నిర్మాతలను ఉద్దేశించి ప్రసంగిస్తున్నానని అన్నారు. భారతీయ జనతా పార్టీ కేవలం రాజకీయ అధికారం కోసం ఏర్పడిన పార్టీ కాదని, అదొక బలమైన సిద్ధాంతం పునాదుల మీద నిర్మితమైన సంస్థ అని ఆయన స్పష్టం చేశారు. పార్టీ ప్రయాణం త్యాగం, అంకితభావం, "దేశమే ప్రథమం" అనే మహోన్నత సూత్రంతో ముడిపడి కొనసాగుతోందన్నారు. భారతీయ జనతా పార్టీ సైద్ధాంతిక ప్రయాణాన్ని ఆయన మూడు ప్రధాన మూలస్తంభాలుగా అభివర్ణించారు. శ్రీ శ్యామ ప్రసాద్ ముఖర్జీ జాతీయవాదం నినాదంతో దేశ సమగ్రత, సార్వభౌమాధికారంపట్ల రాజీలేని పోరాటం చేశారన్నారు. సమాజంలో అట్టడుగున ఉన్న చివరి వ్యక్తికి కూడా అభివృద్ధి ఫలాలు అందాలనే తపనతో శ్రీ దీనదయాళ్ ఉపాధ్యాయ అంత్యోదయ నినాదం తీసుకువచ్చారన్నారు. ఈ ఇద్దరి స్ఫూర్తితో శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయి పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన ప్రజా రంజక పాలన అందించారన్నారు. నేడు ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ మూడింటినీ (జాతీయవాదం, అంత్యోదయ, సుపరిపాలన) ఒకే తాటిపైకి తెచ్చి, సమన్వయం చేసుకుంటూ, 'వికసిత్ భారత్' కలను సాకారంచేసే దిశగా దేశాన్ని ముందుకు తీసుకెళ్తున్నారని ఆయన కొనియాడారు. కార్యకర్తలతో కలిసి ఉన్న ఈ సమయంలో పార్టీ పూర్వపు పోరాటాలను, వారు చేసిన సంకల్పాన్ని గుర్తుంచుకోవడం భవిష్యత్తు ప్రయాణానికి అత్యంత కీలకమని ఆయన అన్నారు.

**కార్యకర్తల త్యాగాలకు నివాళి**

పార్టీ చరిత్రను, ఎదిగిన క్రమాన్ని ప్రస్తావిస్తూ శ్రీ నబిన్ ఉద్వేగభరితమైన వ్యాఖ్యలు చేశారు. ఈ రోజున మనం శ్రీ ముప్పవరపు వెంకయ్య నాయుడు గారి లాంటి గొప్ప వ్యక్తిత్వాన్ని తప్పక స్మరించుకోవాలని ఆయన ఉద్ఘాటించారు. ఒకనాడు గోడల మీద పార్టీ రాతలు రాస్తూ తన రాజకీయ ప్రయాణాన్ని ప్రారంభించి, సీనియర్ నాయకుల సభలకు మైకులో ప్రచారం చేసి, అంచెలంచెలుగా ఎదిగి భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడిగా, దేశ ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన ఒక గొప్ప వ్యక్తిత్వం వెంకయ్య నాయుడు గారని కొనియాడారు. ఆయన లాంటి నాయకుడు ఈ ప్రాంతానికి చెందినవారు కావడం ఆంధ్రప్రదేశ్ ప్రజలకు, ఇక్కడి కార్యకర్తలకు దక్కిన అదృష్టమని పేర్కొన్నారు. దీర్ఘకాలిక దృక్పథంతో దేశాభివృద్ధి కోసం ముందుకు సాగుతున్నప్పుడు, పార్టీ తన మూలాలను, గతాన్ని ఎన్నటికీ విస్మరించకూడదని ఆయన సూచించారు. సభలో ఉన్న 965 మండలాల అధ్యక్షులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. మండలం, జిల్లా లేదా రాష్ట్ర స్థాయి స్థానం ఏదైనా సంస్థను బలోపేతంచేసే దిశగా కార్యకర్తలు నిరంతరం చేస్తున్న కృషి అమోఘమన్నారు.

ఒకప్పుడు పార్లమెంటులో భాజపాకి కేవలం ఇద్దరు సభ్యులు మాత్రమే ఉన్నారని, పార్టీ ప్రయాణం ఇక ముగిసిపోయిందని అప్పట్లో ప్రపంచమంతా భావించిందని ఆయన గుర్తుచేశారు. కానీ, ఆ కష్టకాలంలో సంస్థను నడిపించిన నాయకులు కఠోర శ్రమను, పోరాటాన్ని నమ్ముకున్నారని, ప్రజల పక్షాన నిలబడ్డారని తెలిపారు. ఆనాడు వారు నాటిన విత్తనమే, నేడు 22 రాష్ట్రాల్లో భాజపా ప్రభుత్వా





## భాజపా రాష్ట్ర కార్యవర్గ సమావేశం

లను ఏర్పాటు చేయడానికి, ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో కేంద్రంలో ముచ్చటగా మూడవసారి ప్రభుత్వాన్ని స్థాపించడానికి కారణమైందని ఆయన వివరించారు. ఈ అపూర్వ విజయాల వెనుక ఉన్న వేలాది మంది కార్యకర్తల అంకితభావానికి, త్యాగానికి ఆయన శిరస్సు వంచి నమస్కరించారు.

### 2024 ఎన్నికల తీర్పు: ఎన్డీయే కూటమి సమష్టి విజయం

ఆంధ్రప్రదేశ్‌లో 2024 సార్వత్రిక ఎన్నికల ఫలితాలను శ్రీ నబిన్ విశ్లేషించారు. రాష్ట్రంలోని 25 లోక్‌సభ స్థానాలకుగాను ఎన్డీయే కూటమి ఏకంగా 21 స్థానాలను గెలుచుకుందని, అలాగే 175 అసెంబ్లీ స్థానాలకు గాను 164 స్థానాలను కైవసం చేసుకుని అఖండ విజయం సాధించిందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ ఘన విజయం భవిష్యత్తులో మరింత ఉత్సాహంగా పనిచేసేందుకు సంస్థకు గొప్ప స్ఫూర్తినిస్తుందని, అదే సమయంలో ఇదొక పెద్ద బాధ్యతగా పార్టీ భావిస్తుందని అన్నారు.

తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీలతో భాజపాకి ఉన్న పొత్తు కేవలం ఎన్నికల సర్దుబాటు కోసం చేసుకున్నది కాదని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్, భాజపా నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి ప్రణాళికలు వేగవంతం అవుతున్నాయని తెలిపారు. ఈ కూటమి రాష్ట్ర ప్రజల శ్రేయస్సు పట్ల, సేవా దృక్పథం పట్ల ఒక కొత్త అభివృద్ధి అధ్యాయానికి నాంది పలికిందన్నారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు భాజపా కార్యకర్తలంతా నిరంతరం కట్టుబడి ఉండాలని, ప్రభుత్వ విజయాలను నేరుగా ప్రజలకు వివరించాలని ఆయన సూచించారు. పార్టీ అధికారం సాధించినప్పటికీ, తన సిద్ధాంతాలతో ఎన్నడూ రాజీ పడలేదని, అదే భాజపాకి ఉన్న అసలైన బలం అని ఆయన స్పష్టం చేశారు.

### ప్రతిపక్షాల తీరుపై విమర్శలు : 'స్వార్థం ప్రథమం - దేశం చివర'

ప్రస్తుత రాజకీయ పరిస్థితుల పట్ల కార్యకర్తలు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన కార్యకర్తలు, నాయకులను కోరారు. సంఘవిద్రోహ శక్తులను, విచ్ఛిన్నకర శక్తులను ప్రోత్సహించే మనస్తత్వం ఉన్న ప్రతిపక్షం నేడు దేశం ముందు నిలబడి ఉందని శ్రీ నబిన్ తీవ్రస్థాయిలో విమర్శించారు.

### మౌలిక సదుపాయాలు - అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ ముందడుగు



గౌరవనీయ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో దేశవ్యాప్తంగా అభివృద్ధి ప్రాజెక్టులు కేవలం శంకుస్థాపనలకే పరిమితం కావడం లేదని, నిర్ణీత కాలవ్యవధిలోగా పూర్తయి ప్రారంభోత్సవాలు జరుపుకుంటున్నాయని శ్రీ నబిన్ ఉద్ఘాటించారు. విశాఖపట్నం విమానాశ్రయంలో దిగిన వెంటనే అక్కడి అద్భుతమైన వాతావరణాన్ని చూసినప్పుడు, దృఢ సంకల్పంతో పనులు జరుగుతున్నాయన్న విషయం తనకు స్పష్టమైందన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం అత్యంత భారీ ప్రాజెక్టులను నిరంతరం మంజూరు చేస్తోందని ఆయన వివరించారు. వాటిలో ముఖ్య మైనవి భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణం. అమరావతి రాజధాని పునర్ని ర్మాణానికి భారీ ఆర్థిక ప్యాకేజీలు. రాయ్‌పూర్ – విశాఖపట్నం గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వే ప్రాజెక్టు, పుట్టపర్తిలో దేశ రక్షణ రంగానికి అత్యంత కీలకమైన ఐదవ తరం ఏఎంసీఏ స్టెల్త్ ఫైటర్ జెట్ ఇంటిగ్రేషన్ అండ్ టెస్టింగ్ సెంటర్ (అనుసంధాన పరీక్షా కేంద్రం) ఏర్పాటు వంటివిగా పేర్కొన్నారు. ఇవి కేంద్రం చేపడుతున్న అనేక ప్రాజెక్టులలో మచ్చుకు కొన్ని మాత్రమేనని, కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాల సమిష్టి కృషితో ఏర్పడిన 'డబుల్ ఇంజిన్ ప్రభుత్వం' ద్వారా ఆంధ్రప్రదేశ్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోందని ఆయన చెప్పారు. దేశ వ్యాప్తంగా అభివృద్ధి ప్రమాణాలలో ఏపీ ఒక విశిష్ట రాష్ట్రంగా ఆవిర్భవిస్తోందని అన్నారు. ప్రజలతో నిరంతర ప్రత్యక్ష సంబంధాల ద్వారా ఈ పథకా లను మరింత విజయవంతంగా అమలు చేయవ చ్చని ఆయన కార్యకర్తలకు సూచించారు.

## భాజపా రాష్ట్ర కార్యవర్గ సమావేశం

పార్లమెంటులో ప్రతిపక్షాల ప్రవర్తన, ముఖ్యంగా ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం నాడు కాంగ్రెస్ నాయకులు ప్రదర్శించిన తీరు దేశ ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని అవమానించేలా ఉన్నాయని ఆయన మండిపడ్డారు.

దేశానికి ప్రాతినిధ్యం వహిస్తున్న గౌరవనీయ ప్రధానమంత్రి గారిపై ప్రతిపక్ష నాయకుడు వాడుతున్న భాష ప్రతి ఒక్కరినీ ఆందోళనకు గురిచేస్తోందని ఆయన అభివర్ణించారు. భాజపా కార్యకర్తలు తమ విలువలకూ, హుందాతనానికీ ప్రసిద్ధి చెందారని, అయితే ప్రతిపక్ష నాయకులు చేస్తున్న అవాస్తవ ఆరోపణలను ప్రజల్లో బలంగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ నాయకుల ఎజెండా కేవలం వారి కుటుంబ, రాజకీయ స్వార్థం చుట్టూనే తిరుగుతోందని విమర్శించారు. భాజపా "దేశమే ప్రథమం, స్వార్థం చివర" అనే సిద్ధాంతాన్ని పాటిస్తుంటే, కాంగ్రెస్ పార్టీ మాత్రం "స్వార్థం ప్రథమం, దేశం చివర" అనే ప్రమాదకరమైన సూత్రాన్ని పాటిస్తోందని ఆయన ఎద్దేవా చేశారు. భారతదేశ భౌగోళికతను, ఘనమైన చరిత్రను అణగదొక్కడానికి ప్రతిపక్షాలు ప్రయత్నిస్తున్నాయని, దానికి తగిన బుద్ధి చెప్పాలని ఆంధ్రప్రదేశ్ గడ్డపై నుంచి కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీకి ఆయన హెచ్చరిక పంపారు.

### యువతను సాధికారత వైపు నడిపిస్తున్న నవ భారతం

దేశంలో ఒక పార్ట్-టైమ్ రాజకీయ నాయకుడు అభివృద్ధి, విశ్వాసం వంటి ముఖ్యమైన అంశాల నుండి యువత దృష్టిని మళ్లించే ప్రయత్నం చేస్తున్నారని శ్రీ నబిన్ పరోక్షంగా కాంగ్రెస్ యువరాజును విమర్శించారు. ఈ తప్పుడు రాజకీయ వాతావరణానికి గట్టి సమాధానం చెప్పాల్సిన సమయం ఆసన్నమైందన్నారు.

దేశవ్యాప్తంగా నేడు భారతదేశ యువత భవిష్యత్తు గురించి నిర్మాణాత్మక చర్చ జరుగుతోందని ఆయన తెలిపారు. ఒకప్పుడు మౌలిక సదుపాయాల బడ్జెట్ కేవలం రూ.2 లక్షల కోట్లు ఉంటే, నేడు అది



రూ.8 లక్షల కోట్లకు పైగా పెరిగిందని, తద్వారా లక్షలాది ఉద్యోగ అవకాశాలు సృష్టించబడుతున్నాయని వివరించారు. ఐటీ, సెమీకండక్టర్ రంగాలు శరవేగంగా అభివృద్ధి చెందుతున్నాయన్నారు. కేవలం మౌలిక సదుపాయాల విస్తరణ ద్వారానే కాకుండా మేక్ ఇన్ ఇండియా లాంటి కార్యక్రమాలతో దేశాన్ని ఒక గ్లోబల్ మ్యాన్యుఫ్యాక్చరింగ్ హబ్ (ప్రపంచ స్థాయి తయారీ కేంద్రం గా మార్చేందుకు కృషి జరుగుతోందని చెప్పారు.

నవ భారత యువత కేవలం ఉద్యోగాల వేటకే పరిమితం కావడం లేదని, స్టార్టప్‌లు, యూనికార్న్‌ల ద్వారా వారే స్వయంగా ఉపాధి సృష్టికర్తలుగా మారుతున్నారని శ్రీ నబిన్ ప్రశంసించారు. ఒకప్పుడు యువత అంటే కాశ్మీర్‌లో రాళ్లు రువ్వే వారేనని కొందరు తప్పుగా చిత్రీకరించే వారని, కానీ నేడు ఖేలో ఇండియా ద్వారా అంతర్జాతీయ వేదికలపై పతకాలు సాధిస్తున్న వారు, రంజీ ట్రోఫీలు గెలుస్తున్న వారే నిజమైన భారతీయ యువతకు ప్రతీక అని ఆయన స్పష్టం చేశారు. ఇంజనీరింగ్, వైద్య రంగాలలో కొత్త అవకాశాలు సృష్టించబడుతున్నాయని, యువతను సానుకూల దృక్పథంతో దేశాభివృద్ధిలో భాగస్వాములను చేయాలని కోరారు. సోషల్ మీడియాలో చురుకుగా ఉంటున్న కొత్త తరంతో నిరంతర సంభాషణలు జరపాలని, వారి ఆకాంక్షలను అర్థం చేసుకోవాలని కార్యకర్తలకు సూచించారు.

సమావేశంలో ఏర్పాటు చేసిన 'ఒక జిల్లా – ఒక ఉత్పత్తి' ఎగ్జిబిషన్‌ను ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు. స్థానిక ఉత్పత్తులకు గ్లోబల్ మార్కెటింగ్ కల్పించాలన్న ప్రధాని దార్శనికతకు ఈ ప్రదర్శన అద్దం పడుతోందని, జిల్లా అధ్యక్షుల కృషి అభినందనీయమని అన్నారు.

కార్యకర్తలకు తుది సందేశం

చివరగా, సమాజంలోని ప్రతి వర్గంతో మమేకం కావాలని శ్రీ నితిన్ నబిన్ భాజపా కార్యకర్తలకు ఉద్బోధించారు. భాజపాకి ఒకే ఒక పక్షం ఉందని, అది 'దేశం' పక్షమని, ఒకే కుటుంబం ఉందని, అది 'భాజపా' కుటుంబమని ఆయన స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ లోని ప్రతి పౌరుడి నమ్మకాన్ని గెలుచుకోవడమే పార్టీ ఏకైక లక్ష్యం కావాలన్నారు. కేవలం అధికారం పొందడం మాత్రమే లక్ష్యం కాదని, కూటమి ధర్మాన్ని నిలబెట్టుకుంటూ, ప్రజాసేవకు అంకితమవ్వాలని ఆయన సూచించారు. రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ పి.వి.ఎన్. మాధవ్ ప్రారంభించిన వినూత్న కార్యక్రమాలు ప్రతి మండలానికి చేరువ కావాలన్నారు. చివరగా... బూత్ అధ్యక్షుడి నుండి రాష్ట్ర అధ్యక్షుడి వరకు ప్రతి ఒక్కరూ ఒకే బృందంగా నిలబడి, 'వికసిత్ ఆంధ్రప్రదేశ్' అనే సంకల్పంతో, 'వికసిత్ భారత్' కలను సాకారం చేయడానికి ఐకమత్యంగా ముందుకు సాగాలని శ్రీ నితిన్ నబిన్ పిలుపునిచ్చారు.

# ప్రతి గ్రామంలో కమలం వికసించాలి

## భాజపా రాష్ట్ర విస్తృత కార్యవర్గ సమావేశాల్లో రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ దిశానిర్దేశం

రాబోయే రోజుల్లో రాష్ట్ర నలుమూలలా పార్టీని తిరుగులేని అజేయ శక్తిగా తీర్చిదిద్దడమే ఏకైక లక్ష్యంగా “ప్రతి గ్రామంలో కమలం వికసించాలి” అనే ప్రగాఢమైన ఆకాంక్షను భాజపా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పీవీఎన్ మాధవ్ వ్యక్తం చేశారు. భారతీయ జనతా పార్టీ నూతన జాతీయ అధ్యక్షులు బాధ్యతలు స్వీకరించిన తరువాత జరుగుతున్న ఈ మొట్టమొదటి రాష్ట్ర స్థాయి విస్తృత కార్యవర్గ సమావేశానికి రాష్ట్రం నలుమూలల నుంచి విచ్చేసిన పదాధికారులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, వివిధ జిల్లాల ఇన్‌చార్జిలు, 945 మండలాల అధ్యక్షులతో విశాఖపట్నం నగరం పూర్తిగా కాషాయమయంగా మారింది. ఇంతటి భారీ స్థాయిలో వేలాది మంది పార్టీ నాయకులు, కార్యకర్తలు ఒకేచోట సమావేశం కావడం అటు విశాఖపట్నం చరిత్రలోనే కాకుండా, ఇటు భాజపా ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే ఒక సువర్ణాక్షరాలతో లిఖించదగిన చిరస్మరణీయ ఘట్టంగా నిలిచిపోతుందని శ్రీ మాధవ్ అభివర్ణించారు.



**తెలుగు వారికి జాతీయ స్థాయిలో దక్కిన అరుదైన గౌరవం**

సరిగ్గా సమావేశాలకు ఒక్కరోజు ముందు, స్వాతంత్ర్య దినోత్సవం నాడు ఆంధ్రప్రదేశ్‌కు ‘ట్రిపుల్ ధమాకా’ లాగా జాతీయ పదాధికారుల ప్రకటన వెలువడిందని మాధవ్ హర్షం వ్యక్తం చేశారు. మన తెలుగుగడ్డకు చెందిన మాజీ రాష్ట్ర అధ్యక్షురాలు, ప్రస్తుత రాజమండ్రి పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి గారు జాతీయ ఉపాధ్యక్షురాలిగా, అలాగే మేధావి, సైద్ధాంతికవేత్త అయిన శ్రీ రామ్ మాధవ్ గారు కూడా జాతీయ ఉపాధ్యక్షులుగా నియమితులు కావడం తెలుగు వారందరికీ ఎంతో గర్వకారణమన్నారు. ఇది కేవలం వారికి దక్కిన వ్యక్తిగత గౌరవం మాత్రమే కాదని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అహర్నిశలు శ్రమిస్తున్న ప్రతి ఒక్క భాజపా కార్యకర్త కృషికి జాతీయ నాయకత్వం ఇచ్చిన సముచిత మైన గుర్తింపుగా దీనిని భావించాలని ఆయన పిలుపునిచ్చారు.

### నూతన జాతీయ నాయకత్వానికి ఆత్మీయ స్వాగతం:

ఈ ప్రతిష్ఠాత్మకమైన రాష్ట్ర విస్తృత కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ నూతన జాతీయ అధ్యక్షులు శ్రీ నితిన్ నబిన్ విచ్చేయడం రాష్ట్ర శ్రేణులందరికీ ఎంతో గర్వకారణమని మాధవ్ కొనియాడారు. కేవలం 47 ఏళ్ల యువ వయసులోనే నలభై వసంతాల సుదీర్ఘ చరిత్ర కలిగిన భారతీయ జనతా పార్టీకి జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టడం పార్టీ చరిత్రలోనే అత్యంత అరుదైన, గొప్ప పరిణామంగా ఆయన పేర్కొన్నారు. ఐదుసార్లు అప్రతిహతంగా ఎమ్మెల్యేగా గెలుపొంది, యువ నాయకుడిగా దేశవ్యాప్తంగా అసంఖ్యాకమైన కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించిన శ్రీ నితిన్ నబిన్ గారి నాయకత్వ పటిమను మాధవ్ ప్రశంసించారు. గతంలో తాను జాతీయ కార్యదర్శిగా, శ్రీ నితిన్ నబిన్ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉన్న సమయంలో, 1962 చైనా యుద్ధం జరిగిన సరిహద్దు ప్రాంతాల్లో ‘షహీద్ శ్రద్ధాంజలి యాత్ర’ను కలిసి విజయవంతంగా నిర్వహించిన అనుభవాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేసుకున్నారు. ఎటువంటి క్లిష్ట పరిస్థితుల్లోనైనా, సవాళ్ల మధ్యనైనా సంస్థను అత్యంత ఐక్యంగా, సమర్థవంతంగా నడిపించగల అపారమైన సామర్థ్యం ఆయనకు ఉందని స్పష్టం చేశారు. అదేవిధంగా, ప్రచారక్‌గా తన జీవితాన్ని ప్రారంభించి, కర్ణాటక ప్రాంత సంఘటనా మంత్రిగా సేవలందించి, నేడు అఖిల భారత స్థాయిలో జాతీయ సంఘటనా మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న గౌరవనీయులు శ్రీ బీఎల్ సంతోష్ గారు ఈ సమావేశంలో పాల్గొనడం పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేస్తుందని తెలిపారు. ఇంతకాలం రాష్ట్ర పార్టీకి అడుగడుగునా మార్గదర్శనం చేస్తూ, అనేక కార్యక్రమాలకు వెన్నెముకగా నిలిచిన జాతీయ సహ-సంఘటనా మంత్రి శ్రీ శివప్రకాష్ గారికి సైతం మాధవ్ ఘనంగా స్వాగతం పలికారు.

ఈ బృహత్తర సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర, జాతీయ స్థాయి ప్రముఖులకు మాధవ్ పేరు పేరునా స్వాగతం పలికారు. మాజీ ముఖ్య



భాజపా రాష్ట్ర కార్యవర్గ సమావేశం

మంత్రి శ్రీ నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి, కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖా మంత్రి శ్రీ భూపతిరాజు శ్రీనివాసవర్మ, రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖా మంత్రి శ్రీ వై. సత్యకుమార్, మాజీ రాష్ట్ర అధ్యక్షులు,ఎమ్మెల్సీ శ్రీ సోము వీర్రాజు, శ్రీ సీఎం రమేష్, అనకాపల్లి ఎంపీ శ్రీ సీఎం రమేష్, రాజ్యసభ సభ్యులు శ్రీ ఆర్. కృష్ణయ్య, శ్రీ పాకా సత్యనారాయణ, ఫ్లోర్ లీడర్ శ్రీ విష్ణు కుమార్ రాజు, ఎచ్చెర్ల ఎమ్మెల్యే శ్రీ నడికుంట ఈశ్వరరావు, మాజీ మంత్రులు శ్రీ కామినేని శ్రీనివాస్, శ్రీ సుజనా చౌదరి, శ్రీ ఆదినారాయణ రెడ్డి, ఎమ్మెల్సీ శ్రీమతి పోతుల సునీత, జాతీయ సెల్స్ సహ ప్రభారిగా ఎంపికైన శ్రీ విష్ణువర్ధన్ రెడ్డి తదితరులకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. అతి తక్కువ వ్యవధిలో రాష్ట్రంలోని 945 మండలాలకు నూతన కార్యవర్గాలను పూర్తిచేసి, క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసిన జిల్లా అధ్యక్షులకు, ఇన్‌చార్జిలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

### వికసిత భారత్ - ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యాల దిశగా:

మనం భారతీయ జనతా పార్టీలో పనిచేయడం మన పూర్వజన్మ సుకృతమని మాధవ్ ఉద్వేగభరితంగా వ్యాఖ్యానించారు. ఏ స్వాతంత్ర్య సమర యోధులు తమ ప్రాణాలను పణంగా పెట్టి ఈ దేశానికి స్వేచ్ఛను అందించారో, వారు కన్న కలలను సాకారం చేసే అద్భుతమైన అవకాశం ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో నేటి తరానికి దక్కడం అదృష్టమన్నారు. 2047 నాటికి భారతదేశాన్ని ప్రపంచంలోనే అగ్రగామి ‘విశ్వ గురు’ స్థానంలో నిలబెట్టాలనే సుదృఢమైన సంకల్పంతో మోదీ ప్రభుత్వం అడుగులు వేస్తోందని తెలిపారు. ఆగస్టు 15వ తేదీన ఎర్రకోట సాక్షిగా పూర్తి స్థాయి వందేమాతరం గీతాన్ని తొలిసారి ఆలపించడం మనలో నవ చైతన్యాన్ని నింపిందన్నారు. గౌరవ వందనంలో ఉపయోగించిన ప్రతి తుపాకి, పేల్చిన ప్రతి బుల్లెట్ నూటికి నూరు శాతం భారతదేశంలోనే తయారైనవి కావడం ‘ఆత్మనిర్భర్ భారత్’ సాధించిన అపూర్వ విజయానికి సజీవ సాక్ష్యమని ఆయన అభివర్ణించారు. దేశ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మోదీ ప్రకటించిన ‘సప్త పది’ కార్యక్రమాలు – నైపుణ్య శిక్షణ, ఆన్‌లైన్ ట్యూషన్లు, సెమీకండక్టర్ హబ్ నిర్మాణం, పౌర రక్షణ వ్యవస్థల బలోపేతం వంటివి ‘వికసిత భారత్’ నిర్మాణానికి పటిష్టమైన పునాదులు వేస్తాయని స్పష్టం చేశారు.

### ‘మన ఊరు - మన జెండా’ కార్యక్రమంతో క్షేత్రస్థాయిలోకి:

భాజపా సైద్ధాంతిక పునాదులను గుర్తుచేస్తూ, ఇది డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ, పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ వంటి మహనీయులు దేశం కోసం తమ ప్రాణాలను సైతం తృణప్రాయంగా అర్పించిన పార్టీ అని మాధవ్ అన్నారు. “దేశం ముందు, పార్టీ తర్వాత, వ్యక్తిగత స్వార్థం చివర” అనే అత్యున్నత సైద్ధాంతిక విలువలతో పనిచేస్తున్న ఏకైక రాజకీయ పక్షం మనదేనని గర్వంగా చెప్పారు. మనపార్టీ లక్ష్యం ప్రతిగ్రామంలో, ప్రతి వాడలో భాజపా జెండా రెపరెపలాడటమే. దీని కోసం ప్రత్యేకంగా రూపొందించిన ‘మన ఊరు – మన జెండా’ కార్యక్రమం వెనుక ఉన్న లోతైన ఆలోచనను ఆయన వివరించారు. నేడు గ్రామాల్లో నిర్మితమైన సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ కాలువలు, ఎల్.ఈ.డీ వీధిలైట్లు, మరుగుదొడ్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పాఠశాల భవనాలు, చెత్త



నుంచి సంపద సృష్టించే కేంద్రాలు ఇవన్నీ కేంద్ర ప్రభుత్వం అందించిన 14వ, 15వ ఆర్థిక సంఘాల నిధులతోనే సాధ్యమయ్యాయని ప్రజలకు సోదాహరణంగా వివరించాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. ఏ జెండా నీడలో ఇంతటి అభివృద్ధి జరిగిందో, ఆ భాజపా జెండా ప్రతి ఊరిలో సగర్వంగా ఎగరాలని పిలుపునిచ్చారు.

**స్థానిక ఎన్నికలకు సమర శంఖారావం :**

రాబోయే సెప్టెంబర్-నవంబర్ మాసాల్లో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్రంలోని ఎన్డీఏ కూటమిపక్షాలతో కలిసి భాజపా సత్తా చాటాల ని మాధవ్ దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో ఉన్న 13,219 గ్రామపంచాయతీలలో ప్రతి చోటా కనీసం ఒక వార్డు మెంబర్ లేదా సర్పంచ్ స్థానాన్ని బీజేపీ కార్యకర్త కైవసం చేసుకోవాలన్నదే పార్టీ అంతిమ లక్ష్యమన్నారు. ప్రతి ఎంపీటీసీ, జెడ్పీటీసీ, మున్సిపల్ కౌన్సిలర్ స్థానాలలో పోటీ చేసి గెలవాలని, తద్వారా వీలైనన్ని మున్సిపల్ ఛైర్మన్, మేయర్ పదవులను కైవసం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ బృహత్తర లక్ష్య సాధన కోసం మంత్రి శ్రీ వై.సత్యకుమార్ సారథ్యంలో ఒక పటిష్టమైన విస్తృత స్థాయి రాష్ట్ర కమిటీని ఏర్పాటు చేసినట్లు ప్రకటించారు. ప్రతి బూత్ స్థాయిలో పార్టీ యంత్రాంగాన్ని సన్నద్ధం చేయాలని, ఎన్నికల అనంతరం భారీ స్థాయిలో ఎన్నికైన ప్రజాప్రతినిధులతో సమ్మేళనం నిర్వహిస్తామని తెలిపారు. ప్రజల సమస్యలను నేరుగా ఆలకించి, తక్షణమే పరిష్కరించేందుకు మండల స్థాయిలో 'జనతా దర్బార్'లను విస్తృతంగా నిర్వహించాలని ఆదేశించారు. భాజపా నాయకుల వద్దకు వెళితే తమ సమస్యలు కచ్చితంగా పరిష్కారం అవు తాయనే బలమైన నమ్మకాన్ని ప్రజల్లో పాదుకొల్పాలన్నారు. ప్రతినెలా చివరి ఆదివారం ప్రధాని మోదీ నిర్వహించే 'మన్ కీ బాత్' కార్యక్రమాన్ని ప్రతి మండలంలోని పాఠశాలలు, కళాశాలలు, బూత్ కేంద్రాల్లో ప్రజల భాగస్వామ్యంతో వినాలని సూచించారు.

**కేంద్ర ప్రభుత్వ అండదండలు:**

సమావేశంలో మొదటి తీర్మానంగా ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారికి కృతజ్ఞతలు తెలుపుతూ ధన్యవాదాల తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. దేశవ్యాప్తంగా రాష్ట్రాలకు పంపిణీ చేసిన కేంద్ర నిధుల్లో అత్యధికంగా 25 శాతం కేవలం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికే దక్కడం మోదీ గారికి రాష్ట్రం పట్ల ఉన్న ప్రేమాభిమానాలకు నిదర్శనమన్నారు. కేంద్ర ప్రభుత్వ పూర్తి సహకారంతో రాష్ట్రంలో సుమారు 15 లక్షల కోట్ల రూపాయల భారీ పెట్టుబడులు రావడం చారిత్రాత్మక పరిణామమని, దీని ద్వారా లక్షలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పారు. డబుల్ ఇంజిన్ సర్కార్ ఉంటే అభివృద్ధి ఏ స్థాయిలో ఉంటుందో చెప్పడానికి ఇదే ప్రత్యక్ష ఉదాహరణ అన్నారు. విశాఖపట్నం కేంద్రంగా సౌత్ కోస్ట్ రైల్వే జోన్ ఏర్పాటు చరిత్రాత్మకమన్నారు. తీవ్ర సంక్షోభంలో ఉన్న విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ఆదుకోవడానికి కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ బాధ్యతలు చేపట్టిన తొలి రోజుల్లోనే 11,414 కోట్ల రూపాయల భారీ పునరుద్ధరణ ప్యాకేజీని ప్రకటించారని, తద్వారా నేడు ప్లాంట్ మళ్లీ లాభాల బాట పట్టిందని సంతోషం వ్యక్తం చేశారు. ఇందుకు ప్రధాని మోదీకి, మంత్రి కుమారస్వామికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. విశాఖలో గూగుల్ డేటా సెంటర్, గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్ట్, నక్కపల్లిలో బల్క్ డ్రగ్ పార్క్ రావడం విశాఖ నగరాన్ని తూర్పు తీరంలోనే అతిపెద్ద పారిశ్రామిక, ఆర్థిక కేంద్రంగా తీర్చిదిద్దుతాయని విశ్వాసం వ్యక్తం చేశారు.



భాజపా రాష్ట్ర కార్యవర్గ సమావేశం

రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు త్వరలోనే పూర్తి కాబోతోందని, ఈ నెలాఖరుకల్లా ఎడమ కాలువ ద్వారా గోదావరి జలాలు ఉత్తరాంధ్రకు చేరుకోనున్నాయని గుర్తుచేశారు. అలాగే, కుడి కాలువ ద్వారా కృష్ణా-గోదావరి నదుల అనుసంధానంతో రాయలసీమ ప్రాంతానికి 200 టీఎంసీల నీటిని అందించే మహత్తర ప్రాజెక్టు పట్టాలెక్కుతోందని, ఇది రెండు ప్రాంతాల రైతుల జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతుందని పేర్కొంటూ దీనిపై రెండవ తీర్మానాన్ని ఆమోదించారు.

**మోదీ జన్మదినోత్సవం - కార్యక్రమాలు :**

13 ఏళ్లు గుజరాత్ ముఖ్యమంత్రిగా, 12 ఏళ్లు దేశ ప్రధానమంత్రిగా, మొత్తంగా పాతికేళ్ల పాటు అత్యున్నత ప్రజా పదవుల్లో నిరాటంకంగా, మచ్చలేని నాయకుడిగా కొనసాగుతున్న ఏకైక ప్రపంచ నేత శ్రీ నరేంద్ర మోదీ గారే అని మాధవ్ ప్రశంసించారు. వచ్చే సెప్టెంబర్ 17న మోదీ జన్మదినం, విశ్వకర్మ జయంతిని పురస్కరించుకుని రాష్ట్రవ్యాప్తంగా నెల రోజుల పాటు 'సేవా సంకల్ప ఉత్సవం' పేరుతో భారీ ఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఇందులో భాగంగా రక్తదాన శిబిరాలు, స్వచ్ఛ భారత్ కార్యక్రమాలు, పేదలకు ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయనున్నారు.

సమాజంలోని ప్రతి వర్గాన్ని ప్రేమతో హత్తుకోవాలనే 'సర్వ స్పర్శి' సిద్ధాంతం ఆధారంగా పార్టీ

## విశాఖపట్నం పౌరుషం - పల్లె నుంచి మహానగరంగా :

సభాధ్యక్షులు భాజపా విశాఖ జిల్లా అధ్యక్షులు శ్రీ పరశురామరాజు ఘనంగా స్వాగతం పలికారు. సమావేశానికి వచ్చిన ప్రతినిధులను కేవలం నాయకులుగా కాకుండా, భాజపా కుటుంబ సభ్యులుగా ఆయన ఆత్మీయంగా అభివర్ణించారు. సమావేశంలో పరశురామ రాజు విశాఖపట్నం చారిత్రక ప్రస్థానాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఒకప్పుడు కేవలం చిన్న మత్స్యకార గ్రామంగా ఉన్న విశాఖ నగరం, నేడు ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ సమర్థవంతమైన నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్‌కు ఆర్థిక రాజధానిగా ఎదిగిందని కొనియాడారు. దక్షిణ భారతదేశంలోనే తొలి భాజపా మేయర్‌గా శ్రీ ఎన్.ఎస్.ఎన్ రెడ్డి బాధ్య తలు చేపట్టడం, దేశంలోనే తొలి భాజపా మున్సిపల్ కార్పొరేషన్‌గా విశాఖ అవతరించడం ఈ నగరానికి ఉన్న చారిత్రక ప్రాధాన్యతను గుర్తుచేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల డబుల్ ఇంజన్ పాలనలో విశాఖ ఎంతో అభివృద్ధి సాధిస్తోందన్నారు. ఐఐఎం, గూగుల్ డేటా సెంటర్లు, ఆర్సెలర్ మిట్టల్ స్టీల్‌ప్లాంటు, భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం వంటి ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులు నగరానికి దక్కాయని వివరించారు. ఈస్టర్న్ నేవల్ కమాండ్ కేంద్రంగా విశాఖ నగరం దేశ రక్షణ రంగంలో అత్యంత కీలకమైన ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉందని ఆయన పేర్కొన్నారు. భారతదేశం ప్రపంచంలోనే అగ్రగామిగా నిలవాలని, మోడీ గారి సారథ్యంలో రాష్ట్రం అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. అధ్యక్షులు పివిఎన్ మాధవ్ గారి ఆధ్వర్యంలో పార్టీ బలోపేతం కావాలన్నారు. 2047 నాటికి 'వికసిత్ భారత్' లక్ష్యంగా కేంద్ర పథకాలను ప్రతి గ్రామానికి, బూత్‌కు, లబ్ధిదారుడికి చేరవేయాలని పిలుపునిచ్చారు. "దేశం ముందు, పార్టీ తర్వాత, వ్యక్తి చివర" అనే మహోన్నత సిద్ధాంతంతో భాజపా జాతీయ ఉద్యమంలా సాగాలని ఉద్ఘాటించారు. ఇంతటి ప్రతిష్ఠాత్మక తొలి సమావేశాన్ని విశాఖకు కేటాయించినందుకు రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్‌కు, మార్గదర్శనం చేసిన జాతీయ నేతలకు ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఇదే క్రమంలో, ప్రతినిధులంతా సింహాచల దేవస్థానం, కనక



మహాలక్ష్మి, సంపత్ వినాయగర్ ఆలయాలతో పాటు ఆర్కే బీచ్, రుషికొండ, భీమిలి, యారాడ బీచ్, అరకు, పాడేరు, లంబసింగి వంటి ప్రకృతి రమణీయ ప్రదేశాలను తప్పక సందర్శించాలని ఆయన ఆహ్వానించారు. ఇందుకోసం ప్రత్యేక కౌంటర్‌ను కూడా ఏర్పాటు చేశామన్నారు. ఏర్పాట్లలో ఏవైనా చిన్నచిన్న లోపాలుంటే పెద్ద మనసుతో మన్నించాలని కోరుతూ, "భారత్ మాతా కీ జై", "వందేమాతరం" నినాదాలతో పరశురామరాజు తన ప్రసంగాన్ని ముగించారు.



కార్యక్రమాలను రూపొందించినట్లు చెప్పారు. దళిత, బహుజన వర్గాల కోసం సంత్ రవిదాస్ జయంతి, డీఎన్టీ (DNT) దినోత్సవాలను ఘనంగా నిర్వహించనున్నారు. నాయీ బ్రాహ్మణ, రజక, చేనేత, యాదవ, కుమ్మరి, కమ్మరి సామాజిక వర్గాలను కలుపుకుపోయేలా ప్రత్యేక ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహిస్తున్నామన్నారు. త్వరలోనే "తాటిచెట్టు కల్పవృక్షం" అనే పేరుతో కల్లు గీత కార్మికుల సంక్షేమం కోసం తాటిచెట్లను నరకకుండా కాపాడే ఒకముఖ్యమైన తీర్మానాన్ని చేయ

## భాజపా రాష్ట్ర కార్యవర్గ సమావేశం

బోతున్నట్లు ప్రకటించారు. విజయవాడలో ఆగస్టు 22, 23 తేదీలలో భారతీయ జనతా యువ మోర్చా ఆధ్వర్యంలో 'వికసిత భారత్ యువ సంవాద్' పేరుతో యంగ్ లీడర్స్ మీట్ జరగనుందని తెలిపారు. చిత్తూరు తోతాపురి మామిడి రైతుల సమస్యలు, ఆక్వా రైతుల కష్టాలు ఇలా ఏ సమస్య వచ్చినా భాజపా వెంటనే స్పందించి పరిష్కారం చూపిస్తుందని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ పార్టీ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రసంగం ముగింపులో ఇటీవల మరణించిన పార్టీ నేతలు, ప్రముఖులకు సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టి రెండు నిమిషాల మౌనం పాటించారు.

# భాజపా రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో రాజకీయ తీర్మానం




తాగునీటి భద్రత కల్పించాలని కోరుతోంది. మద్దువలస రెండో దశ, నాగావళి – చంపావతి అనుసంధానం వంటి పెండింగ్ ప్రాజెక్టులను పునఃప్రారంభించి, ఉత్తరాంధ్రలో సాగు విస్తరణను వేగవంతం చేయాలని తీర్మానిస్తోంది.

**రాయలసీమకు నీరు - కోస్తాంధ్రకు సాగు భరోసా**

రాయలసీమలో కరువుకు శాశ్వత పరిష్కారం చూపే విధంగా సాగునీటి ప్రాజెక్టుల పెండింగ్ పనులను పూర్తి చేయాలని, కోస్తాంధ్రలో ప్రతి

## ఆంధ్రప్రదేశ్ జలవనరుల అభివృద్ధికి బలమైన పునాది - నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తాగునీరు, రైతన్నలకు సాగునీరు అందించే కీలకమైన పోలవరం ప్రాజెక్టు పనులను నిర్దేశిత గడువులో పూర్తి చేసేలా కేంద్ర ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతోంది. అదే స్ఫూర్తితో రాష్ట్రంలోని పెండింగ్ ప్రాజెక్టులను కూడా నిర్దేశిత కాలవ్యవధిలో పూర్తి చేసేలా కార్యాచరణను రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఈ సమావేశం కోరుతోంది. గత నాలుగు సంవత్సరాల్లో విస్తారంగా వర్షాలు కురిసినా, ఈ సంవత్సరం రెండు నెలల వర్షాభావ పరిస్థితులు నెలకొంటూ అనేక చోట్ల తాగునీరు, సాగునీటి కష్టాలు ఎదురవడం రాష్ట్రంలో సమగ్ర జల సంరక్షణ ఆవశ్యకతను తెలియజేస్తోంది.

**ఉత్తరాంధ్ర సాగునీటి ప్రాజెక్టులు**

ఉత్తరాంధ్రలో దశాబ్దాలుగా పెండింగ్లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి, ప్రతి ఎకరాకు నీరు అందించేందుకు ఎన్డీఏ ప్రభుత్వం చేపడుతున్న చర్యలను ఈసమావేశం స్వాగతిస్తోంది. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టును అత్యంత ప్రాధాన్యతతో పూర్తి చేయాలని, పోలవరం ఎడమ కాలువ ద్వారా గోదావరి జలాలను విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలకు తరలించి సాగు, తాగునీరు, పారిశ్రామిక అవసరాలను తీర్చాలని ఈ సమావేశం తీర్మానిస్తోంది. 2026–27 ఆర్థిక సంవత్సర బడ్జెట్ కేటాయించిన నిధులతో పనులను వేగవంతం చేయాలని కోరుతోంది. వంశధార స్టేజ్–II, నేరడి బ్యారేజ్ నిర్మాణం, వంశధార ఎడమ ప్రధాన కాలువ ఆధునీకరణ పనులను వేగంగా పూర్తి చేసి, అదనపు ఆయకట్టుకు సాగునీరు అందించాలని కోరుతోంది. నేరడి బ్యారేజ్ మరియు మిగిలిన పనుల కోసం మంజూరైన నిధులను సమర్థవంతంగా వినియోగించి పనులను పూర్తి చేయాలని తీర్మానిస్తోంది.

వంశధార – నాగావళి అనుసంధానం, తోటపల్లి బ్యారేజ్, హిరమండలం ఎత్తిపోతల పథకం పనులను వేగవంతం చేసి, శ్రీకాకుళం విజయనగరం జిల్లాల్లోని ఆయకట్టుకు స్థిరమైన నీటి భద్రత కల్పించాలని కోరుతోంది. మహేంద్రతనయ ఆఫ్‌షోర్ రిజర్వాయర్ పనులను పునఃప్రారంభించి, పలాస, చెక్కలి, నందిగాం, మెలియాపుట్టి మండలాల్లోని 24,600 ఎకరాలకు సాగునీరు, పలాస ప్రాంతానికి తాగునీటి భద్రత కల్పించాలని తీర్మానిస్తోంది.

తారకరామ తీర్థసాగర్ ప్రాజెక్టు మిగిలిన పనులను వేగంగా పూర్తి చేసి, సుమారు 24,710 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు, భోగాపురం విమానాశ్రయం మరియు పరిసర ప్రాంతాలకు ఎకరాకు సాగునీరు అందించే పంపిణీ వ్యవస్థలను బలపేతం చేయాలని ఈ సమావేశం తీర్మానిస్తోంది.

గాలేరు–నగరి సుజల స్రవంతి ఫేజ్–II పనులను వేగవంతం చేసి, 40 టీఎంసీల నీటితో 2.6 లక్షల ఎకరాలకు సాగునీరు, ప్రజలకు తాగునీటి భద్రత కల్పించాలని కోరుతోంది. హంద్రీ–నీవా సుజల స్రవంతి ద్వారా రాయలసీమలోని కరువు ప్రాంతాలకు నీరు అందేలా పెండింగ్ పనులు, కాలువల సామర్థ్య పెంపు, మడకశిర బ్రాంచ్ కాలువ, టన్నెల్ లైనింగ్ పనులను పూర్తి చేయాలని తీర్మానిస్తోంది. గండికోట, చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, బ్రహ్మంసాగర్, మైలవరం, పామి కొండ, సర్వరాయసాగర్ తదితర జలాశయాల అనుబంధ కాలువలు, పంపిణీ వ్యవస్థలను పూర్తి చేసి, చివరి ఆయకట్టుకు నీరు చేరేలా చర్యలు తీసుకోవాలని కోరుతోంది.

జీడిపల్లి–పేరూరు ఎత్తిపోతల పథకం, తుంగభద్ర హైలెవల్ కేనాల్ ఆధునికరణ, మడకశిర బ్రాంచ్ కాలువ పనులను వేగవంతం చేసి, ఉమ్మడి అనంతపురం జిల్లాలో సాగు, తాగునీటి భద్రతను బలపేతం చేయా లని తీర్మానిస్తోంది. రాజోలి–జోళదరాశి, ఆర్డీఎస్, వేదవతి, గుండ్రేవుల ప్రాజెక్టులు, కేసీ కేనాల్ ఆధునికరణ

# 'విద్యార్థులతో యువ సంవాద్'



దేశ భవిష్యత్తును నిర్మించడంలో యువతే అత్యంత శక్తివంతమైన సాధనమని భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నితిన్ నవీన్ ఉద్ఘాటించారు. విశాఖపట్నంలో యువ మోర్చా ఆధ్వర్యంలో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులతో నిర్వహించిన 'యువ సంవాద్' కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. యువత అపారమైన శక్తి సామర్థ్యాలను, ప్రతిభను, ఆలోచనా విధానాన్ని సరైన దిశలో మళ్లిస్తే దేశం సరికొత్త శిఖరాలకు చేరుకుంటుందని ఆయన స్పష్టంచేశారు.యువత తమ అపారమైన శక్తిని సృజనాత్మకత వైపు మళ్లించాలని, వారి విజయం కేవలం వారి కుటుంబాలకే పరిమితం కాకుండా సమాజానికి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి, యావత్ దేశానికే గర్వకారణంగా నిలవాలని శ్రీ నవీన్ ఆకాంక్షించారు. 2047 నాటి నవ భారత నిర్మాణానికి నేటి యువతే పునాది వేయాలన్నారు. ఏదైనా వ్యవస్థను విమర్శించడం లేదా కూల్చివేయడం చాలా సులభమని, కానీ కొత్తగా నిర్మించడమే ఎంతో కష్టమైన పని అని గుర్తుచేశారు. కాబట్టి యువత వినాశనం వైపు కాకుండా నిర్మాణాత్మకత వైపు, విమర్శల స్థానంలో పరిష్కారాల వైపు, నిరాశకు బదులు సానుకూల దృక్పథం వైపు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. ప్రజాప్రతినిధులతో కలిసి పనిచేసే అవకాశం కల్పించే ఇంటర్న్‌షిప్‌లు, నాయకత్వ శిక్షణా కార్యక్రమాల ద్వారా పరిపాలన, ప్రభుత్వ విధానాలపై యువత మెరుగైన అవగాహన పెంచుకోవచ్చని సూచించారు. విధాన నిర్ణయాల్లో భాగస్వాములు కావడం ద్వారా పరిపాలనలో కీలక పాత్ర పోషించవచ్చని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అనేక ప్రతిష్టాత్మక సంస్థలు, పరిశోధనా కేంద్రాల్లో భారతీయ యువత కీలక పాత్ర పోషిస్తున్నారని ఆయన ప్రశంసించారు. ఒకప్పుడు అవకాశాల అన్వేషణలో మన యువత విదేశాలకు వెళ్లేవారని, కానీ నేడు ప్రపంచ స్థాయి సంస్థలను సైతం నిర్మించగల సామర్థ్యాన్ని సొంతం చేసుకున్నారని కొనియాడారు. దేశంలో స్టార్టప్ ఎకోసిస్టమ్ వేగంగా విస్తరిస్తోందని, నేటి యువ పారిశ్రామికవేత్తలు ఉద్యోగాలు వెతుక్కునే స్థాయి నుంచి ఉద్యోగాలు కల్పించే స్థాయికి ఎదిగారని అభినందించారు. తయారీ రంగం, మొబైల్ ఉత్పత్తి, రక్షణ పరికరాలు, సెమీకండక్టర్లు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ , డేటా సెంటర్లు వంటి ఆధునిక రంగాల్లో భారత్ కొత్త అవకాశాలను సృష్టిస్తోందని వివరించారు. విదేశాల్లో స్థిరపడిన భారతీయ పారిశ్రామికవేత్తలు, పరిశోధకులు సైతం మాతృభూమికి తిరిగి వచ్చి దేశాభివృద్ధిలో భాగస్వాములు కావడానికి ఇదే సరైన సమయమని ఆయన పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విద్యా రంగాన్ని కూడా గణనీయంగా ప్రభావితం చేస్తుందని, ప్రతి విద్యార్థి సామర్థ్యం, అవసరాలకు అనుగుణంగా 'పర్సనలైజ్డ్ లెర్నింగ్' (వ్యక్తిగత అభ్యాస) పద్ధతులు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందని శ్రీ నితిన్ నవీన్ అన్నారు. జేఈఈ, నీట్ వంటి పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థులు సాంకేతికతను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు.

## రాజకీయ తీర్మానం

పనులను అంతర్రాష్ట్ర సమన్వయంతో ముందుకు తీసుకెళ్లి, కర్నూలు పశ్చిమ ప్రాంత రైతులకు శాశ్వత సాగునీటి భరోసా కల్పించాలని కోరుతోంది.

**జలాశయ భద్రతకు ప్రాధాన్యం**

2021లో జరిగిన అన్నమయ్య జలాశయం ఘటనను దృష్టిలో ఉంచుకుని, రాష్ట్రంలోని అన్ని ప్రధాన జలాశయాల్లో ఆధునిక సాంకేతికతను ఉపయోగించి వరద నిర్వహణ, స్పిల్ వేలు, గేట్ల భద్రత, ముందస్తు హెచ్చరిక వ్యవస్థలను బలపేతం చేయాలని తీర్మానిస్తోంది.

ఉత్తరాంధ్ర, రాయలసీమ, కోస్తాంధ్ర ప్రాంతాల మధ్య సమతుల్య జలవనరుల అభివృద్ధిని సాధిస్తూ, ప్రతి రైతు పొలానికి నీరు, ప్రతి గ్రామానికి తాగు నీరు, పరిశ్రమలకు నీటి భద్రత కల్పించడమే ఎన్డీఏ ప్రభుత్వ జల విధానమని ఈ సమావేశం ప్రకటిస్తోంది. అనేక ట్రిబ్యునళ్లు, న్యాయస్థానాల తీర్పుల ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేటాయించబడిన నికర జలాల వాటాలోని ప్రతి నీటి బొట్టును కాపాడేందుకు అవసరమైన చర్యలను భారతీయ జనతా పార్టీ నిరంతరం చేపడుతుంది. అదే విధంగా, రాష్ట్ర ప్రభుత్వం కూడా రాష్ట్రానికి దక్కిన నీటిని సమర్థవంతంగా సంరక్షిస్తూ, ప్రతి నీటి బొట్టును సద్వినియోగం చేసుకునేలా అన్ని చర్యలు చేపట్టాలని ఈ సమావేశం కోరుతోంది. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలను అందిపుచ్చుకుంటూ, రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులను నిర్దేశిత కాలవ్యవధిలో పూర్తి చేసేలా, నిర్మాణం పూర్తయి వినియోగంలో ఉన్న ప్రాజెక్టుల్లో భద్రతా ప్రమాణాలను బలపేతం చేస్తూ, నీటి వినియోగ సామర్థ్యాన్ని పెంపొందించేలా, రాష్ట్రవ్యాప్తంగా భూగర్భ జలాల మట్టాలను పెంపొందించేందుకు తక్షణ మరియు దీర్ఘకాలిక చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఈ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానిస్తోంది.

**భారత్ మాతా కీ జై**

# భాజపా రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ధన్యవాద తీర్మానం



**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఆర్థికంగా క్లిష్ట పరిస్థితుల నుంచి అభివృద్ధి పథంలోకి నడిపిస్తున్న డబుల్ ఇంజిన్ ఎన్డీఏ ప్రభుత్వం - రాష్ట్రానికి అండగా నిలుస్తున్న ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారికి కృతజ్ఞతలు**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్నిర్మాణం, పునరుజ్జీవనం కోసం కేంద్రంలోని ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీగారి నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం 2014 నుంచి అందిస్తున్న అపారమైన సహాయ సహకారాలను భారతీయ జనతా పార్టీ ఆంధ్ర ప్రదేశ్ విస్తృత స్థాయి రాష్ట్ర కార్యవర్గ సమావేశం హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేస్తోంది.

రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ అనంతరం పరిమిత ఆదాయ వనరులు, ఆర్థికలోటు, మౌలిక వసతుల కొరత, కొత్త రాజధాని నిర్మాణం, సాగునీటి ప్రాజెక్టుల పూర్తి, పారిశ్రామిక అభివృద్ధి, విద్యా-వైద్య రంగాల్లో జాతీయ స్థాయి సంస్థల ఏర్పాటు వంటి అనేక సవాళ్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎదుర్కొనున్న పరిస్థితుల్లో, రాష్ట్ర పునర్నిర్మాణాన్ని జాతీయ అభివృద్ధిలో అంతర్భాగంగా పరిగణించిన కేంద్ర ప్రభుత్వం 2014 నుంచి రాష్ట్రానికి నిరంతరం అండగా నిలిచినందుకు రాష్ట్ర కార్యవర్గం ధన్యవాదాలు తెలియజేస్తోంది.

రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ చట్టంలో పేర్కొన్న హామీల అమలుతో పాటు, రాష్ట్ర భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని రాష్ట్రానికి మేలు చేకూరేలా అనేక నిర్ణయాలను కేంద్ర ప్రభుత్వం తీసుకుంది. రాజధాని నిర్మాణం, పోలవరం జాతీయ ప్రాజెక్టు, రైల్వే మౌలిక వసతులు, జాతీయ స్థాయి విద్యా - వైద్య సంస్థలు, పారిశ్రామిక కారిడార్లు, రహదారులు, విమానాశ్రయాలు, సంక్షేమ పథకాలు తదితర రంగాల్లో రాష్ట్ర అభివృద్ధికి బలమైన పునాది వేయటంలో కీలకపాత్ర పోషించిన కేంద్ర ప్రభుత్వానికి ఈ సమావేశం ధన్యవాదాలు తెలియజేస్తోంది.

విభజన చట్టంలోని హామీల అమలుకే కేంద్ర ప్రభుత్వం పరిమితం కాలేదు. చట్టంలో కేవలం పరిశీలించాలని పేర్కొన్న రైల్వే జోన్‌ను వాస్తవ రూపంలోకి తీసుకురావడం, చట్టంలో పేర్కొన్న విద్యా సంస్థలకు మించి అనేక జాతీయ స్థాయి విద్యా, వైద్య సంస్థలను రాష్ట్రానికి కేటాయించడం వంటి నిర్ణయాలు ఆంధ్రప్రదేశ్ పట్ల కేంద్ర ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనంగా నిలిచాయి. 2024లో రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడటంతో కేంద్ర సహకారానికి మరింత వేగం లభించింది. కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయం పెరగడంతో గతంలో పెండింగ్లో ఉన్న కీలక అంశాలు వేగంగా ముందుకు సాగుతున్నాయి. అమరావతి నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు, దక్షిణ కోస్తా రైల్వే జోన్, విశాఖ ఉక్కు వంటి రాష్ట్ర ప్రాధాన్యత అంశాల్లో నిర్ణయాత్మక పురోగతి సాధ్యమైంది.

ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ను కేవలం ఒక రాష్ట్రంగా కాకుండా వికసిత్ భారత్ - 2047 నిర్మాణంలో కీలక భాగస్వామిగా చూస్తోంది. రాష్ట్రానికి భారీ పెట్టుబడులు, మౌలిక వసతులు, పారిశ్రామిక అభివృద్ధి, రైల్వేలు, సాగునీరు, విద్య, వైద్యం, ఉపాధి, వ్యవసాయం, గ్రామీణ పట్టణ అభివృద్ధి, ప్రజా సంక్షేమ రంగాల్లో కేంద్రం అందిస్తున్న సహకారం ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తున్నందుకు ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారికి ఈ రాష్ట్ర కార్యవర్గం ధన్యవాదాలు తెలుపుతోంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర పునర్నిర్మాణానికి నాలుగు ప్రధాన స్తంభాలుగా నిలుస్తున్న అమరావతి, పోలవరం, దక్షిణ కోస్తా రైల్వే జోన్, విశాఖ ఉక్కు అంశాల్లో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను ఈ సమావేశం ప్రత్యేకంగా అభినందిస్తోంది.

**1. అమరావతి - ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుకు రాజధాని**

ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అమరావతిని రాష్ట్ర రాజధానిగా అభివృద్ధి చేయడానికి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారం చారిత్రాత్మకం. రాజధాని మౌలిక వసతుల నిర్మాణానికి రూ. 15,000 కోట్ల ప్రత్యక్ష కేంద్ర సహాయం, హడ్కో ద్వారా రూ. 11,000 కోట్ల ఆర్థిక సహాయం, అమరావతిని దేశంలోని ప్రధాన నగరాలతో అనుసంధానించే రూ. 2,245 కోట్ల కొత్త రైల్వే లైన్ ప్రాజెక్టుకు ఆమోదం వంటి చర్యలు రాజధాని నిర్మాణానికి కేంద్రం ఇస్తున్న ప్రాధాన్యతను స్పష్టం చేస్తున్నాయి. అమరావతి కేవలం పరిపాలనా కేంద్రం మాత్రమే కాదు. ఐదు కోట్ల ఆంధ్రుల ఆకాంక్షలకు, ఆత్మగౌరవానికి, భవిష్యత్తు తరాల అభివృద్ధికి ప్రతీక. అమరావతిని రాష్ట్ర రాజధానిగా గుర్తిస్తూ పార్లమెంట్ ఉభయసభల్లో తీర్మానించి చట్టబద్ధత కలిపించి, రాజధాని నిర్మాణం కోసం భూములు ఇచ్చిన రైతులకు ఎక్కడా లేని విధంగా మూలధన లాభం పై పన్ను మినహాయింపు ఇచ్చి అమరావతి నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందిస్తున్న ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర

మోదీ గారికి, కేంద్ర ప్రభుత్వానికి ఈ సమావేశం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తోంది.

**2. పోలవరం - మోదీ వరం**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తాగునీరు, రైతన్నలకు సాగు నీరు అందిస్తూ, జలవిద్యుత్ ఉత్పత్తితో పాటు వరద నియంత్రణకు అత్యంత కీలకమైన పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయడంపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. పోలవరం ప్రాజెక్టు పనుల వేగవంతానికి రూ.20,658.68 కోట్ల విడుదలతో పాటు 2026-27 కేంద్ర బడ్జెట్లో రూ.3,330 కోట్ల అదనపు కేటాయింపులు చేయడం ద్వారా మొత్తం రూ. 23,988.68 కోట్ల మేర కేంద్ర సహాయం అందించడం రాష్ట్ర అభివృద్ధిపై కేంద్ర ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనం. పోలవరం పూర్తి అయితే రాష్ట్ర వ్యవసాయ రంగం, తాగునీటి భద్రత, విద్యుత్ ఉత్పత్తి, వరద నియంత్రణ రంగాల్లో కీలక మార్పులు చోటుచేసుకుంటాయని ఈ సమావేశం విశ్వసిస్తోంది. ఆంధ్రప్రదేశ్ జీవనాడి పోలవరాన్ని జాతీయ ప్రాధాన్యతతో ముందుకు తీసుకెళ్తూ, ప్రాజెక్టు పూర్తి కోసం నిరంతరం సహకారం అందిస్తున్న ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారికి, కేంద్ర ప్రభుత్వానికి ఈ సమావేశం కృతజ్ఞతలు తెలియజేస్తోంది.

**3. దక్షిణ కోస్తా రైల్వే జోన్ - దశాబ్దాల కల సాకారం**

విశాఖపట్నం కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్‌ను వాస్తవ రూపంలోకి తీసుకురావడం రాష్ట్ర ప్రజల పట్ల కేంద్ర ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనం. రైల్వే రంగంలో రాష్ట్రానికి రికార్డు స్థాయిలో రూ.73,743 కోట్ల పెట్టుబడులతో పాటు ప్రస్తుతం రూ.92,649 కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టుల పనులు కొనసాగుతున్నాయి. అమృత్ భారత్ పథకం కింద రాష్ట్రంలోని 73 ప్రధాన రైల్వే స్టేషన్ల ఆధునీకరణ, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చిన్న చిన్న స్టేషన్లను అభివృద్ధి, 100 శాతం రైల్వే విద్యుదీకరణ, 1,700 కి.మీ.కు పైగా కొత్త రైల్వే ట్రాక్ నిర్మాణం, కొత్త వందే భారత్, అమృత్ భారత్ రైళ్ల కేటాయింపు వంటి చర్యలు రాష్ట్ర రైల్వే రవాణా మౌలిక వసతులకు కొత్త దిశను చూపుతున్నాయి. దశాబ్దాల ఆకాంక్షను సాకారం చేసి, రాష్ట్ర రైల్వే అభివృద్ధికి భారీగా పెట్టుబడులు అందిస్తున్న మోదీ ప్రభుత్వానికి ఈ సమావేశం ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తోంది.

**4. విశాఖ ఉక్కు - ఆంధ్రుల ఆత్మగౌరవానికి కేంద్రం అభయహస్తం**

విశాఖ ఉక్కు కేవలం ఒక పారిశ్రామిక సంస్థ కాదు. అది ఆంధ్రుల పోరాటానికి, ఆత్మగౌరవానికి ప్రతీక. విశాఖ స్టీల్ ప్లాంట్ పునరుజ్జీవనం కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు వేలాది మంది ఉద్యోగులు, కార్మికులు, వారి కుటుంబాలకు భరోసా కల్పించడంతో పాటు రాష్ట్ర పారిశ్రామిక భవిష్యత్తుపై విశ్వాసాన్ని పెంచాయి. తక్షణ ఆర్థిక సహాయం, వర్కింగ్ క్యాపిటల్ మద్దతుతో పాటు పరిశ్రమ సమగ్ర పునరుద్ధరణకు రూ.11,440 కోట్ల భారీ ప్యాకేజీ ప్రకటించడం ద్వారా విశాఖ ఉక్కు పరిరక్షణకు కేంద్ర ప్రభుత్వం తన చిత్తశుద్ధిని చాటుకుంది. 'విశాఖ ఉక్కు - ఆంధ్రుల హక్కు' అనే భావోద్వేగంతో అనుబంధమున్న ఈ సంస్థకు అండగా నిలిచిన ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారికి, కేంద్ర ప్రభుత్వానికి ఈ సమావేశం కృతజ్ఞతలు తెలియజేస్తోంది.

**డబుల్ ఇంజన్ ప్రభుత్వం, ట్రిబుల్ ఇంజన్ గ్రోత్**

అమరావతి, పోలవరం, దక్షిణ కోస్తా రైల్వే జోన్, విశాఖ ఉక్కు వంటి నాలుగు ప్రధాన అంశాలతో పాటు ఆంధ్రప్రదేశ్ సమగ్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అనేక రంగాల్లో సహకారం అందిస్తోంది. రైల్వేలు, రహదారులు, విమానాశ్రయాలు, పారిశ్రామిక కారిడార్లు, పారిశ్రామిక నోడ్లు, బల్క్ డ్రగ్ పార్క్, విద్యుత్, డిజిటల్ మౌలిక వసతులు, విద్య, వైద్యం, వ్యవసాయం, గృహ నిర్మాణం, గ్రామీణాభివృద్ధి, పట్టణ మౌలిక వసతులు వంటి అన్ని రంగాల్లో కేంద్ర పథకాలు, ప్రాజెక్టులు రాష్ట్ర అభివృద్ధికి దోహదపడుతున్నాయి.

విభజన చట్టంలో పేర్కొన్న విద్యా సంస్థలతో పాటు IIT తిరుపతి, IIM విశాఖపట్నం, NIT ఆంధ్రప్రదేశ్, IISER తిరుపతి, AIIMS మంగళగిరి, IIITలు వంటి అనేక జాతీయ స్థాయి విద్యా, వైద్య సంస్థలను రాష్ట్రానికి కేటాయించడం ద్వారా కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర యువతకు ఉన్నత విద్య, పరిశోధన, వైద్య రంగాల్లో కొత్త అవకాశాలను కల్పించింది.

పీఎం కిసాన్ సమ్మాన్ నిధి, ప్రధానమంత్రి ఆవాస్ యోజన, ఆయుష్మాన్ భారత్, జల్ జీవన్ మిషన్, అమృత్, గరీబ్ కల్యాణ్ అన్న యోజన, ముద్ర తదితర పథకాల ద్వారా రాష్ట్రంలోని కోట్లాది మంది ప్రజలకు కేంద్ర ప్రభుత్వ సహాయం ప్రత్యక్షంగా అందుతోంది.

విశాఖ-చెన్నై పారిశ్రామిక కారిడార్, ఓర్వకల్ ఇండస్ట్రియల్ నోడ్, కృష్ణపట్నం ప్రాంతంలోని పారిశ్రామిక అభివృద్ధి, విశాఖలో 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో ప్రతిష్ఠాత్మకమైన గూగుల్ సంస్థ డేటా సెంటర్, సెమీకండక్టర్ పరిశ్రమలు, క్వాంటమ్ కంప్యూటింగ్, నక్కపల్లి బల్క్ డ్రగ్ పార్క్ వంటి ప్రాజెక్టులతో కేవలం 26 నెలల్లో రాష్ట్రానికి రూ.15 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు రావటంలో కీలక పాత్ర పోషించిన ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారికి, కేంద్ర ప్రభుత్వానికి ఈ సమావేశం ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతోంది.

ఉత్తరాంధ్ర, కోస్తాంధ్ర, రాయలసీమ ప్రాంతాల సమతుల్య అభివృద్ధికి కూడా కేంద్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోంది. మౌలిక వసతుల విస్తరణతో పాటు వ్యవసాయం, విద్య, వైద్యం, ఉపాధి, సంక్షేమ రంగాల్లో కేంద్ర సహకారం రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి బలమైన పునాది వేస్తోంది. వికసిత్ భారత్ - 2047 లక్ష్య సాధనలో వికసిత్ ఆంధ్రప్రదేశ్ నిర్మాణం కోసం కేంద్ర-రాష్ట్ర డబుల్ ఇంజిన్ ఎన్డీఏ ప్రభుత్వాలు మరింత సమన్వయంతో ముందుకు సాగాలని ఈ సమావేశం ఆకాంక్షిస్తోంది. ఆర్థికంగా క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకువస్తూ అన్ని రకాల సహాయ సహకారాలనిస్తున్న ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారికి, కేంద్ర ప్రభుత్వానికి ఈ రాష్ట్ర కార్యవర్గం హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తోంది.

**భారత్ మాతా కీ జై**

# గొప్ప కలను సాకారం చేసుకునేలా భారత్ అడుగులు..

భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవం, చారిత్రాత్మక 'వందేమాతరం' గీత 150వ వార్షికోత్సవం పురస్కరించుకుని దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్ర కోట సాక్షిగా ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ జాతినుద్దేశించి స్ఫూర్తిదాయకంగా ప్రసంగించారు. దేశం నలుమూలలా త్రివర్ణ పతాక స్ఫూర్తి, నూతన సంకల్పాలు ప్రతిధ్వనిస్తున్న ఈ శుభవేళ, స్వాతంత్ర్య సమరయోధుల మహత్తర త్యాగాలను, గొప్ప విప్లవకారుల వీరోచిత పోరాటాలను ఆయన స్మరించుకుంటూ ఘనంగా నివాళులర్పించారు. ఇదే సమయంలో, ఇటీవల దేశంలోని పలు ప్రాంతాల్లో సంభవించిన వినాశకరమైన వరదలు, కొండచరియలు విరిగిపడిన ఘటనల్లో



## 80 వ సాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రధాని మోడీ ప్రసంగం

- గొప్ప కలను సాకారం చేసుకునేలా భారత్ అడుగులు..
- కలలు, సంకల్పబలంతో నవభారత పురోగమనం
- 2047 నాటికి 'వికసిత భారత్' సాకారమే ఏకైక లక్ష్యం
- ఆత్మవిశ్వాసంతో 'ఆత్మనిర్భర్ భారత్' నిర్మాణం
- 'ప్రవేశం లేని ప్రాంతాల' నుంచి 'అనుమతుల వెసులుబాటు' దిశగా చారిత్రక మార్పు
- 'మేక్ ఇన్ ఇండియా', 'వోకల్ ఫర్ లోకల్' ఉద్యమంలో జన భాగస్వామ్యం
- స్థిరమైన పాలన, రాజ్యాంగ స్ఫూర్తితో శక్తిమంతమైన ప్రజాస్వామ్యం
- సరసమైన ధర, అత్యుత్తమ నాణ్యత, విస్తృత సరఫరాతో ఉత్పత్తి రంగంలో ప్రధాన మార్పులు
- ప్రపంచ స్థాయి పోటీతత్వం, వినియోగదారుల ఆధారిత ఉత్పత్తుల ఆవశ్యకత
- నక్సలిజం అంతం: శాంతి, ప్రగతి వైపు ఒకప్పటి ప్రభావిత ప్రాంతాలు

ప్రాణాలు, ఆస్తులు కోల్పో యి తీవ్ర దుఃఖంలో ఉన్న బాధిత కుటుంబాలకు ప్రధాని తన ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. ఈ అత్యంత క్లిష్ట సమయంలో యావత్‌దేశం వారికి అండగా ఉంటుందని, విపత్తుల నుంచి గట్టెక్కేందుకు ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. జాతీ య గొప్పతనానికి సంబంధించిన ప్రధాన సూత్రాలను స్పష్టం చేస్తూ, ఏ దేశమైనా తన సొంత ఆకాంక్షలపై, బలమైన సామర్థ్యాలపై ఆధారపడినప్పుడే నిజమైన విజయం సాధిస్తుం దని ఆయన ఉద్ఘాటించారు. సంకల్పం దృఢంగా ఉన్నప్పుడు విపత్తులను ఎదుర్కొనే మార్గాలు వాటంతట అవే ఉద్భవిస్తాయని, కలలు ఉన్నతం గా ఉన్నప్పుడు జాతీయ సామర్థ్యం సహజంగానే పెరుగుతుందని వివరిస్తూ.. 2047 నాటికి 140 కోట్ల మంది పౌరుల సమష్టి కృషి తో భారతదేశాన్ని 'వికసిత భారత్' (అభివృద్ధి చెందిన దేశం)గా మార్చాలనే దృఢమైన లక్ష్యాన్ని దేశ ప్రజల ముందుంచారు.

గత పన్నెండేళ్ల కాలంలో దేశంలో చోటుచేసుకున్న మానవ సాధికారత, అపూర్వమైన ఆర్థిక పరివర్తనకు సంబంధించిన సమగ్ర ప్రగతి నివేదికను ప్రధానమంత్రి దేశ ప్రజలకు సగర్వంగా వివరించారు. దశాబ్దం క్రితం 'బలహీనమైన ఆర్థిక వ్యవస్థ'గా ఉన్న భారతదేశం, నేడు అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రపంచ ప్రధాన ఆర్థికవ్యవస్థగా ఎలా రూపాంతరం చెందిందో ఆయన విశ్లేషించారు. ఈ ప్రయాణంలో సుమారు 25 కోట్ల మంది ప్రజలు పేదరికం సంకెళ్లను తెంచుకుని సరికొత్త జీవితాలను ప్రారంభించారని ఆయన స్పష్టంచేశారు. దేశీయ తయారీ రంగంలో వచ్చిన విప్లవాత్మక మార్పులను వివరిస్తూ, రక్షణ రంగ ఉత్పత్తి



దాదాపు 4 రెట్లు, ఖాదీ, గ్రామ పరిశ్రమలు 5 రెట్లు, ఎలక్ట్రానిక్స్ తయారీ 7 రెట్లు, రైల్వే కోచ్‌ల ఉత్పత్తి 21 రెట్లు, మొబైల్ ఫోన్ల తయారీ ఏకంగా 33 రెట్లు విస్తరించిందని గణాంకాలతో సహా వివరించారు. డిజిటల్ ఆవిష్కరణల రంగంలో భారత్ సాధించిన అద్భుతాలను ప్రస్తావిస్తూ, ఇంటర్నెట్ వినియోగదారులు 4 రెట్లు పెరగటమే కాకుండా, డిజిటల్ లావాదేవీలు 100 రెట్లు వృద్ధి చెందాయని, పేటెంట్ల మంజూరు సైతం భారీగా పెరిగిందని తెలిపారు. ప్రాథమిక మౌలిక వసతుల కల్పనలో మునుపెన్నడూ లేని వేగాన్ని సంతరించుకున్నామని చెబుతూ, నల్లా నీటి కనెక్షన్లు 15 రెట్లు, ఎల్పీజీ కనెక్షన్లు 6 రెట్లు, మరుగుదొడ్ల నిర్మాణం 4 రెట్లు, పక్కా ఇళ్ల నిర్మాణం 3 రెట్లు వేగంగా జరిగాయని వెల్లడించారు. ఈ అద్భుతమైన విజయాలు కేవలం ప్రభుత్వానివి మాత్రమే కాదని, సామాన్య పౌరుల ఉమ్మడి సంకల్పానికి, అంకితభావానికి నిదర్శనమని, ఈ విజయాలతో 'వికసిత భారత్' కల ఖచ్చితంగా నెరవేరుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

విదేశీ దిగుమతులపై ఆధారపడే బానిసత్వ ఆలోచనా విధానాన్ని పూర్తిగా విడనాడి, స్వావలంబన, దేశ గౌరవానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని ప్రధానమంత్రి పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా ప్రపంచ భవిష్యత్తును శాసించబోయే అత్యంత కీలకమైన సెమీకండక్టర్ల రంగంలో భారత్ వేస్తున్న బలమైన అడుగులను ఆయన వివరించారు. దేశంలో ఇప్పటికే మూడు దేశీయ సెమీకండక్టర్ ప్లాంట్లు విజయవంతంగా పనిచేస్తూ ప్రపంచ మార్కెట్లకు మైక్రోచిప్‌లను ఎగుమతి చేస్తున్నాయని, రాబోయే ఒకటి, రెండేళ్లలో మరో 7 నుంచి 8 కొత్త అత్యాధునిక ఉత్పత్తి కేంద్రాలు అందుబాటులోకి రానున్నాయని సగర్వంగా ప్రకటించారు. వనరుల భద్రతకు ఉన్న వ్యూహాత్మక ప్రాముఖ్యతను నొక్కిచెబుతూ, బడ్జెట్‌లో ప్రతిపాదించిన 'నేషనల్ క్రిటికల్ మినరల్స్ మిషన్' ద్వారా భారత్ ప్రపంచ దేశాలకు అత్యంత విశ్వసనీయ భాగస్వామిగా ఎదుగుతోందని తెలిపారు. భవిష్యత్తులో దేశం ఎదుర్కోబోయే విద్యుత్ డిమాండ్‌ను తట్టుకునేందుకు కీలకమైన ఇంధన సంస్కరణలను అమలు చేస్తున్నామని, 2047 నాటికి 100 జీడబ్ల్యూ అణు విద్యుత్ సామర్థ్యాన్ని సాధించాలనే బృహత్తర లక్ష్యంతో ముందుకు సాగుతున్నామన్నారు. ఇందులో భాగంగా రాబోయే 6–7 ఏళ్లలో ఫాస్ట్ బ్రీడర్ అణు సాంకేతికతతో కూడిన 5 కొత్త రియాక్టర్లు అందుబాటులోకి వస్తాయని ప్రకటించారు. అంతేకాకుండా, గతంలో దేశీయ వనరుల అన్వేషణను అడ్డుకున్న సంకుచిత విధానాలకు స్వస్తి పలికి, దేశ తీరప్రాంతంలో 99 శాతం భాగాన్ని చమురు, సహజ వాయువు అన్వేషణకు అనుమతించామని, ఇందుకోసం రూ.85,000 కోట్ల భారీ వ్యయంతో సముద్ర గర్భంలో కార్యకలాపాలు ప్రారంభించామని స్పష్టం చేశారు.







పర్యావరణహిత ఇంధన మౌలిక సదుపాయాల విస్తరణలో గత ప్రభుత్వాల స్తబ్దతకు, తమ పన్నెండేళ్ల పాలనలో సాధించిన భారీ పురోగతికి మధ్య ఉన్న వ్యత్యాసాన్ని ప్రధానమంత్రి స్పష్టంగా వివరించారు. నగరాల్లో గ్యాస్ పంపిణీ కేవలం 70 నగరాల నుంచి ఏకంగా 700 నగరాలకు విస్తరించిందని, 1.75 కోట్ల గృహాలకు పైపుల ద్వారా వంటగ్యాస్ సరఫరా అవుతోందని తెలిపారు. సౌర విద్యుత్ సామర్థ్యం 2 గిగావాట్ల నుంచి 160 గిగావాట్లకు చేరడం దేశ అద్భుత ప్రగతికి నిదర్శనమన్నారు. మధ్యతరగతి ప్రజలకు ప్రత్యక్ష ఆర్థిక ప్రయోజనం చేకూర్చే 'పీఎం సూర్యఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన' సాధిస్తున్న



వేగవంతమైన విజయాన్ని ప్రశంసిస్తూ, ఈ పథకం కింద ఒక్కో కుటుంబానికి రూ.80,000 సబ్సిడీ అందిస్తూ వారి విద్యుత్ బిల్లులను సున్నాకు తగ్గించడమే కాకుండా, మిగులు విద్యుత్ విక్రయం ద్వారా అదనపు ఆదాయం పొందుతున్న కుటుంబాల సంఖ్య 50 లక్షలు దాటిందని సంతోషం వ్యక్తం చేశారు. రైల్వే రంగంలో గత ప్రభుత్వాలు 90 ఏళ్లలో కేవలం 30 శాతం విద్యుదీకరణను మాత్రమే సాధిస్తే, తమ ప్రభుత్వం కేవలం ఒక దశాబ్దంలోనే 100 శాతం సంపూర్ణ కవరేజీని సాధించి కోట్లరూపాయల విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేసిందని గుర్తుచేశారు. భవిష్యత్ రవాణా రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చేలా భారత తొలి 'మేడ్-ఇన్-ఇండియా' హైడ్రో జన్ రైలును అభివృద్ధి చేస్తున్నామని ప్రకటించారు. అంతర్జాతీయ ఆర్థిక సంక్షోభాలు, ఉక్రెయిన్-పశ్చిమాసియా యుద్ధాల సమయంలోనూ దేశాన్ని సమర్థవంతంగా నడిపించామని, అదే సమయంలో రైతులను ఆదుకునేందుకు రూ.3,000 విలువైన యూరియాను రూ.300 కే,రూ.5,000 పైగా ఖరీదు చేసే డీఏపీని రూ.1,350 కే అందిస్తూ వేల కోట్ల రూపాయల భారాన్ని ప్రభుత్వమే భరిస్తోందని స్పష్టం చేశారు.

భారతదేశాన్ని అంతర్జాతీయ స్థాయిలో అగ్రగామిగా నిలబెట్టేందుకు, రాబోయే ఐదు నుంచి ఏడేళ్లలో సాధించాల్సిన లక్ష్యాల కోసం ప్రధానమంత్రి అత్యంత శక్తిమంతమైన 'సప్త శక్తి' (సప్త ధార) వ్యూహాత్మక ప్రణాళికను ప్రకటించారు. ఈ ఏడు గతిశీల ప్రవాహాల్లో మొదటిది 'తయారీ శక్తి', దీనిద్వారా లోపరహితమైన కచ్చితత్వంతో ప్రపంచ సరుకు రవాణా వ్యవస్థలో భారత్‌ను విశ్వసనీయ కేంద్రంగా మార్చాలి. రెండవది 'వ్యవసాయం - ఆహారశుద్ధి', రసాయన రహిత సాగుతో భారతీయ ఉత్పత్తులను ప్రపంచ మార్కెట్లకు ఎగుమతి చేయడం. మూడవది 'సాంకేతికత-ఆవిష్కరణ', దీనిలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటం కంప్యూటింగ్, రోబోటిక్స్, మేడ్-ఇన్-ఇండియా 6+ సాంకేతికతల్లో ఆధిపత్యం చెలాయించాలి. నాలుగవది 'గతి శక్తి', హైస్పీడ్ రైళ్లు, పోర్ట్ ఆధారిత అభివృద్ధి ద్వారా బహుళ రవాణా మార్గాలను అనుసంధానించడం. ఐదవది 'రక్షణ శక్తి', డ్రోన్లు, కౌంటర్ డ్రోన్ వ్యవస్థలు, సైబర్ సెక్యూరిటీలో స్వయం సమృద్ధి సాధించి ఎగుమతిదారుగా ఎదగడం. ఆరవది 'హరిత-నీలి ఆర్థిక వ్యవస్థ', గ్రీన్ హైడ్రోజన్, సముద్ర వనరుల వినియోగంద్వారా పర్యావరణహిత ఉద్యోగాల సృష్టి. ఏడవది 'భారత సృజనాత్మకశక్తి', యోగా, ఆయుర్వేదంతో పాటు యానిమేషన్, వీఎఫ్ఎక్స్, గేమింగ్, పర్యాటక రంగాల్లో గ్లోబల్ లీడర్‌గా ఎదగడం. ఈ ఏడు రంగాలను సమన్వయంతో ముందుకు తీసుకెళ్లాలని సూచించిన ప్రధాని, ఫార్చ్యూన్ 500 జాబితాలో 50 భారతీయ కంపెనీలు చోటు దక్కించుకునేలా కార్పొరేట్ రంగం తమ లక్ష్యాలను పెంచుకోవాలని పిలుపునిచ్చారు.

దేశంలో శరవేగంగా జరుగుతున్న అభివృద్ధికి యువతే ప్రధాన రూపకర్తలని, అభివృద్ధి చెందిన దేశంగా భారత్ ఆవిర్భవించే ప్రయాణం యువత సాధికారతతో ముడిపడిఉందని ప్రధానమంత్రి ఉద్ఘాటించారు. దేశంలోని కోట్లాది మంది యువతకు నూతన సాంకేతికతలపై పట్టు సాధించేలా ఒక సంచలన ప్రకటన చేశారు. రాబోయే ఏడాది కాలంలో ఏకంగా కోటి మంది యువతీ-యువకులకు కృత్రిమ మేధ నైపుణ్యాల్లో ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన ఎర్రకోట నుంచి ప్రకటించారు. యువత భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు రూ. లక్ష కోట్ల పరిశోధన, ఆవిష్కరణల



నిధి, స్కిల్ ఇండియా, ఖేలో ఇండియా, జాతీయ విద్యా విధానం-2020 వంటి కార్యక్రమాలు అద్భుతంగా పనిచేస్తున్నాయని తెలిపారు. గతంలో నెమ్మదిగా సాగిన విద్యాసంస్థల విస్తరణను వేగవంతం చేసి, విశ్వవిద్యాలయాలను 350 నుంచి 1,000 కి, వైద్య కళాశాలలను 400 నుంచి 850 కి పెంచామని వివరించారు. మధ్య తరగతి కుటుంబాలపై పడుతున్న ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు బలమైన డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఆధారంగా అత్యుత్తమ ఉపాధ్యాయులతో కూడిన ఉచిత ఆన్‌లైన్ కోచింగ్ వేదికను పోటీ పరీక్షల అభ్యర్థుల కోసం ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో ఆస్తుల మ్యాపింగ్‌కోసం డ్రోన్లను ఉపయోగించే 'స్వమిత్వ' పథకం ద్వారా 3.25 కోట్ల కుటుంబాలకు సంబంధించి సుమారు రూ.140 లక్షల కోట్ల ఆర్థికసామర్థ్యం వెలికివచ్చిందని, ఇది దేశ బయో ఎకానమీ మరియు ఎలక్ట్రిక్ వాహనాల విక్రయాల వృద్ధికి తోడైందని ఆయన హర్షం వ్యక్తం చేశారు.

ఆధునిక దేశ నిర్మాణంలో 'నారీ శక్తి' పాత్రను అత్యంత ఉన్నతంగా కీర్తించిన ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ, మహిళా సాధికారతకోసం ప్రభుత్వం చేస్తున్న నిరంతర కృషిని వివరించారు. గుజరాత్‌లోని సనంద్ సెమీకండక్టర్ ప్లాంటులో గిరిజన యువతులు అత్యంత సంక్లిష్టమైన మైక్రోచిప్‌లను తయారుచేస్తుండటం దేశానికే గర్వకారణమని ప్రశంసించారు. గతంలో నిర్దేశించుకున్న 3 కోట్ల 'లఖ్‌పతి దీదీల' లక్ష్యాన్ని విజయవంతంగా అధిగమించామని, ఇప్పుడు దాన్ని రెట్టింపు చేసి గ్రామీణ ప్రాంతాల్లో 6 కోట్ల మంది లఖ్‌పతి దీదీలను తయారు చేయడమే తదుపరి లక్ష్యమని ప్రకటించారు. చట్టసభలలో మహిళలకు ఒకటో వంతు రిజర్వేషన్లుకల్పించే ప్రక్రియను ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే అమలు చేయాలని అన్ని రాజకీయ పార్టీలకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఇదే క్రమంలో పేదలకు అందుతున్న సామాజిక భద్రతను వివరిస్తూ, 2014కు ముందు 25





కోట్ల మందికే పరిమితమైన సంక్షేమ పథకాలను నేడు 100 కోట్ల మందికి విస్తరించామన్నారు. ముఖ్యంగా 'ఆయుష్మాన్ భారత్ యోజన' ద్వారా 70 ఏళ్లు పైబడిన వృద్ధులకు ఉచితవైద్యం అందిస్తూ, పేద, మధ్యతరగతి కుటుంబాలకు దాదాపు రూ. 2 లక్షల కోట్ల వైద్య ఖర్చులను పొదుపు చేయగలిగామని తెలిపారు. క్రీడారంగంలో భారత్ ఆధిపత్యాన్ని పెంచేందుకు 2036 ఒలింపిక్స్‌కు ఆతిథ్యం ఇచ్చేందుకు గట్టిగా కృషి చేస్తున్నామని, ఇందుకోసం 5 నుంచి 15 ఏళ్ల వయసున్న చిన్నారుల కోసం దేశవ్యాప్త క్రీడా ప్రతిభాన్వేషణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని వెల్లడించారు.

దేశ అంతర్గతభద్రత, సమగ్రతపై అత్యంత స్పష్టమైన సందేశాన్నిచ్చిన ప్రధానమంత్రి, నక్సలిజం, తీవ్రవాదంపై ప్రభుత్వం సాధించిన ఘన విజయాలను గర్వంగా పంచుకున్నారు. నాలుగు దశాబ్దాలుగా లక్షలాది మంది యువత భవిష్యత్తును నాశనంచేసిన నక్సలిజాన్ని దేశంలో దాదాపుగా నిర్మూలించామని, ఈ పోరాటంలో అసువులు బాసిన 3,500 మంది భద్రతా సిబ్బందికి నివాళులర్పించారు. అయితే, దేశాన్ని లోపలి నుంచి బలహీనపరిచేందుకు ప్రయత్నించే భావజాల విచ్ఛిన్నకర శక్తుల పట్ల, కుట్రదారుల పట్ల పౌరులు నిరంతరం అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. ఆధునిక యుద్ధ తంత్రాలను ఎదుర్కొనేందుకు ఒక భారీ, ఆధునిక, స్వచ్ఛంద పౌర రక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయనున్నట్లు సంచలన ప్రకటన చేశారు. అలాగే యువతను డ్రగ్స్ మహమ్మారి నుంచి కాపాడేందుకు 100 వారాల పాటు 'నషా ముక్త్ యువ అభియాన్' పేరుతో దేశవ్యాప్త ఉద్యమాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. అత్యంత కీలకమైన భవిష్యత్ ప్రణాళికల రూపకల్పన కోసం దేశంలో తొలిసారిగా జరుగుతున్న 'డిజిటల్ జనాభా లెక్కల' ప్రక్రియలో పౌరులందరూ ముఖ్యంగా యువత భాగస్వాములు కావాలని, మొబైల్ ఫోన్ల ద్వారా దోషరహితమైన సమాచారాన్ని నమోదు చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

ముగింపుగా.. ప్రతి పౌరుడు స్వప్రయోజనాల కంటే జాతీయ ప్రయోజనాలకే పెద్దపీట వేస్తూ 'పంచ ప్రాణ' (ఐదు సంకల్పాలు) స్ఫూర్తితో పని చేయాలని, వలసవాద బానిస మనస్తత్వాన్ని పూర్తిగా వదిలించుకుని ఒకరికొకరు తోడుగా అడుగులు వేస్తూ 2047 నాటికి మహత్తరమైన 'వికసిత భారత్' కలను సాకారం చేయాలని ప్రధాని నరేంద్ర మోదీ జాతికి ఉద్వేగభరితమైన సందేశాన్నిచ్చారు.

# వందేమాతరం స్ఫూర్తితో దేశ ఐక్యతకు పునరంకితం కావాలి




వందేమాతరం స్ఫూర్తితో దేశ ఐక్యతకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని, 2047 నాటికి భారత్‌ను ప్రపంచంలో అగ్రగామి వికసిత దేశంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు సాగాలని భాజపా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పీవీఎన్ మాధవ్ పిలుపునిచ్చారు. విజయవాడలోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన శ్రీ మాధవ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు. ఈ సందర్భంగా దేశ స్వాతంత్ర్య పోరాటంలో అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులర్పించారు.

స్వాతంత్ర్య పోరాటంలో జాతీయ స్ఫూర్తిని రగిలించిన 'వందేమాతరం' గీతానికి దేశచరిత్రలో ప్రత్యేక స్థానం ఉందని శ్రీ మాధవ్ అన్నారు. 1905లో బెంగాల్ విభజన సమయంలో బంకిం చంద్రచటర్జీ రచించిన వందేమాతరం గీతం ప్రజలను ఏకతాటిపైకి తీసుకువచ్చి స్వాతంత్ర్య ఉద్యమానికి నూతనస్ఫూర్తిని ఇచ్చిందన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ వందేమాతరం గీతాన్ని ఆలపిస్తూ కార్యక్రమాన్ని ప్రారంభించడం దేశభక్తి స్ఫూర్తిని మరింత బలోపేతంచేసే ఘట్టమని పేర్కొన్నారు.

**విభజన విషాదాన్ని మరచిపోకూడదు**

1947లో దేశ విభజన సమయంలో చోటుచేసుకున్న మారణహోమం, వలసల విషాదాన్ని దేశం ఎప్పటికీ మరచిపోకూడదని శ్రీ మాధవ్ అన్నారు. లక్షలాది మంది ప్రాణాలు కోల్పోగా, కోటి మందికి పైగా ప్రజలు నిరాశ్రయులయ్యారని పేర్కొన్నారు.

ఆనాటి విషాద ఘటనలను స్మరించుకుంటూ ఆగస్టు 14న 'విభజన భీభత్స స్మృతి దినం' నిర్వహిస్తున్నామని తెలిపారు. విభజన నుంచి పాఠాలు నేర్చుకుని దేశ సమైక్యత, సార్వభౌమత్వం, జాతీయ సమగ్రతను మరింత బలోపేతం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. స్వాతంత్ర్యం కేవలం అహింసా ఉద్యమ ఫలితం మాత్రమే కాదని, దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన అనేక మంది వీరుల రక్తతర్పణ, త్యాగాల ఫలితమే మన స్వాతంత్ర్యమని శ్రీ మాధవ్ పేర్కొన్నారు.

**ఏకీకృత భారత నిర్మాణానికి మహనీయుల కృషి**

దేశ సమైక్యత కోసం సర్దార్ వల్లభాయ్ పటేల్, డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వంటి మహనీయులు చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు.

- **నక్సల్ రహిత భారతం నిర్మించాం**
- **92గ్రామాల్లో ఈ సంవత్సరం జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు**
- **విభజన భీభత్సాన్ని మరచిపోకూడదు.. అమరవీరుల త్యాగాలను స్మరించుకోవాలి**
- **2047 నాటికి భారత్‌ను వికసిత దేశంగా తీర్చిదిద్దడమే లక్ష్యం**
- **స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాజపా రాష్ట్ర అధ్యక్షులు పీవిఎన్ మాధవ్ వెల్లడి**

దేశ భద్రతను సవాలు చేసిన నక్సలిజం, ఉగ్రవాదాన్ని సమర్థవంతంగా ఎదుర్కొంటూ భారత్ మరింత బలమైన దేశంగా ఎదుగుతోందన్నారు. ఒకప్పుడు జాతీయ పతాకం ఎగరని బస్తర్ ప్రాంతంలోని అనేక గ్రామాల్లో నేడు సగర్వంగా త్రివర్ణ పతాకం రెపరెపలాడటం మారుతున్న భారతదేశానికి నిదర్శనమని చెప్పారు. సర్జికల్

స్ట్రైక్స్, ఎయిర్‌స్ట్రైక్స్, ఆపరేషన్ సింధూర్ వంటి చర్యల ద్వారా భారతదేశం తన రక్షణ సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటిందన్నారు.



### తెలుగు గడ్డ వీరుల త్యాగాలను స్మరించుకోవాలి

స్వాతంత్ర్య పోరాటంలో తెలుగు గడ్డకు చెందిన కన్నెగంటి హనుమంతు వంటి వీరుల త్యాగాలను నేటి తరం స్మరించుకోవాలని శ్రీ మాధవ్ అన్నారు. జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య సేవలను, పాఠశాలల్లో ప్రతిరోజూ చదివే జాతీయ ప్రతిజ్ఞను రచించిన పైడిమర్రి వెంకట సుబ్బారావు కృషిని యువత తెలుసుకోవాలని సూచించారు.

### 2047 నాటికి వికసిత భారత్ లక్ష్యం

స్వాతంత్ర్య శతాబ్ది ఉత్సవాలు జరుపుకునే 2047 నాటికి భారత్‌ను ప్రపంచంలో అగ్రగామి, శక్తివంతమైన, వికసిత దేశంగా తీర్చిదిద్దడమే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని శ్రీ పీవీఎన్ మాధవ్ అన్నారు. ఆత్మనిర్భర్ భారత్ స్ఫూర్తితో స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించాలని, భారతీయ ఉత్పత్తులకు ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపునిచ్చారు. ప్రతి పౌరుడు తన ప్రాథమిక విధులను బాధ్యతగా నిర్వర్తిస్తూ దేశ నిర్మాణంలో భాగస్వామి కావాలని కోరారు. భాష, మతం, ప్రాంతం పేరుతో ఉన్న విభేదాలను పక్కనపెట్టి 'మనమంతా భారతమాత





బిడ్డలం' అనే భావనతో ముందుకు సాగాలని పీవీఎన్ మాధవ్ పిలుపునిచ్చారు. దేశ సంస్కృతి, సంప్రదాయాల పట్ల గర్వంతో పాటు జాతీయ ఐక్యతను కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు. వందేమాతరం స్ఫూర్తితో దేశ ఐక్యతను కాపాడుతూ, వికసిత భారత్ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని శ్రీ మాధవ్ ఆకాంక్షించారు.

భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు బిట్ర శివన్నారాయణ, పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ రాష్ట్ర బిజేవైఎం అధ్యక్షుడు సునీల్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ బాజి, పార్టీ రాష్ట్ర కార్యాలయ ఇంఛార్జ్ ఉప్పలపాటి శ్రీనివాసరాజు, పార్టీ మీడియా రాష్ట్ర ఇంఛార్జ్ కిలారు దిలీప్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొడ్డు నాగలక్ష్మి, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి కుమారస్వామి, ఎస్సీమోర్చా రాష్ట్ర అధ్యక్షులు పనతాల సురేష్, మైనార్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ బాష, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మువ్వల సుబ్బయ్య, లాకా వెంగళరావు యాదవ్, పోతంశెట్టి నాగేశ్వరరావు, కార్యాలయ కార్యదర్శి బీఎల్ఎన్ పవన్ తదితరులు పాల్గొన్నారు

## సేవా సంకల్ప అభియాన్- మానవ సేవే మాధవ సేవ

**(17 సెప్టెంబర్ నుండి 17 అక్టోబర్, 2026)**

గౌరవనీయ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ జీ 7 అక్టోబర్, 2026న ప్రజాసేవ మరియు సుపరిపాలనలో తన నిరంతర ప్రయాణంలో 25 సంవత్సరాలను పూర్తి చేస్తున్నారు. 7 అక్టోబర్, 2001న గుజరాత్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడంతో ప్రారంభమైన ఈ ప్రయాణం సేవ, అంకితభావం మరియు ప్రజా సంక్షేమం పట్ల అచంచల సంకల్పం యొక్క ప్రయాణంగా నిలిచింది. దేశంలోని సామాన్య పౌరుడి జీవితంలో సానుకూల మార్పు తీసుకురావాలనే వారి నిబద్ధత ఫలితంగా ఈ 25 సంవత్సరాలలో మొదట గుజరాత్‌లో, ఆ తరువాత దేశవ్యాప్తంగా సుపరిపాలన, అభివృద్ధి మరియు ప్రజా సంక్షేమ రంగాలలో విస్తృతమైన మరియు గుణాత్మకమైన మార్పులు కనిపించాయి. ప్రజాసేవను సర్వోన్నతంగా ఉంచుతూ వారు సాగించిన ఈ 25 సంవత్సరాల ప్రయాణం అభివృద్ధి చెందిన మరియు ఆత్మనిర్భర్ భారత నిర్మాణానికి ఒక స్ఫూర్తిదాయక గాథ.

ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ జీ సేవ పట్ల అంకితభావం అత్యంత స్ఫూర్తిదాయకమైనది, దాని నుండి ప్రేరణ పొంది భారతీయ జనతా పార్టీ కోట్లాది కార్యకర్తలు నిరంతరం సేవాభావంతో పనిచేస్తున్నారు.

గౌరవనీయ జాతీయ అధ్యక్షుడు శ్రీ నితిన్ నబిన్ జీ ఆదేశానుసారం సేవాభావం నుంచే ప్రేరణ పొంది ఈ సంవత్సరం పార్టీ గౌరవ-నీయ ప్రధానమంత్రి జీ జన్మదినమైన 17 సెప్టెంబర్ 2026 నుండి 17 అక్టోబర్ 2026 వరకు “సేవా సంకల్ప అభియాన్- మానవ సేవే మాధవ సేవ” గా నిర్వహించాలని నిర్ణయించింది.

సేవా సంకల్ప అభియాన్ కింద అనేక కార్యక్రమాలు నిర్ణయించబడ్డాయి, వీటిని ఒక నెల వ్యవధిలో పూర్తి చేయాల్సి ఉంది. గౌరవ-నీయ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ జీ సేవలో 25 సంవత్సరాలు పూర్తి చేసిన సందర్భంగా గౌరవనీయ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ.వ్.ఎ.వి మాధవ్ గారి అధ్యక్షతన ఒక రాష్ట్ర కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో శ్రీ వై. సత్య కుమార్, ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య శాఖ మంత్రి 9810509999, శ్రీ సన్నారెడ్డి దయాకర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి 9246424282, శ్రీమతి బొల్లిన నిర్మల కిషోర్ ,రాష్ట్ర ఉపాధ్యక్షురాలు 9491173813, శ్రీ కోలా ఆనంద్, రాష్ట్ర ఉపాధ్యక్షులు 9848125551, శ్రీ సునీల్ కుమార్ రెడ్డి, యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు 9703981951, శ్రీ కె.నరసింగ రావు, మీడియా ప్యానలిస్ట్, విశాఖపట్నం 9177245678, శ్రీ ఇస్కా సునీల్, మాజీ ఎస్సీ మోర్చా అధ్యక్షులు 9966555555. సమన్వయకర్తలుగా ఉన్నారు.

### కార్యక్రమాలు :

**1.ఆశీర్వాద దీపం :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జీ 25 సంవత్సరాల నిష్ఠావంతమైన ప్రజాసేవకు కృతజ్ఞతలు వ్యక్తం చేస్తూ ప్రజల ఆశీర్వాదాన్ని సామూహికంగా వ్యక్తపరచడం కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యం. ఈ కార్యక్రమం కింద 17 సెప్టెంబర్ సాయంత్రం 7:00 గంటలకు ప్రతి ఇంటిలో మరియు ప్రత్యేకంగా లబ్ధిదారుల ఇళ్లలో దీపాలు వెలిగించే విధంగా ప్రయత్నం చేయాలి.

**2. 25 కోట్ల చిన్నారుల కలలు, చిత్రలేఖనం, వ్యకృత్వ పోటీలు :** ఈ యొక్క చిత్ర సేవా కార్యక్రమాన్ని మన సంస్థ, విద్యా విభాగం కలిసి నిర్వహిస్తాయి. పిల్లలకు ‘సేవ, అంకితభావం యొక్క 25 సంవత్సరాలు’, ‘అభివృద్ధి చెందిన భారతదేశం యొక్క సంకల్పన (వికసిత భారత్ 2047)’ గురించి తెలియజేయడం. నమో సేవా- అనకహీ కహానియాన్ యొక్క ఉద్దేశ్యం.

**3.వీధి నాటకాలు :** ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి 25 సంవత్సరాల సేవా కార్యక్రమాలను 30 నిమిషాల భావోద్వేగ నాట్య ప్రదర్శన ద్వారా గ్రామ-గ్రామానికి చేరవేయడం దీని ప్రధాన ఉద్దేశ్యం.

**4.అంగన్ వాడీ ఉత్సవం :** కార్యక్రమం మహిళా మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ మరియు మహిళా మోర్చా ద్వారా నిర్వహించబడుతుంది. 25 సెప్టెంబర్ నుండి 7 అక్టోబర్ 2026 మధ్య ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించే ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు మరియు ఆశా వర్కర్లను (సోదరీమణులను) సామూహికంగా సత్కరించాలి.

**5.మార్పుకథ :** కార్యక్రమం యొక్క ఉద్దేశ్యం మోదీ ప్రభుత్వం యొక్క పథకాల ద్వారా వచ్చిన సానుకూల మార్పులను రీల్, వీడియో మరియు ఫోటోల రూపంలో సోషల్ మీడియాలో పంచుకోవడం మరియు పోర్టల్‌లో అప్‌లోడ్ చేయడం చేయాలి. అదేవిధంగా ప్రతి శక్తి కేంద్రం నుండి కనీసం 10 మంది వాస్తవ లబ్ధిదారుల 1 నిమిషం రీల్స్ రూపొందించి సోషల్ మీడియా ద్వారా షేర్ చేయాలి. రాష్ట్ర సోషల్ మీడియా విభాగానికి కూడా పంపాలి.

**6.సేవా జ్యోతి యాత్ర వికసిత భారత్ సంకల్పం :** ఈ కార్యక్రమం వివిధ గ్రామాలు మరియు ప్రాంతాలలో 7 అక్టోబర్ న యాత్రను నిర్వహించడం మరియు ప్రజాసేవ యొక్క 25 సంవత్సరాల పట్ల కృతజ్ఞత వ్యక్తం చేయడం అలాగే 'వికసిత్ భారత్ 2047' నిర్మాణం కోసం ప్రజలందరినీ ఏకతాటిపైకి తీసుకురావడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యం.

**7.సేవ లో నా భాగస్వామ్యం :** 17 సెప్టెంబర్ నుండి 17 అక్టోబర్ మధ్య ప్రజల భాగస్వామ్యం ద్వారా ఏదైనా ఒక సేవా కార్యక్రమాన్ని చేయడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యం.

**8.సేవా సేతు అభియాన్ :** సేవ సేతు అభియాన్ ను రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నిర్వహించబడుతుంది. దీని కింద 17 సెప్టెంబర్ నుండి 17 అక్టోబర్ మధ్య ఒక వారం పాటు ప్రతి అసెంబ్లీ మరియు మండల స్థాయిలో శిబిరాన్ని నిర్వహించాలి, తద్వారా ఒకే చోట ప్రజలకు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా సంక్షేమ పథకాల ప్రత్యక్ష ప్రయోజనం కలుగుతుంది.

**9.రంగోలి :** అక్టోబర్ 4వ తేదిన ప్రధాన ప్రజా ప్రదేశాలలో 'రంగోలి' ద్వారా ప్రజా సంక్షేమ పథకాలు, జాతీయ చిహ్నాలు మరియు వికసిత్ భారత్ సందేశాన్ని ప్రదర్శించాలి.

**10. జాతీయ ఆవిష్కరణల సవాలు (Rashtriya Innovation Challenge) :** ఛాలెంజ్ యొక్క ప్రధాన ఉద్దేశ్యం దేశంలోని యువ ఇన్నోవేటర్లను కలుపుకుని సమస్యలకు పరిష్కారాలను కనుగొనడం, దీని కోసం ఐదు పెద్ద ప్రాంతీయ ఇన్నోవేషన్ ఛాలెంజ్‌లు నిర్వహించబడతాయి.

**11. వికసిత భారత్ సంకల్ప యాత్ర :** యొక్క భవ్య నిర్వహణ అక్టోబర్ 2026లో దేశంలోని నాలుగు ప్రధాన నగరాల్లో నిర్వహించబడుతుంది. ఇందులో దేశవ్యాప్తంగా వచ్చిన సర్పంచ్‌లు మరియు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొంటారు. 17 సెప్టెంబర్ దేశవ్యాప్తంగా రక్తదాన శిబిరాలను నిర్వహించాలి.

సేవా సంకల్ప్ అభియాన్‌కు ముందు స్థానిక మరియు ప్రాంతీయ స్థాయిలో మీడియా మరియు సోషల్ మీడియాలో వ్యాసాలు మరియు ఇతర మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం చేయాలి. మీడియా కార్యకలాపాల్లో జిల్లా స్థాయి వార్తాపత్రికలు, పత్రికలు, సామాజిక మరియు సంస్థాగత పత్రికలను కూడా చేర్చాలి. వీటి కోసం వ్యాసాలు మరియు ఇంటర్వ్యూలు మొదలైన వాటి ప్రణాళిక రూపొందించాలి। సోషల్ మీడియా కోసం విస్తృత కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలి మరియు ఆర్గానిక్ ఇన్‌ఫ్లుయెన్సర్స్ (Organic Influencers) భాగస్వామ్యానికి కూడా తగిన ప్రణాళిక రూపొందించాలి. సెప్టెంబర్10 కు ముందు ఎంపీలు, ఎమ్మెల్యేలు మరియు శాసన మండలి సభ్యుల (మీజం) సమావేశాన్ని నిర్వహించి, అభియాన్ గురించి సమాచారం ఇవ్వాలి. ఇది తప్పనిసరి కార్యక్రమంగా ఉండాలి. మండల లేదా జిల్లా స్థాయిలో ఇతర ఎన్నికైన ప్రజాప్రతినిధులకు కూడా అభియాన్‌కు సంబంధించి సమగ్ర సమాచారం ఇవ్వాలి మరియు కార్యక్రమంతో తప్పనిసరిగా అనుసంధానించాలి. అభియాన్‌లోని వివిధ కార్యకలాపాల తేదీలను జిల్లా యొక్క అభియాన్ ఇన్‌చార్జ్‌లతో సంప్రదించి వీలైనంత త్వరగా నిర్ణయించాలి.

25 సెప్టెంబర్‌న పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ్ జీ జయంతి, ఈ సందర్భంగా రాష్ట్ర మరియు జోనల్ కార్యాలయాల్లో లైబ్రరీని ఏర్పాటు చేసి ప్రారంభించాలి మరియు పూజ్య దీనదయాళ్ జీ విగ్రహానికి పూలమాలలు వేయాలి. 02 అక్టోబర్‌న మహాత్మా గాంధీ జీ జయంతి మహాత్మా గాంధీ జీ సిద్ధాంతాలలోని స్వదేశీ, ఖాదీ, స్వావలంబన, సరళత మరియు పరిశుభ్రత సంకల్పాన్ని పునరుద్ఘాటిస్తూ వారి విగ్రహానికి పూలమాలలు వేయాలి, బహిరంగ ప్రదేశాల్లో స్వచ్ఛతా కార్యక్రమాన్ని నిర్వహించాలి మరియు ఖాదీని విస్తృతంగా ప్రచారం చేయాలి.

| MODI @25 Seva Sankalp Abhiyan - Andhra Pradesh | | | | | |
|---|---|---|---|---|---|
| S.NO | PROGRAMME | Date | PRAMUKH NAME | DESIGNATION | MOBILE |
| 1 | ఆశీర్వాద దీపం (Ashirwad Ka Diya) | Sep 17th | Smt.Bollina Nirmala Kishore | State Vice President | 9491173813 |
| | | | Smt Kandriga Uma | State Executive | 9440426116 |
| 2 | 25 కోట్ల చిన్నారుల కలలు, చిత్రలేఖనం, వ్యకృత్వ పోటీలు | Sep 21 - 30th | Shri K Narsinga Rao | State Media Panelist | 9177245678 |
| | | | Shri.Nidamanuri Surya Kalyan Chakravarthy | State Cells Co-Convenor | 9949999977 |
| 3 | నమో సేవా గధా (Namo Seva Gatha, Street Play) | Sep 17- Oct 17th | Shri.Bitra Venkata Shivannarayana | State Vice President | 9848864523 |
| | | | Shri Dasari Bhanu Prakash | Kadapa District Grandalaya Chairman | 9014380461 |
| 4 | ఆంగన్ వాడీ ఉత్సవం (Aangan Ka Utsav) | Sep 25 - Oct 7th | Smt.M Nishida Raju | State Mahila Morcha President | 9959556600 |
| | | | Shri.Ch Kumar Swamy | State Kisan Morcha President | 7981986694 |
| 5 | కహానీ బదలావ్ కి (Kahani Badlav KI) | Sep 17- Oct 17th | Shri Iska Sunil Kumar | Ex State SC Morcha President | 9966555555 |
| | | | Shri Vasantha Sai Lokesh | State Executive Special Invitee | 9866666565 |
| 6 | సేవ జ్యోతి యాత్ర (Seva Jyoti Yatra) | Oct 7th | Shri.S Sunil Kumar Reddy | State Yuva Morcha President | 9703981951 |
| | | | Shri.K Surendra Mohan | State Secretary | 9885961060 |
| 7 | సేవ నా భాగస్వామ్యం (Seva Mera Yogdan) | Sep 17- Oct 17th | Shri.Kola Anand | State Vice President | 9848125551 |
| | | | Shri.Kapu Ramachandra Reddy | State Vice President | 9701698777 |
| 8 | సేవ సేతు అభియాన్ (Seva Sethu Abhiya) | Sep 17- Oct 17th | Shri.Sannareddy Dayakar Reddy | State General Secretary | 9246424282 |
| | | | Shri.Rogala Gopi Srinivas | State OBC Morcha President | 9390909012 |
| 9 | రంగోలి (Rangoli Rashtra) | Oct 4th | Smt.Ummidi Sujatha | State Secretary | 7995338021 |
| | | | Smt.Boddu Naga Lakshmi | State Secretary | 9032474545 |
| 10 | వికసిత భారత్ సంకల్ప యాత్ర (Viksit Bharat Sankalp Yatra) | Sep 17- Oct 17th | Shri.Keshavkanth | StateSocial Media Convenor | 9618993999 |
| | | | Shri.Pangi Raja Rao | State ST Morcha President | 9490074376 |
| 11 | Rashtriya Innovation Challenge | Sep 17- Oct 17th | Smt. Sadineni Yamini Sharma | State Spokesperson | 8791234588 |
| | | | Shri.Syed Basha | State Minority Morcha President | 9642511786 |

# 'సేవా సంకల్ప్ అభియాన్' దక్షిణాది ఇంచార్జ్‌గా మంత్రి సత్యకుమార్

భాజపా జాతీయ నేత, రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్‌కు పార్టీ జాతీయ నాయకత్వం కీలక బాధ్యతలు అప్పగించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా 25 ఏళ్ల సుదీర్ఘ ప్రజాసేవను పూర్తి చేసుకున్న సందర్భంగా భాజపా ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'సేవా సంకల్ప్ అభియాన్' కార్యక్రమాలకు దక్షిణాది రాష్ట్రాల ఇంచార్జ్‌గా ఆయనను నియమించింది. సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు నెలరోజుల పాటు భాజపా, ఎన్డీయే ప్రభుత్వాల ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా పలు ప్రజా సంక్షేమ, సేవా కార్యక్రమాలు జరగనున్నాయి. ప్రజాసేవ, దేశాభివృద్ధి, 'వికసిత్ భారత్-2047' సంకల్పాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లే లక్ష్యంతో అధిష్ఠానం ఈ 'సేవా సంకల్ప్ అభియాన్'కు రూపకల్పన చేసింది. ఈ నేపథ్యంలో, దక్షిణాది రాష్ట్రాల్లో అభియాన్ కార్యక్రమాల సమన్వయం, క్షేత్రస్థాయిలో వాటి అమలును మంత్రి సత్యకుమార్ పర్యవేక్షించనున్నారు.

## నెల రోజుల పాటు పలు సేవా కార్యక్రమాలు

ఈ నెల రోజుల వ్యవధిలో పార్టీ శ్రేణులు, ప్రజల భాగస్వామ్యంతో దేశవ్యాప్తంగా పలుప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించనున్నారు. వాటిలో ప్రధానంగా.. ఆశీర్వాద్ కా దియా, నమో సేవా గాథ, ఆంగన్ కా ఉత్సవ్, కహానీ బద్లావ్ కి, సేవా జ్యోతి యాత్ర వంటి కార్యక్రమాల ద్వారా మోదీ ప్రభుత్వ విజయాలను, సేవా దృక్పథాన్ని ప్రజలకు చేరువ చేయనున్నారు.

## తిరుచ్చిలో సేవా సంకల్ప అభియాన్ సమావేశం

తమిళనాడులోని తిరుచ్చి సమయపురం ఎమరాల్డ్ ప్యాలెస్‌లో నిర్వహించిన భాజపా సేవా సంకల్ప అభియాన్ 2026 రాష్ట్రస్థాయి వర్క్‌షాప్‌లో దక్షిణ భారత ఇన్‌చార్జ్ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ పాల్గొన్నారు.



సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు దేశవ్యాప్తం గా నిర్వహించనున్న సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా చేపట్టను న్న 13 విభిన్న సేవా కార్యక్రమాలపై రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు, కార్యకర్తలతో సమగ్రంగా చర్చించారు. సేవా కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంతో పాటు, క్షేత్రస్థాయిలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచి ప్రతి కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసేలా కార్యాచరణ రూపొందించుకోవడంపై దిశానిర్దేశం చేశారు. ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోదీ గారి సేవా స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, సేవా కార్యక్రమాలను ప్రతి కుటుంబం, ప్రతి గ్రామం, ప్రతి వర్గానికి చేరువ చేసేలా పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. సంస్థాగత సంసిద్ధత, క్షేత్రస్థాయికి తీసుకెళ్లేందుకు అనుసరించాల్సిన వ్యూహాలు, రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా అమలు చేసేందుకు ఎలాంటి చర్యలు చేపట్టాలనే అంశాలపై పార్టీ శ్రేణులతో చర్చించారు.



# రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైన సేవా సంకల్ప్ అభియాన్




## ఘనంగా మోడీ జన్మదిన వేడుకలు

ప్రధాని నరేంద్రమోడీ ముఖ్యమంత్రిగా, ప్రధానిగా 25 ఏళ్ల ప్రస్థానాన్ని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా సెప్టెంబరు 17 నుంచి అక్టోబరు 17 వరకు నెలరోజుల పాటు సేవా సంకల్ప్ అభియాన్ పేరిట బృహత్తర సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు భాజపా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పీవీఎన్ మాధవ్ పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను అట్టడుగు స్థాయిలోని ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లడమే లక్ష్యంగా సుమారు 13 రకాల వినూత్న కార్యక్రమాలకు ఈ నెలాఖరు వరకు నిర్వహించినున్నట్లు చెప్పారు. సమాజ నిర్మాణంలో నిశ్శబ్దంగా తమ వంతు పాత్ర పోషిస్తున్న క్షేత్రస్థాయి సేవకులకు తగిన గుర్తింపు దక్కాలనే సదుద్దేశంతో, నిరంతరం శ్రమిస్తున్న ఉపాధ్యాయులను, అంగన్వాడీ కార్యకర్తలను, పారిశుద్ధ్య కార్మికులను ఈ కార్యక్రమాల్లో భాగంగా ఘనంగా సన్మానిస్తున్నామన్నారు. అలాగే, సరికొత్త ఆలోచనలతో ముందుకెళ్తున్న యువతరాన్ని ప్రోత్సహించేందుకు 'ఇన్నోవేషన్ ఛాలెంజ్' ద్వారా కొత్త ఆవిష్కరణలు చేసే వారిని ఆహ్వానించి వెన్నుతట్టి ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. భావితరాల్లో స్ఫూర్తిని నింపేలా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రతి పాఠశాలలో విద్యార్థులకు చిత్రలేఖనం, వక్తృత్వ పోటీలు నిర్వహించేలా ఒక పటిష్టమైన వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు.



ఇంకా ఆయన ఇలా అన్నారు. తన యావత్ జీవితాన్ని దేశానికే అంకితం చేసిన నరేంద్ర మోడీ గారి ప్రజాసేవకు కృతజ్ఞతగా, ఆయన ఆయురారోగ్యాలతో, విశేష యశస్సుతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ నిన్న రాష్ట్రవ్యాప్తంగా 'ఆశీర్వాద దీప' కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించాం. ప్రజలందరూ స్వచ్ఛందంగా తమ ఇళ్లలోనూ, ప్రముఖ దేవాలయాలు, చారిత్రక ప్రదేశాల్లోనూ దీప ప్రజ్వలన చేశారు. తిరుపతిలోని కోదండ రామాలయం ముందున్న విజయ స్తంభంవద్ద, జాతీయ ప్రాజెక్టు పోలవరం వద్ద, పవిత్ర కృష్ణా, గోదావరి నదీ ఘాట్ల వద్ద, అలాగే దేశంలోని అనేక ముఖ్య ప్రదేశాల్లో మన నాయకులు, ప్రజలు పాల్గొని ఈ దీపారాధన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ నెల రోజుల సేవా కార్యక్రమాల ముగింపు సందర్భంగా అక్టోబర్ 17న న్యూఢిల్లీలో దేశవ్యాప్తంగా ఉన్న ప్రజాప్రతినిధులందరితో ఒక భారీ సమావేశాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. మరోవైపు, సామాజిక బాధ్యతలో భాగంగా 10,000 యూనిట్ల రక్తాన్ని సేకరించాలనే లక్ష్యంతో నిన్న రాష్ట్రంలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో రక్తదాన శిబిరాలు నిర్వహించాము. ఇందులో భాగంగా విజయవాడలో కూడా మెగా రక్తదాన శిబిరం విజయవంతంగా జరుగుతోంది. సేవా కార్యక్రమాలు చేస్తూనే, దేశాన్ని 'వికసిత భారతం' గా తీర్చిదిద్దడానికి ప్రతి పౌరుడి భాగస్వామ్యం అవసరం. ప్రజలు తమ దైనందిన జీవితంలో చట్టాలను గౌరవించడం, పర్యావరణ పరిరక్షణలో క్రియాశీలకంగా వ్యవహరించడం ద్వారా దేశ ప్రగతిలో భాగస్వాములు కావాలి. ప్రతి ఒక్కరిలో 'స్వదేశీ' ఆలోచనా విధానం పెరగాలి. ఈ 'సేవా సంకల్ప అభియాన్' అనేది కేవలం ఒకరాజకీయ పార్టీకి సంబంధించిన కార్యక్రమం ఎంతమాత్రం కాదు. ఇది సకల జనుల కార్యక్రమం. కాబట్టి, రాష్ట్రం లోని కూటమి భాగస్వామ్య పక్షాల నాయకులు, కార్యకర్తలతో పాటు ప్రజలందరూ ఈ మహా యజ్ఞంలో భాగస్వాములు కావాలని కోరుకుంటున్నాను.






భారతీయ జనతా పార్టీ
ఆంధ్ర ప్రదేశ్


ఆశీర్వాద దీపం




@25
SEVA SANKALP
ABHIYAN





# యువతే దేశ నిర్మాతలు - గోవా సిఎం ప్రమోద్ సావంత్




## యువ మోర్చా ఆధ్వర్యంలో వికసిత్ భారత్ 2047 యంగ్ పొలిటికల్ లీడర్స్ డైలాగ్ సమావేశాలు

వికసిత్ భారత్ లక్ష్యం చేరుకునేందుకు 140 కోట్ల భారతీయులు కృషిచేయాలని గోవా ముఖ్యమంత్రి శ్రీ ప్రమోద్ సావంత్ ఉద్ఘాటించారు. భారతీయ జనతా యువ మోర్చా ఆధ్వర్యంలో వికసిత్ భారత్ 2047 యంగ్ పొలిటికల్ లీడర్స్ డైలాగ్ సమావేశాలు విజయవాడలోని స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ సంస్థలో రెండురోజుల పాటు జరిగాయి. ఈ సమావేశాలకు మొదటిరోజు ముఖ్యఅతిథిగా విచ్చేసిన గోవా ముఖ్యమంత్రి శ్రీ ప్రమోద్ సావంత్ యువతకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో భాజపా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పి.వి.ఎన్. మాధవ్, ఎంపీ రఘునందన్ రావు, స్థానిక ఎమ్మెల్యే సుజనాచౌదరి, కామినేని శ్రీనివాస్, బీజేవైఎం అధ్యక్షుడు సునీల్ రెడ్డి తదితర ప్రముఖుల సమక్షంలో ఆయన మాట్లాడుతూ, యువత కేవలం ఉద్యోగార్థులుగా మిగిలిపోకుండా నైపుణ్యాలను పెంపొందించుకుని ఉద్యోగ సృష్టికర్తలుగా ఎదగాలని పిలుపునిచ్చారు. 2047 నాటికి భారతదేశాన్ని ప్రపంచంలోనే అగ్రగామిగా, స్వయంసమృద్ధి కలిగిన దేశంగా తీర్చిదిద్దేందుకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రతిపాదించిన 'వికసిత్ భారత్' లక్ష్యం కేవలం ఒక ప్రభుత్వ కార్యక్రమం కాదని, అది 140 కోట్ల భారతీయుల ఆకాంక్షలకు ప్రతీక అని ఆయన పేర్కొన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి దేశం కోసం శ్రమించిన పెద్దల స్ఫూర్తిని కొనసాగిస్తూనే, నేటి యువత దేశ భవిష్యత్తును నిర్ణయించే స్థాయికి ఎదగాలని, అంతకు ముందు ప్రసంగంలో ఎమ్మెల్యే సుజనా చౌదరి సూచించినట్లుగా ముందుగా వృత్తి, వ్యాపారాల్లో స్థిరపడి ఆ తర్వాత రాజకీయాల్లోకి వస్తే పూర్తి అనుభవంతో ప్రజాసేవ చేయవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. వికసిత్ భారత్ నిర్మాణం కేవలం ఆర్థిక వృద్ధిపైనే ఆధారపడి లేదని, యువశక్తి, నారీ శక్తి, కిసాన్ శక్తి, గరీబ్ కళ్యాణ్ అనే నాలుగు మూల స్తంభాలపై ఈ బలమైన దేశ నిర్మాణం జరుగుతోందని స్పష్టం చేశారు. సబ్ కా సాథ్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్, సబ్ కా ప్రయాస్ అనే నినాదంతో సాగుతున్న ఈ మహాక్రతువులో యువత భాగస్వామ్యం అత్యంత కీలకమని, పదవుల కోసం కాకుండా సమస్యల పరిష్కారానికి రాజకీయాలను ఒక సాధనంగా వాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన యువ నాయకులకు వివరించారు. గత పన్నెండేళ్లలో నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశం మునుపెన్నడూ చూడని రీతిలో అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని, 2014కు ముందు ఉన్న పరిస్థితులతో నేటి ప్రగతిని బేరీజు వేసుకుంటే ఈ విషయం మరింత స్పష్టమవుతుందని ముఖ్యమంత్రి గణాంకాలతో సహా సవివరంగా తెలియజేశారు. 2014లో దేశ జీడీపీ 106.57 లక్షల కోట్లుగా ఉంటే, 2026 నాటికి అది ఏకంగా మూడు రెట్లు పెరిగి 331.3 లక్షల కోట్లకు చేరుకుందని, జాతీయ రహదారుల నిర్మాణం 91 వేల కిలోమీటర్ల నుండి లక్షా నలభై ఆరు వేల కిలోమీటర్లకు విస్తరించిందని ఆయన గుర్తుచేశారు. ఒకప్పుడు కేవలం 5,188 కిలోమీటర్ల మేర మాత్రమే ఉన్న రైల్వే విద్యుద్దీకరణ నేడు 45 వేల కిలోమీటర్లకు చేరుకుందని, మునుపటి ప్రభుత్వాల హయాంలో కేవలం 350 స్టార్టప్‌లు మాత్రమే ఉంటే నేడు దేశంలో 2.23 లక్షలకు పైగా స్టార్టప్‌లతో యువత వినూత్న ఆవిష్కరణలు సృష్టిస్తున్నారని ప్రశంసించారు. దశాబ్దాల పాటు బ్యాంకింగ్ వ్యవస్థకు ఆమడదూరంలో ఉన్న పేదలకు జన్ ధన్ యోజన ద్వారా 58 కోట్ల బ్యాంకు ఖాతాలు తెరిపించామని, ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా 43 కోట్ల మందికి అనగా దేశంలోని 50 శాతం కుటుంబాలకు ప్రైవేటు ఆసుపత్రుల్లో కూడా మెరుగైన వైద్యం అందేలా ఆరోగ్య భద్రత కల్పించామని వివరించారు. ఒకప్పుడు యూపీఐ వ్యవస్థ అనేది దేశంలో లేదని, కానీ నేడు 24 వేల కోట్లకు పైగా డిజిటల్ లావాదేవీలతో ప్రపంచానికే మనం ఆదర్శంగా నిలిచామని, అప్పట్లో 25 కోట్ల మందికే పరిమితమైన ఇంటర్నెట్ వినియోగం నేడు 110 కోట్లకు చేరిందని, దేశంలోని 99 శాతం జిల్లాల్లో 5.6 లక్షల మందికి 5జీ సేవలు అందుబాటులోకి వచ్చాయని హర్షం వ్యక్తంచేశారు. గతంలో కేంద్ర ప్రభుత్వ నిధులు పంచాయతీల చుట్టూ తిరిగి లబ్ధిదారులకు చేరేసరికి సగం ఆవిరైపోయేవని, కానీ నేడు డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ ద్వారా ప్రధాని బటన్ నొక్కగానే ఒక్క పైసా కూడా దారి మళ్లకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి చేరుతున్నా

యని, ఈ పారదర్శక పాలనే వికసిత్ భారత్‌కు అసలైన పునాది అని ఆయన ఉద్ఘాటించారు.

వికసిత్ భారత్ లక్ష్య సాధనలో యువతను కేవలం లబ్ధిదారులుగానే కాకుండా దేశ నిర్మాణంలో క్రియాశీల భాగస్వాములుగా చేసేందుకు కేంద్ర ప్రభుత్వం అనేక విప్లవాత్మక చర్యలు చేపట్టిందని, అందులో భాగంగానే మై భారత్ పోర్టల్ ద్వారా ఇప్పటికే 2.2 కోట్ల మంది యువతను అనుసంధానించామని ప్రమోద్ సావంత్ వెల్లడించారు. ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన కింద 1.6 కోట్ల మందికి శిక్షణ ఇవ్వడంతో పాటు, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని వచ్చేఏడాది కోటి మంది యువతకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో ప్రత్యేకంగా శిక్షణ ఇవ్వనున్నట్లు ప్రధాని చేసిన ప్రకటనను ఆయన సభికులకు గుర్తుచేశారు. ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు లక్ష కోట్ల రూపాయల ఇన్నోవేషన్ ఫండ్‌ను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, వేలాది అటల్ టింకరింగ్ ల్యాబ్‌లు, ఖేలో ఇండియా కేంద్రాల ద్వారా మారుమూల ప్రాంతాల్లో సైతం యువతకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని చేరువ చేస్తున్నామని పేర్కొన్నారు. మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రధాని స్వయంగా ప్రస్తావించిన ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం జిల్లా బెలూరిజీపురంకు చెందిన సాయి ప్రణీత్ యువ క్లబ్‌ల ద్వారా వేలాది మంది మహిళలకు సాధికారత కల్పించిన స్ఫూర్తిదాయక కథనాన్ని ఉదహరిస్తూ, సమాజ శ్రేయస్సు కోసం పాటుపడే ఇటువంటి యువతే దేశానికి అవసరమని కొనియాడారు. ఇదే సమయంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి దార్శనికతను, అభివృద్ధి పట్ల ఆయనకున్న నిబద్ధతను సావంత్ ప్రత్యేకంగా ప్రశంసించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల డబుల్ ఇంజిన్ సమన్వయంతో అమరావతి రాజధాని నిర్మాణం, పారిశ్రామిక పెట్టుబడులు, డిజిటల్ మౌలిక సదుపాయాల కల్పన వేగవంతంగా సాగుతున్నాయని, మోదీ గారి వికసిత్ భారత్, చంద్రబాబు గారి వికసిత్ ఆంధ్రప్రదేశ్ విజన్ల కలయిక ఈ రాష్ట్రాన్ని దేశ ప్రగతికి ప్రధాన చోదక శక్తిగా మారుస్తుందని




ఆశాభావం వ్యక్తం చేశారు. అదే స్ఫూర్తితో గోవాలో కూడా స్వయంపూర్ణ గోవా, డిజిటల్ పాలన, పారదర్శక మైనింగ్, సులభతర వాణిజ్యం, పర్యాటకాభివృద్ధి, దివ్యాంగుల కోసం పర్పుల్ ఫెస్ట్ వంటి వినూత్న కార్యక్రమాలతో సుపరిపాలనకు కొత్త నమూనాలను తాము అందించామని ఆయన వివరించారు.

రాబోయే దశాబ్దాల్లో భారతదేశ రూపురేఖలను మార్చే బాధ్యత నేటి యువ రాజకీయ నాయకత్వంపైనే ఉందని, భవిష్యత్తులో పార్లమెంటు సభ్యులుగా, మంత్రులుగా, పాలకులుగా, విధాన నిర్ణేతలుగా ఎదగాల్సిన యువత వినూత్నమైన పాలనా సంస్కృతిని అలవర్చుకోవాలని ముఖ్యమంత్రి శ్రీ ప్రమోద్ సావంత్ హితవు పలికారు. కేవలం పదవుల కోసం ప్రాతినిధ్యం వహించడం మాత్రమే కాకుండా, సానుకూల ఫలితాలు, పారదర్శకత ప్రాతిపదికన రాజకీయాలు నడవాలని, యువ రాజకీయ నాయకులు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండటం, జవాబుదారీగా వ్యవహరించడం, అందరినీ కలుపుకొని పోయే తత్వం కలిగి ఉండటం, వినూత్నంగా ఆలోచించడం, అన్నింటి కంటే మిన్నగా దేశమే ప్రథమం అనే ఐదు ప్రధాన అంశాలను స్వీకరించాలని ఆయన ఉద్ఘాటించారు. రాజకీయాల్లో విభేదాలు ప్రజాస్వామ్య వ్యవస్థలో సహజమే అయినప్పటికీ, జాతీయ అభివృద్ధి విషయానికి వస్తే ఆ రాజకీయ విభేదాలను పక్కన బెట్టి జాతి శ్రేయస్సు కోసం ఏకతాటిపై నడవాలని పిలుపునిచ్చారు. ప్రసంగాలు చేయడం, సమావేశాలు నిర్వహించడం ద్వారా కాకుండా క్షేత్రస్థాయిలో ప్రజల జీవితాల్లో ఎంత మందికి ఉపాధి కల్పించాం, రైతుల ఆదాయాన్ని ఎంత పెంచగలిగాం, ఎన్ని కొత్త వ్యాపారాలు పుట్టు కొచ్చేలా చేశాం అనే కొలమానాల ఆధారంగానే నాయకత్వాన్ని అంచనా వేయాలని ఆయన స్పష్టం చేశారు. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేస్తున్న రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్. మాధవ్ విశేష కృషిని అభినందిస్తూ, రాబోయే తరాలకు మనం ఎలాంటి భారతదేశాన్ని వారసత్వంగా అందించబోతున్నా మనే దానిపైనే నేటి మన నిర్ణయాలు ఆధారపడి ఉన్నాయని యువతకు గుర్తుచేశారు. 2047లో దేశం వందో స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకుం టున్న నాడు, మనం వికసిత్ భారత్ కలను కనడమే కాదు, ఆ స్వప్నాన్ని మన చేతులతోనే నిర్మించి సాకారం చేశామని ప్రతి యువ నాయకు డు గర్వంగా చెప్పుకునేలా అంకితభావంతో కృషి చేయాలని ఆకాంక్షించారు. చివరగా, దేశ యువ తకు ఆదర్శప్రాయుడైన స్వామి వివేకానంద చెప్పిన మేల్కొనండి, లేవండి, గమ్యం చేరే వరకు విశ్రమించకండి అనే ఉద్వేగభరితమైన సందేశాన్ని స్ఫూర్తిగా తీసుకుని, వికసిత్ భారత్ నిర్మాణం పూర్తయ్యే వరకు ప్రధాని మోదీకి అండగా ఉంటూ యువత నిరంతరం శ్రమించాలని పిలుపునిస్తూ, భారత్ మాతా కీ జై, వందేమాతరం నినాదాలతో సభికుల లో ఉత్సాహాన్ని నింపారు.

# సేవ కోసమే రాజకీయాల్లోకి : కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ



రాజకీయాల్లో లక్ష్యం అంటే పదవులు కాదని, ఇప్పటివరకు పార్టీలో పనిచేసిన ఏఒక్క కార్యకర్త కూడా పదవుల కోసమే పనిచేయ లేదని, కేవలం సేవ చేయాలనే సంకల్పంతోనే తాము రాజకీయాల్లోకి వచ్చామని గుర్తుచేశారు. కార్యకర్తలంతా ఇదే స్ఫూర్తిని అలవర్చుకోవాలని పిలుపు నిచ్చారు.

గుర్తుచేశారు. వారిలో చాలామంది పార్టీ అధికారంలోకి రావడాన్ని చూడలేదని, అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఆ పదవులను వారు అనుభవించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందుకు ఉదాహరణగా భాజపా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పీవీఎన్ మాధవ్ తండ్రి, 1980లో రాష్ట్రానికి తొలి భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడిగా పనిచేసిన పీవీ చలపతిరావును ఆయన ప్రస్తావించారు. కార్మిక, ఉద్యమ నాయకుడైన చలపతిరావు కుటుంబానికి దూరంగా దాదాపు 17,18 నెలలు జైలు జీవితం గడిపారని, రెండుసార్లు శాసనమండలి సభ్యుడిగా ఎన్నికైనప్పటికీ పార్టీ అధికారంలోకి వచ్చాక ఏ ఒక్క పదవిని చేపట్టలేదని తెలిపారు. తరం మారిందని, కొత్తగా సంస్థల్లో పని

## వికసిత్ భారత్ 2047 యంగ్ పొలిటికల్ లీడర్స్ డైలాగ్ సమావేశాలు

నిస్వార్థ సేవాదృక్పథంతో పనిచేస్తే రాబోయే రోజుల్లో ప్రజాప్రతినిధులుగా ఎన్నికయ్యే అవకాశం ఉంటుందని కేంద్ర మంత్రి శ్రీ భూపతిరాజు శ్రీనివాసవర్మ కార్యకర్తలకు సూచించారు. భారతీయ జనతా యువ మోర్చా ఆధ్వర్యంలో వికసిత్ భారత్ 2047 యంగ్ పొలిటికల్ లీడర్స్ డైలాగ్ సమావేశాలు విజయవాడలోని స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ సంస్థలో రెండు రోజుల పాటు జరిగాయి. ఈ సమావేశాల్లో రెండోరోజైన ముగింపు సభలో కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ ముఖ్యఅతిధిగా విచ్చేసి కార్యకర్తలను ఉద్దేశించి కీలక ప్రసంగం చేశారు. ఇది ముగింపు సమావేశం కాదని, ఇక్కడి నుంచే కార్యకర్తల భవిష్యత్తు ప్రారంభం కావాలని ఆయన అభిప్రాయపడ్డారు. నిస్వార్థ సేవాదృక్పథంతో క్షేత్రస్థాయిలో పనిచేసినట్లయితే రాబోయే రోజుల్లో ప్రస్తుత కార్యకర్తలే ప్రజాప్రతినిధులుగా ఎన్నికవుతారని, మంత్రులుగా, శాసనసభ్యులుగా, పార్లమెంటు సభ్యులుగా ఎదిగే అవకాశం ఉందని ఆయన స్పష్టం చేశారు. అయితే 36 సంవత్సరాల క్రితం తాను భారతీయ జనతా పార్టీలో చేరినప్పుడు లోక్‌సభ సభ్యుడిని కావాలని గానీ, కేంద్రంలో మంత్రి పదవి చేపట్టాలని గానీ ఎలాంటి ఆలోచనలేదని మంత్రి వర్మ గుర్తుచేసుకున్నారు. దేశ హితం కోరి, సంఘ్ సంస్థల మూలంగానే భారతదేశం భవిష్యత్తులో విశ్వగురువుగా ఎదుగుతుందనే విశ్వాసంతోనే ఆనాడు పార్టీలో చేరినట్లు తెలిపారు. తాను చేరిన నాటికి దేశవ్యాప్తంగా 543 పార్లమెంటు స్థానాలకు గాను భారతీయ జనతా పార్టీకి కేవలం రెండు స్థానాలు మాత్రమే ఉండేవని, అధికారం కోసమో, డబ్బు కోసమో, పదవుల కోసమో ఆనాడు ఎవరూ ఆ పార్టీలో చేరాల్సిన అవసరం లేదని, అలాంటి ఆశయాలున్నవారికి ఆనాడు ఇతర పార్టీలు అనేకం అందుబాటులో ఉండేవని పేర్కొన్నారు. ఎమర్జెన్సీకాలంలో భారతీయ జనసంఘ్ నాయకులు కుటుంబాలకు దూరమై అజ్ఞాతంలో గడిపారని, జైలు జీవితం అనుభవించారని, ఆరోగ్యాలు పాడుచేసుకున్నారని, కొందరు అనారోగ్యాలతో ప్రాణాలు సైతం కోల్పోయారని మంత్రి వర్మ చేసినవారికి పదవులుదక్కాయని, ఇవాళ తామంతా ఆ పదవుల్లో ఉన్నామని, తమ కృషి అణువంత మాత్రమేనని పేర్కొన్నారు. ఆనాటి నాయకుల త్యాగాల పునాదులపైనే నేటి పార్టీ ఈ స్థాయికి చేరుకుందని, రాజకీయాల్లో సాధ్యం, అసాధ్యం అనేవి శాశ్వతం కావని అభిప్రాయపడ్డారు. కార్యకర్తలంతా క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమై పనిచేయాలని, గ్రామాలు, మున్సిపాలిటీల్లో ప్రజల సమస్యలను తెలుసుకుని, అధ్యయనం చేసి పరిష్కారానికి కృషి చేయాలని మంత్రి వర్మ సూచించారు. ఆఫ్‌లైన్‌లో సమర్థవంతంగా పనిచేసిన తర్వాతే ఆన్‌లైన్‌లో ఆ కృషిని ప్రెజెంట్ చేసుకోవాలని, ఆఫ్‌లైన్‌లో ఖాళీగా ఉండి కేవలం ఆన్‌లైన్ ప్రచారంపైనే ఆధారపడితే ముందుకు వెళ్లే పరిస్థితి ఉండదని హెచ్చరించారు. ఫోటోషూట్‌ల ఆధారంగా ప్రజా నాయకుడిగా ఎదగడం సాధ్యం కాదని, ఫోటోషూట్‌లతో ప్రజల్లో గుర్తింపు రాదని, క్షేత్రస్థాయిలో నిజంగా పనిచేసినప్పుడే ప్రజలు నాయకుడిగా గుర్తిస్తారని స్పష్టం చేశారు. తాను సైతం 35 సంవత్సరాల

క్రితం ఉమ్మడి రాష్ట్రంలో పశ్చిమ గోదావరి జిల్లా నుంచి వరంగల్, నల్గొండ వంటి సుదూర ప్రాంతాల్లో జరిగే పార్టీ రాష్ట్ర కార్యవర్గ సమావేశాలకు రెండేసి రోజులు హాజరవుతుండేవాడినని, ఆ రోజుల్లో 0.5-1 శాతం ఓట్లు మాత్రమే వచ్చే పరిస్థితి ఉండేదని గుర్తుచేసుకున్నారు. అధికారం కోసం కాదు, తాము కోరుకున్నమార్పు సమాజంలో ఎప్పటికైనా వస్తుందా అనే సందిగ్ధత తమలో ఉండేదని, అటువంటి రోజుల నుంచి పార్టీ ఈనాటి స్థాయికి ఎదగడం వెనుక కార్యకర్తల నిస్వార్థ కృషి ఉందని పేర్కొన్నారు.

ఎన్నికల్లో పోటీ చేయాలంటే 40, 50, 60 కోట్ల రూపాయలు అవసరమనేది కార్యకర్తలందరిలో నెలకొన్న ఒక భ్రమ మాత్రమేనని మంత్రి వర్మ కొట్టిపారేశారు. రాజకీయాల్లో డబ్బు ఒక అంశం మాత్రమేనని, అదే సర్వస్వం కాదని అభిప్రాయపడ్డారు. తన సొంత ప్రాంతంలో లోక్‌సభ స్థానానికి పోటీ చేయాలంటే సాధారణంగా 150 కోట్ల రూపాయలు అవసరమనే అంచనా ఉన్నప్పటికీ, తాను 30 సంవత్సరాలుగా క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమై పనిచేసిన కారణంగా, జిల్లా అధ్యక్షుడిగా జిల్లా అంతటికీ సుపరిచితుడైన కారణంగానే పార్లమెంటు సభ్యుడిగా ఎన్నికయ్యానని వివరించారు. వేరే పార్టీలో చేరితే ముందుగానే ఎమ్మెల్యే, ఎంపీ అయ్యే అవకాశం ఉండేదని కొందరు సూచించినా, కొంతకాలం తనను పిచ్చివాడిలా చూసినప్పటికీ, ఒకేసిద్ధాంతంపై విశ్వాసంతో పార్టీలో కొనసాగినట్లు, చివరకు తన నిబద్ధత ప్రజలకు తెలిసివచ్చిందని తెలిపారు. 2009లో నర్సాపురం పార్లమెంటు స్థానం నుంచి పోటీ చేసినప్పుడు కేవలం 18 వేల ఓట్లు మాత్రమే వచ్చాయని, అదే స్థానం నుంచి 2024లో పోటీ చేసినప్పుడు నర్సాపురం పార్లమెంటు చరిత్రలోనే అత్యధికమైన 2,85,000 మెజారిటీతో గెలుపొందానని, గతంలో అత్యధిక మెజారిటీ 1,60,000 మాత్రమే ఉండేదని పేర్కొన్నారు. సిద్ధాంతం, లక్ష్యం కోసం పనిచేసేవారికి తప్పనిసరిగా మంచి రోజులు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు.

మహిళా సాధికారతకు భారతీయ జనతా పార్టీ



పెద్దపీట వేస్తోందని మంత్రి వర్మ అభిప్రాయపడ్డారు. ముందురోజు జరిగిన ఒక సమావేశంలో మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి, పార్టీ మహిళా అధికార ప్రతినిధితో సహా ఐదుగురు మహిళల మధ్య తాను ఒక్కడినే పురుషుడిగా పాల్గొన్న అనుభవాన్ని ప్రస్తావిస్తూ, ఇది పార్టీ మహిళలకు కల్పిస్తున్న చైతన్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వికసిత్ భారత్ కార్యక్రమం, వివిధ రంగాల్లో, కోణాల్లో నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకున్నప్పుడే సాకారమవుతుందని, ఇది కేవలం ప్రధాని నరేంద్ర మోదీ ఒక్కరి వల్లే సాధ్యం కాదని, అందులో తమందరి బాధ్యత, కర్తవ్యం ఇమిడి ఉన్నాయని గుర్తుచేశారు.

కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు సునీల్ రెడ్డి, ఆయన బృందం సభ్యులు హరికృష్ణ, ఆదిత్య, ఏబీవీపీ నేపథ్యం నుంచి వచ్చిన ప్రధాన కార్యదర్శి దయాకర్ రెడ్డి, గతంలో ఏబీవీపీ ఉద్యమకారుడిగా, యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేసిన రమేష్ నాయుడు తదితర పదాధికారులకు మంత్రి వర్మ కృతజ్ఞతలు తెలిపారు. తాను సైతం పశ్చిమ గోదావరి జిల్లాలో ఆరు సంవత్సరాలపాటు యువ మోర్చా జిల్లా అధ్యక్షుడిగా పనిచేసినట్లు గుర్తుచేసుకున్నారు. రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ నాయకత్వంలో భాజపా రాష్ట్ర శాఖ రెట్టించిన ఉత్సాహంతో ముందుకు సాగుతోందని ఆయన ప్రశంసించారు. పదవుల విషయంలో ఎలాంటి భయాందోళనలు లేకుండా, మూడు, నాలుగు దశాబ్దాలుగా ఒకే సంస్థతో, ఒకే ఆలోచనతో, ఒకే దృక్పథంతో పనిచేస్తున్న నేపథ్యంలో రాష్ట్ర నాయకత్వమంతా ఒక స్నేహపూర్వక వాతావరణంలో సమన్వయంతో ముందుకు సాగుతున్నట్లు వివరించారు.

రాజకీయాల్లో సంభవం, అసంభవం అనేవి ఉండవని, రెండు రోజుల ఈ సమావేశాన్ని వృథాగా భావించొద్దని, ఇక్కడి నుంచి స్ఫూర్తి పొంది క్షేత్రస్థాయిలోకి వెళ్లి పనిచేయాలని కార్యకర్తలకు మంత్రి వర్మ పిలుపునిచ్చారు. కార్యకర్తలంతా భవిష్యత్తులో తప్పనిసరిగా ప్రజాప్రతినిధులుగా ఎన్నికవుతారని తాను స్పష్టంగా చెబుతున్నానని, ఆర్థిక అంశాలపై ఎలాంటి ఆందోళన అవసరం లేదని పేర్కొన్నారు. ఇక్కడ పొందిన స్ఫూర్తితో మీ మీ ప్రాంతాలకు వెళ్లి, ప్రజల్లో మమేకమై పనిచేయాలని కోరుతూ, మంచి అనుభూతితో అందరూ ఈ సమావేశం నుంచి వెళ్లాలని కోరుకుంటూ, 'జై హింద్, జై భారత్' అనే నినాదంతో ఆయన తన ప్రసంగాన్ని ముగించారు.

# వికసిత్ భారత్ లక్ష్యసాధనలో యువతదే కీలకపాత్ర: మాధవ్




భారతదేశం 2047 నాటికి నిర్దేశించుకున్న 'వికసిత్ భారత్' కలను సాకారం చేయడంలో నేటి యువత క్రియాశీలక భాగస్వామ్యం అత్యంత కీలకమని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పి.వి.ఎన్. మాధవ్ ఉద్ఘాటించారు. నవ యువ నాయకత్వాన్ని ప్రోత్సహించే ఉద్దేశంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన 'వికసిత్ భారత్ యంగ్ పొలిటికల్ లీడర్ డైలాగ్' సదస్సులో ఆయన పాల్గొని, యువతకు దిశానిర్దేశం చేస్తూ ప్రసంగించారు. ఈ ప్రతిష్ఠాత్మక సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన గోవా రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ప్రమోద్ సావంత్‌కు శ్రీ మాధవ్ హృదయపూర్వక స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన గతాన్ని నెమరువేసుకుంటూ, ఒకప్పుడు ప్రమోద్ సావంత్‌తో కలిసి భారతీయ జనతా యువమోర్చా (బీజేవైఎం)లో పనిచేసిన రోజులను, పార్టీ బలోపేతం కోసం దేశవ్యాప్తంగా సాగించిన విస్తృత పర్యటనలను ఆత్మీయంగా గుర్తుచేసుకున్నారు. ఒక సామాన్య ఆయుర్వేద వైద్యుడిగా తన కెరీర్ ప్రారంభించి, ఎన్నో ఆటుపోట్లను, కష్టనష్టాలను ఓర్చుకుని నేడు గోవా రాష్ట్రానికి 13వ ముఖ్యమంత్రిగా ఉన్నత స్థాయికి ఎదిగిన ప్రమోద్ సావంత్ రాజకీయ ప్రస్థానం, యువ నాయకులకు గొప్ప ఆదర్శమని ఆయన కొనియాడారు. ఇంతటి బృహత్తరమైన, స్ఫూర్తిదాయకమైన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన బీజేవైఎం రాష్ట్రఅధ్యక్షులు సునీల్ రెడ్డి, సింధు, వారి యువ బృందాన్ని మాధవ్ ప్రత్యేకంగా అభినందించారు. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 ఏళ్లు పూర్తయిన చారిత్రకఘట్టాన్ని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా ఘనంగా జరుపుకుంటున్న 'ఆజాదీ కా అమృత్ మహోత్సవ్' ప్రాముఖ్యతను, అంతరార్థాన్ని సదస్సులో మాధవ్ సవివరంగా వివరించారు.

### అజ్ఞాత వీరుల త్యాగాలు

ఈ సందర్భంగా చరిత్రపుటల్లో మరుగున పడిపోయిన ఎందరో అజ్ఞాత వీరుల త్యాగాలను ఆయన స్మరించుకున్నారు. మదన్ లాల్ డింగ్రా, వీర సావర్కర్, చాపేకర్ సోదరులు, అష్ఫాకుల్లా ఖాన్, రామ్ ప్రసాద్ బిస్మిల్ వంటి జాతీయ స్థాయి యోధులతో పాటుగా, మన ప్రాంతానికి చెందిన పల్నాటి సింహం కొన్నేగంటి హనుమంతు, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు వంటి ఎందరో మహానుభావుల బలిదానాలను యువత ఎప్పటికీ మరువకూడదని గుర్తుచేశారు. వందేమాతరం నినాదంతో చిరునవ్వుతూ ఉరికొయ్యలను ముద్దాడిన ఆ వీరుల కలను సాకారం చేస్తూ, 2047 నాటికి స్వాతంత్ర్య శతాబ్ది ఉత్సవాలు జరుపుకునే నాటికి (అమృత కాలం) భారతదేశాన్ని అన్ని రంగాల్లో ప్రబలమైన, అభివృద్ధి చెందిన దేశంగా నిలపడమే మనందరి ఉమ్మడి లక్ష్యమన్నారు. ఈ మహత్తర లక్ష్య సాధన కోసమే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 'సబ్‌కా సాత్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్, సబ్‌కా ప్రయాస్' అనే అత్యంత శక్తివంతమైన నినాదాన్ని ఇచ్చారని స్పష్టంచేశారు. నేటి యువత కచ్చితంగా ఈ లక్షణాలను అలవర్చుకోవాలని, మన వైభవోపేతమైన ప్రాచీన చరిత్ర, సంస్కృతి, కళలు, వాస్తుశిల్పం, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం పట్ల అపారమైన గౌరవం ఉండటంతో పాటుగా వర్తమాన సామాజిక అంశాలపట్ల లోతైన అవగాహన కలిగి ఉండాలని పిలుపునిచ్చారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సమర్థవంతమైన నాయకత్వంలో భారతదేశం నాలుగు ప్రధాన మూలస్థంభాలపై తన అభివృద్ధి పయనాన్ని శరవేగంగా సాగిస్తోందని మాధవ్ విశ్లేషించారు. ఆర్థిక స్థిరత్వం, మౌలిక సదుపాయాలు, ఉపాధి కల్పన, సామాజిక న్యాయం అనేవి ఆ నాలుగు స్తంభాలని ఆయన వివరించారు. ఈ నాలుగు ప్రధాన స్తంభాల ఆధారంగానే నవ భారత నిర్మాణం అత్యంత పటిష్టంగా జరుగుతోందని, ఇందులో ప్రతి పౌరుడూ భాగస్వామి కావాలని ఆయన ఆకాంక్షించారు.

### పంచామృతాలతో అభిషేకించడం

ఈ నాలుగు స్తంభాలకు తోడుగా, భారతమాతను 'పంచామృతాల'తో అభిషేకించడం ద్వారా మాత్రమే భవిష్యత్తులో దేశం ప్రపంచానికి విశ్వగురువుగా ఎదుగుతుందని మాధవ్ పేర్కొన్నారు. అందులో మొదటిది సమ్మాన్ (గౌరవం). గతంలో భారతదేశం అంటే పేదరికానికి నిలయంగా ప్రపంచం చూసేదని, కానీ నేడు ప్రపంచవ్యాప్తంగా ఉన్న భారతీయులు గర్వంగా తలెత్తుకుని జీవించే పరిస్థితి వచ్చిందన్నారు. అయోధ్య రామాలయ శంకుస్థాపనకు దక్షిణ కొరియా రాణిని ఆహ్వానించడం వెనుక ఉన్న 2000 ఏళ్ల చరిత్రను చెబుతూ, అయోధ్య రాకుమారి సురర

త్న (హ్యాంగ్-ఓక్) కొరియా రాజును వివాహం చేసుకున్నారని, నేటికీ 50 లక్షల మంది కొరియన్లు అయోధ్యను తమ మాతృభూమిగా భావిస్తారని తెలిపారు. రెండవది సమృద్ధి. ప్రముఖ ఆర్థిక చరిత్రకారుడు ఆంగస్ మాడిసన్ లెక్కల ప్రకారం 10వ శతాబ్దంలో ప్రపంచ జీడీపీలో 60% వాటాతో అగ్రస్థానంలో ఉన్న మన దేశం, విదేశీ దండయాత్రలు, బ్రిటిష్ వారి దోపిడీ వల్ల వందేళ్ల కిందటికి 1.2 శాతానికి పడిపోయిందని, నేడు మోడీ నేతృత్వంలో తిరిగి 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని చెప్పారు. మూడవది సురక్ష (భద్రత). చైనా 'నెక్లెస్ ఆఫ్ పెరల్స్' వ్యూహాన్ని మోడీ 'నెక్లెస్ ఆఫ్ డైమండ్స్' వ్యూహంతో సమర్థవంతంగా తిప్పికొట్టారని, సర్జికల్ స్ట్రైక్స్, స్వదేశీ ఆర్టిలరీ గన్స్, INS విక్రాంత్ వంటి వాటితో రక్షణ రంగంలో దేశం సాధించిన స్వయం సమృద్ధిని వివరించారు. నాల్గవది సంవాద్ (దౌత్యం). రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో 'ఆపరేషన్ గంగా' ద్వారా 30 వేల మంది విద్యార్థులను స్వదేశానికి తేవడం, అలాగే జార్జియా వీర వనిత 'క్వీన్ కేట్వాన్' అస్థికలను గోవా చర్చిలో గుర్తించి, ఆ దేశానికి తిరిగి అప్పగించి వారి కృతజ్ఞతలు పొందడం మన దౌత్య విజయాలన్నారు. ఐదవది సభ్యత (నాగరికత). చైనా అధ్యక్షుడికి మహాబలిపురం లోని మాండరిన్ శిలాశాసనాలు చూపించడం, ఇజ్రాయెల్‌కు పురాతన ప్రతులు ఇవ్వడం, ఆగ్నేయాసియాలో రామాయణ సర్క్యూట్, వివిధ దేశాల నుంచి దొంగిలించబడిన 6000కు పైగా మన ప్రాచీన కళాఖండాలను తిరిగి రప్పించడం వంటివి మన అద్భుత నాగరికతకు ప్రతీకలన్నారు. ఈ ఐదు అమృతాలతో దేశాన్ని విశ్వగురువుగా నిలబెట్టాలని ఆయన పిలుపునిచ్చారు.

## ముగింపు కార్యక్రమంలో

సదస్సు రెండవ రోజు ముగింపు కార్యక్రమంలో ప్రతినిధులను ఉద్దేశించి మాధవ్ ప్రసంగిస్తూ, "వికసిత ఆంధ్ర", 'వికసిత భారతం" వెనుక ఉన్న నిజమైన అర్థాన్ని అత్యంత విపులంగా వివరించారు. కేవలం భౌతిక అవసరాలైన ఇళ్లు, ఉచిత విద్యుత్, రేషన్ తదితర సదుపాయాలను ప్రభుత్వాలు ఉచితంగా అందించడాన్నే అసలైన అభివృద్ధిగా భావించడం పాశ్చాత్య దేశాల ఆలోచనా విధానమని స్పష్టం చేశారు. అభివృద్ధి అనగా పౌరుల అవసరాలను తాత్కాలికంగా తీర్చడం మాత్రమే కాదని, వారిలో నిగూఢంగా ఉన్న సామర్థ్యాలను మెరుగుపరచి, భవిష్యత్తులో వారి కాళ్ల మీద వారు నిలబడేలా చేయడమే అసలైన 'సశక్త (సాధికారత) ఆంధ్రప్రదేశ్' అని ఆయన ఉద్ఘాటించారు. పౌరులు ప్రతిచిన్న అవసరానికీ ప్రభుత్వ పథకాలపై లేదా రాష్ట్ర ప్రభుత్వాలు నిధుల కోసం కేంద్రం పైన ఎల్లప్పుడూ ఆధారపడే దుస్థితికి శాశ్వతంగా స్వస్తి పలకాలని ఆయన పిలుపునిచ్చారు. పారిశ్రామికీకరణ పేరుతో మత్స్యకారులు, గిరిజనులు తరతరాలుగా అనుసరిస్తున్న సహజ ఉపాధిని దూరం చేయడం అభివృద్ధి కాదని, గంగవరం పోర్టు ఉదాహరణతో వివరించారు. వ్యవసాయ ఆధారిత రాష్ట్రమైన ఏపీలో రైతులను వ్యవసాయానికి దూరం చేయకుండా ఆధునిక టెక్నాలజీతో లాభసాటిగా మార్చాలని, కడపలో పర్యావరణానికి అనుకూలమైన గ్రీన్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు ప్రభుత్వ ఆలోచన అని, పర్యావరణ పరిరక్షణతో కూడిన సుస్థిర అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగాలని స్పష్టం చేశారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం భౌగోళికంగా, చారిత్రకంగా పర్యాటక రంగానికి పెట్టింది పేరని, ఈ అపారమైన ప్రాకృతిక, పౌరాణిక వనరులను సమర్థవంతంగా వినియోగించుకుంటే రాష్ట్ర దశ, దిశ పూర్తిగా మారుతుందని శ్రీ మాధవ్ ధీమా వ్యక్తం చేశారు. ప్రపంచంలో మరెక్కడా లేని విధంగా దశావతారాలకు సంబంధించిన ఎన్నో ప్రముఖ పుణ్యక్షేత్రాలు మన రాష్ట్రంలోనే కొలువై ఉన్నాయని ఆయన గుర్తుచేశారు. శ్రీకాకుళంలో శ్రీ కూర్మనాథుడు, మహేంద్రగిరి వద్ద పరశురాముడు, అహోబిలంలో నవ నరసింహ క్షేత్రాలు, అలాగే ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి కొలువైన తిరుపతి లాంటి అద్భుతమైన ఆధ్యాత్మిక కేంద్రాలు, చారిత్రక బౌద్ధ ఆరామాలు, అందమైన జీవనదులు, దట్టమైన అడవులు ఆంధ్రప్రదేశ్ సొంతమన్నారు. ఈ పర్యాటక వనరులను పకడ్బందీగా, ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేయడం ద్వారా ప్రపంచ నలుమూలల నుండి యాత్రికులను విశేషంగా ఆకర్షించి, స్థానిక యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు సృష్టించవచ్చని ఆయన సూచించారు. ఇక వర్తమాన రాజకీయాల విషయానికి వస్తే, ప్రపంచంలోనే అత్యంత ప్రాచీనమైన, అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశంలో పౌరులకు రాజ్యాంగం అపారమైన స్వేచ్ఛ, హక్కులు కల్పించిందని, అభివృద్ధి చెందిన పాశ్చాత్య దేశాల్లో సైతం పౌరులకు ఇంతటి స్వేచ్ఛ లేదని ఆయన గుర్తుచేశారు. 2047 నాటికి భారతదేశాన్ని 'వికసిత భారతం'గా, ఆంధ్రప్రదేశ్‌ను 'వికసిత ఆంధ్ర'గా తీర్చిదిద్దాలన్న కలను సాకారం చేసుకోవాలంటే యువత సమగ్రమైన ఆలోచనా దృక్పథంతో రాజకీయాల్లోకి రావాలని పిలుపునిచ్చారు.



# దేశ శ్రేయస్సుకోరేవారు నాయకులు - రఘునందనరావు



విజయవాడలో జరిగిన 'వికసిత్ భారత్ 2047' యువ సమ్మేళనంలో మెదక్ పార్లమెంట్ సభ్యులు, ప్రముఖ న్యాయవాది శ్రీ రఘునందన్ రావు యువతను ఉద్దేశించి ప్రసంగించారు. యువత లక్ష్యాలు, విద్యావ్యవస్థలోని లోపాలు, రాజకీయాల్లోకి రావాలనుకునే వారికి ఉండాల్సిన ప్రాథమిక అర్హతలపై ఆయన దిశానిర్దేశం చేశారు. తన కుటుంబానికి కనీసం వార్డు మెంబర్ స్థాయి రాజకీయ నేపథ్యం కూడా లేదని, సిద్దిపేటలోని ఒక సామాన్య వ్యవసాయ కుటుంబం నుండి వచ్చి న్యాయవాదిగా, రాజకీయ నాయకుడిగా ఎదిగిన తన ప్రయాణాన్ని సభికులతో పంచుకున్నారు. డాక్టర్ చదువుకోసం గుంటూరులో శిక్షణ తీసుకున్నప్పటికీ ఆ అవకాశం రాలేదని, అయితే తాను డాక్టర్ అయ్యుంటే కేవలం రోగుల శరీరాలను మాత్రమే చదివేవాడినని, న్యాయవాది కావడం వల్ల రకరకాల మనుషుల బుర్రలను, వారి ఆలోచనలను చదివే అదృష్టం తనకు దక్కిందని ఆయన వ్యాఖ్యానించారు. నేటి విద్యావ్యవస్థ, విద్యార్థుల మానసిక పరిస్థితిపై రఘునందన్‌రావు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఉపాధ్యాయులు దండిస్తే విద్యార్థులు క్రమశిక్షణ నేర్చుకునేవారని, కానీ నేడు తెలంగాణలో ఒక విద్యార్థి తనను మందలించిన ఉపాధ్యాయుడిని దారుణంగా హత్య చేసిన ఘటనను ఆయన గుర్తుచేశారు. విద్యార్థుల మేధస్సు ఇంత క్రూరంగా ఎందుకు మారుతోందో సమాజం ఆత్మ పరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నేటి తల్లిదండ్రులు తమ పిల్లలకు పదికి పది పాయింట్లు రావాలని, డాక్టర్ లేదా సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ అయి తీరాలని, ఆ తర్వాత లక్షలజీతాలతో అమెరికా వెళ్లాలనే ఒత్తిడి తెస్తున్నారని ఆయన విమర్శించా రు. ఈ రేసులో పడి పిల్లల సహజసిద్ధమైన ఆలోచనా విధానం నశించిపోతోందని, కేవలం మార్కుల కోసం చదివే కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యార్థులను యంత్రాలుగా మారుస్తున్నాయని మండిపడ్డారు. స్మార్ట్ ఫోన్లు, కృత్రిమ మేధస్సు వంటి సాంకేతికతలు యువతను సోమరిపోతులుగా మారుస్తున్నాయని, ఒకప్పుడు వందల ఫోన్ నెంబర్లు నోటికి చెప్పగలిగే మనుషులు నేడు కనీసం పది నెంబర్లు కూడా గుర్తుంచుకోలేని స్థాయికి దిగజారారని ఆయన విచారం వ్యక్తం చేశారు.

**భిన్న ఆలోచనలు అవసరం**

ఒక దేశ భవిష్యత్తు తరగతి గదిలోని నాలుగు గోడల మధ్యే నిర్ణయించబడుతుందని తన గురువు చెప్పిన మాటలను ఆయన ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. వికసిత్ భారత్ కలను సాకారం చేసే నాయకులు తరగతి గదిలోని ముందు బెంచీల్లో కూర్చుని పదికి పది పాయింట్లు తెచ్చుకునే వారిలోంచి రారని, వెనుక బెంచీలో కూర్చుని సమాజం ఎటుపోతోందని భిన్నంగా ఆలోచించే వాడే రేపటి గొప్ప నాయకుడవుతాడని ఆయన గంటాపథంగా చెప్పారు. నేటి తరగతి గదులు కాంక్రీట్ అడవుల్లా మారిపోయాయని, సమాజంతో సంబంధం లేని విద్య నేటి యువతను దారి మళ్లిస్తోందని ఆయన హెచ్చరించారు. ఎమోషనల్‌గా కనెక్ట్ అయ్యే యువత అంతే త్వరగా డిస్ట్రాక్ట్ అవుతున్నారని, వారికి ఒక నిర్దిష్టమైన లక్ష్యం కరువైందని ఆయన సూచించారు. ఏదో ఒక స్థాయిలో విసుగుచెంది రాజకీయాలను ఒక పార్ట్-టైమ్ ఉద్యోగంగా భావించే వారున్నారని చెబుతూ, తనను కలిసిన ఒక ఐఆర్‌ఎస్ అధికారి ఐఏఎస్ రాలేదనే కోపంతో కొన్నాళ్లు ఎమ్మెల్యేగా పనిచేసి, మళ్లీ తన ఉద్యోగానికి వెళ్లిపోతానని చెప్పిన అమాయకత్వాన్ని ఆయన ఉదాహరణగా వివరించారు. రాజకీయాలు అంటే అలా వచ్చి వెళ్లేవి కాదని, దానికి ఒక ప్రణాళిక, చిత్తశుద్ధి ఉండాలని స్పష్టం చేశారు.

గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ చెప్పిన మాటలతో తాను పూర్తిగా ఏకీభవిస్తున్నానని, యువత ముందుగా తమకు ఇష్టమైన రంగంలో స్థిరపడాలని సూచించారు. అది వైద్య వృత్తి, ఐటీ రంగం లేదా వ్యాపారం ఏదైనా సరే, అందులో నైపుణ్యం సాధించి, కొంతకాలం సమాజానికి సేవ చేసి, ఆర్థికంగా స్థిరపడిన తర్వాత మాత్రమే రాజకీయాల్లోకి రావాలని ఆయన పిలుపునిచ్చారు. అప్పుడే రాజకీయాల్లో అవినీతికి తావులేకుండా, వెనుదిరిగి చూసుకోవాల్సిన అవసరం లేకుండా స్వచ్ఛమైన ప్రజాసేవ చేయగలుగుతారని స్పష్టం చేశారు. వికసిత్ భారత్ 2047 లక్ష్య సాధనలో, ఈ అమృత కాలంలో యువతంతా క్రియాశీలక భాగస్వాములు కావాలని ఆకాంక్షిస్తూ ఆయన తన ప్రసంగాన్ని ముగించారు. రఘునందన్ రావు చేసిన ఈ స్ఫూర్తిదాయక ప్రసంగానికి సభికుల నుంచి విశేష స్పందన లభించగా, అనంతరం రాజమండ్రి ఎంపీ, బీజేపీ జాతీయ నాయకురాలు శ్రీమతి డి. పురందేశ్వరి ఆయనను ఘనంగా సత్కరించారు.

# టెక్నాలజీ యుగంలో మానవ మేధస్సే కీలకం



విజయవాడ పశ్చిమ శాసనసభ్యులు శ్రీ సుజనా చౌదరి యువతను ఉద్దేశించి, స్ఫూర్తిదాయకమైన ప్రసంగం చేశారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విలేజ్ ఇంటెలిజెన్స్ ప్రస్తుత తరం యువతకు మునుపటి తరాల కంటే అపారమైన జ్ఞానం, సమాచారం అందుబాటులో ఉన్నాయని ఆయన ప్రశంసించారు. అయితే, యంత్రాలు కేవలం సమాచారాన్ని మాత్రమే ఇవ్వగలవని, దానికి విజ్ఞతను జోడించుకోవాల్సింది యువతేనని స్పష్టం చేశారు. ప్రపంచ వ్యాప్తంగా కృత్రిమ మేధస్సు గురించి చర్చ జరుగుతున్న ప్రస్తుత తరుణంలో, భారతదేశ బలం మన 'గ్రామ మేధస్సు' 'మానవ మేధస్సు' అని ఆయన నొక్కి చెప్పారు. అత్యధిక యువ జనాభాఉన్న మన దేశం, ఈ మేధస్సును సరైన పద్ధతిలో ఉపయోగించుకుంటే ఏ దేశమూ మనకు సాటిరాదని అన్నారు. కుటుంబంలో సంపాదించిన ఆస్తులు తదుపరి తరాలకు బదిలీ అయినట్లుగానే, రాజకీయాల్లోనూ సరైన నాయకత్వ బదిలీ జరగాలని ఆయన ఆకాంక్షించారు. 'భారత్ మాతా కీ జై' అంటే కేవలం నినాదం కాదని, ఈ దేశాన్ని రక్షించుకునే బాధ్యతను యువత తీసుకోవడమని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ తక్షణమే ఎమ్మెల్యేలు, ఎంపీలు అయిపోవాలని కాకుండా, ముందుగా 40-45 ఏళ్ల వరకు తమ వృత్తిగత జీవితాల్లో స్థిరపడాలని సూచించారు. అయితే, ఓటర్లుగా మాత్రం సమాజంలో ఏం జరుగుతుందో గమనిస్తూ, కుల మతాలకు అతీతంగా సామర్థ్యం ఉన్న నాయకులను ఎన్నుకునే బాధ్యత యువతపై ఉందన్నారు. అధికారాన్ని అధిగమించి ఆలోచించేదే నిజమైన రాజకీయం అని పేర్కొన్నారు. ఉద్యోగాల కోసం నగరాలకు వలస వెళ్లి కాంక్రీట్ జంగిల్స్ లో బందీలు కావడం కంటే, స్థానికంగా ఆర్థిక నమూనాలను, వికేంద్రీకృత వ్యవస్థలను అభివృద్ధి చేయాలని సుజనా చౌదరి పిలుపునిచ్చారు. పాశ్చాత్య సంస్కృతులైన పబ్ కల్చర్, డ్రగ్స్, లివింగ్ ఇన్ రిలేషన్షిప్స్ కు దూరంగా ఉంటూ, కేవలం ఎక్కువ కాలం బ్రతకడం కంటే ఆరోగ్యంగా జీవించడంపై దృష్టి పెట్టాలని హితవు పలికారు.

## విలువల ప్రాధాన్యత డాక్టర్ కామినేని



సభలో ప్రసంగించిన రాష్ట్ర మాజీ ఆరోగ్య మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్, తన అనుభవాలను, విలువలను యువతతో పంచు కున్నారు. దేశ భవిష్యత్తు అయిన యువతను చూసేందుకు, రాబోయే భారతదేశం ఎలా ఉండబోతోందో తెలుసుకునేందుకే తాను ఈ సభకు వచ్చినట్లు తెలిపారు. యువతకు ఆయన రెండు ప్రధాన సూచనలు చేశారు. "మీరు చేసే పని ఏదైనా సరే, అది మీ అమ్మకు ధైర్యంగా చెప్పగలిగేదై ఉండాలి. అమ్మకు చెప్పుకోలేని పనిని ఎట్టి పరిస్థితుల్లోనూ చేయవద్దని' నైతికత గురించి వివరించారు. విలువల గురించి చెబుతూ ఏ రంగంలో ఉన్నప్పటికీ ఎల్లప్పుడూ విలువలతో కూడిన జీవితాన్ని గడపాలని, శాశ్వతం కాని ఈ జీవితంలో మంచి గుర్తింపు తెచ్చుకోవాలని సూచించారు.

## వికసిత్ గ్రామంతోనే వికసిత్ భారత్ సాధన - సునీల్ రెడ్డి,



కార్యక్రమ ప్రారంభోపన్యాసం చేసిన బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు శ్రీ సునీల్ రెడ్డి, ఈ సదస్సు ముఖ్య ఉద్దేశాన్ని వివరించారు. రాష్ట్ర నలుమూలల నుంచి విచ్చేసిన ప్రతినిధులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, దేశాభివృద్ధిలో యువత పాత్రను విశ్లేషించారు. శ్రీకాకుళం నుంచి కర్నూలు వరకు రాష్ట్రంలోని 25 నుంచి 35 సంవత్సరాల లోపు ఉన్న యువ న్యాయవాదులు, వైద్యులు, ఆర్గానిక్ రైతులు, చార్టర్డ్ అకౌంటెంట్లు, ఇంజనీరింగ్, మెడికల్ విద్యార్థులను ఒకే వేదికపైకి తీసుకురావడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశం. 2047 నాటికి భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 100 సంవత్సరాలు పూర్తవుతున్న నేపథ్యంలో, దేశాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలపాలని ప్రధాని నరేంద్ర మోదీ 'వికసిత్ భారత్' సంకల్పం తీసుకున్నారు. ఇది సాకారం కావాలంటే ఢిల్లీ కేంద్రంగా ఆలోచిస్తే సరిపోదు. వికసిత్ భారత్ కంటే ముందు వికసిత్ గ్రామాలు, వికసిత్ జిల్లాలు, వికసిత్ ఆంధ్రప్రదేశ్ తయారు కావాలని ఆయన పిలుపునిచ్చారు. యువత కేవలం చదువు, ఉద్యోగాలకే పరిమితం కాకుండా, వారి ఆలోచనలను ప్రభుత్వ విధానాలుగా మార్చేందుకు ఈ రెండు రోజుల సదస్సులో ఓపెన్ మైక్, ప్రశ్నోత్తరాల ద్వారా వేదిక కల్పిస్తున్నట్లు సునీల్ రెడ్డి స్పష్టం చేశారు.

# సంచార, విముక్త జాతుల అభ్యున్నతికి కేంద్రం కట్టుబడి ఉంది



## తిరుపతి సంచార, అర్ధ సంచార, విముక్త జాతుల దినోత్సవ' వేడుకల్లో మాధవ్ హామీ

సంచార, విముక్త జాతుల అభ్యున్నతికి కేంద్రం చిత్తశుద్ధితో పనిచేస్తుందని భాజపా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పీవీఎన్ మాధవ్ హామీ ఇచ్చారు. భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో జోన్ స్థాయిలో విజయవాడ, తిరుపతి, రాజమహేంద్రవరం,అనంతపురం, అనకాపల్లి నగరాల్లో సంచార, అర్ధ సంచార, విముక్త జాతుల దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా, పండుగ వాతావరణంలో నిర్వహించారు. తిరుపతి నగరంలో జరిగిన ప్రధాన సదస్సుకు భాజపా రాష్ట్ర అధ్యక్షులు శ్రీపీవీఎన్ మాధవ్, డీనో టిఫైడ్ ట్రైబ్స్ నేషనల్ బోర్డు సభ్యుడు ప్రవీణ్ గుగే ముఖ్య అతిథులుగా హాజరుకాగా, నక్కల, సుగాలి తదితర అనేక సంచార తెగలకు చెందిన వందలాది మంది ప్రతినిధులు పాల్గొని తమ సమస్య లను, ఆకాంక్షలను నాయకుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా శ్రీపీవీఎన్ మాధవ్ మాట్లాడుతూ, వలసరాజ్యాల బ్రిటిష్ పాలనలో సంచార జాతులపై దుర్మార్గంగా 'దొంగలజాతి' అని ముద్రవేసి తీవ్రమైన సామాజిక అవమానాలకు గురిచేశారని ఆవేదన వ్యక్తంచేశారు. అయితే, శతాబ్దాలుగా తమ జీవన విధానంద్వారా భారతీయ సంస్కృతిని, ప్రాచీన సంప్రదాయాలను, జానపద కళలను పల్లెపల్లె కూ సజీవంగా తీసుకువెళ్లిన ఈ వర్గాలే సనాతన ధర్మానికి నిజమైన వారసులని కొనియాడారు. దశాబ్దాలుగా ఆధార్ కార్డులు, కుల ధ్రువీకరణ పత్రాలు లేకపోవడం వల్ల సంచార జాతుల ప్రజలు విద్య, ఉపాధి, ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరమయ్యారని గుర్తుచేశారు. ఈ క్రమంలో భాజపా చేపట్టిన 'జనతావారధి' కార్యక్రమం ద్వారా సమస్య తీవ్రతను రాష్ట్ర ఎన్డీఏ ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లగా, ప్రభుత్వం సానుకూలంగా స్పందించి వారికి కుల ధ్రువీకరణ పత్రాలు అందజేసే చారిత్రాత్మక ప్రక్రియను ప్రారంభించిందని తెలిపారు. డీఎన్టీ నేషనల్ బోర్డు సభ్యుడు ప్రవీణ్ గుగే మాట్లాడుతూ, ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం సంచార, అర్ధ సంచార జాతుల సమగ్ర వికాసానికి, సామాజిక భద్రతకు, ఆర్థిక సాధికా రతకు విశేషమైన నిధులు కేటాయిస్తూ ప్రత్యేక పథకాలను అమలు చేస్తోందని వివరించారు.

### రాజమహేంద్రవరంలో

రాజమహేంద్రవరంలోనూ సంచార జాతుల విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని బీజేపీ





రాజమండ్రిలో

జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో 'స్ఫూర్తి' పేరుతో భారీ చైతన్య ర్యాలీ, సభ నిర్వహించారు. నగరంలోని కంబాల చెరువు నుండి చారిత్రాత్మక పుష్కర ఘాట్ వరకు సాగిన ఈ భారీ ర్యాలీలో ఎమ్మెల్సీ సోము వీర్రాజు, భాజపా జిల్లాఅధ్యక్షుడు పిక్కి నాగేంద్ర, మాజీ ఎమ్మెల్యే అయ్యాజీ వేమా, ఓబీసీ మోర్చా నాయకులు ముందంజలో నిలిచి సంచార తెగల హక్కుల కోసం నినాదాలు చేశారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో ఎమ్మెల్సీ శ్రీ సోము వీర్రాజు మాట్లాడుతూ, ఒకప్రాంతం నుండి మరొక ప్రాంతానికి నిరంతరం ప్రయాణిస్తూ దేశ జానపద వారసత్వాన్ని, సాంస్కృతిక వేళ్లను కాపాడుతున్న సంచార కళాకారులపాత్ర భారత చరిత్రలో ప్రధానమైందని ప్రశంసించారు. బ్రిటిష్ కాలంనాటి దురాచారాలు, సామాజిక బహిష్కరణల నుండి ఈ జాతులకు నిజమైన విముక్తి కల్పించి, వారి రాజ్యాంగబద్ధమైన హక్కు లను పరిరక్షించేందుకు కేంద్ర ఎన్డీయే ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని ఆయన స్పష్టంచేశారు. భాజపా జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర మాట్లాడుతూ, సంచార సమాజానికి రక్షణ కల్పించడంతో పాటు వారికి అవసరమైన కుల ధ్రువీకరణ పత్రాలు, నివాస స్థలాలు, సంక్షేమ పథకాలు నేరుగా అందేలా పార్టీ నిరంతరం పోరాటం



చేస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రొంగల గోపి శ్రీనివాస్, బి. దత్తు, కె. సతీష్, సత్యసాయిరామ్ తదితర నాయకులు పాల్గొని సంచార జాతుల హక్కుల సాధనకు ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా చేపడుతున్న జనాభా మదింపు, సామాజిక సమీకరణల నేపథ్యంలో, సంచార, అర్ధ సంచార, విముక్త జాతులు ఎదుర్కొంటున్న సవాళ్లను సమగ్రంగా సమీక్షించి పరిష్కరించడమే ఈ సదస్సుల ప్రధాన ధ్యేయమని నాయకులు ముక్తకంఠంతో వెల్లడించారు. తిరుపతి, రాజమండ్రి సభల్లో వ్యక్తమైన వివిధ తెగల క్షేత్రస్థాయి సమస్యలను, వర్గీకరణ లోపాలను క్రోడీకరించి రాబోయే రోజుల్లో కేంద్ర ప్రభుత్వంతో పాటు జాతీయ డీఎన్టీ బోర్డుకు సమగ్ర నివేదికను అందజేస్తామని నాయకులు ప్రకటించారు.

ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గీకరణలో స్పష్టత లేక అనేక కుటుంబాలు ప్రభుత్వ ప్రయోజనాలకు దూరమవుతున్నాయని, ఈ సాంకేతిక చిక్కులను తొలగించి ప్రతి కుటుంబానికి స్థిర నివాసాలు, ఉపాధి అవకాశాలు కల్పించేలా నూతన విధానాల రూపకల్పనకు ఒత్తిడి తెస్తామన్నారు. వందల సంవత్సరాల సామాజిక అన్యా యాలను రూపుమాపి, సంచార జాతులను స్వయంసమృద్ధి ఆర్థిక సాధికారత వైపు నడిపించడమే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాల్లో భాజపా జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ నాయుడు, రాష్ట్ర అధికార ప్రతినిధి జల్లి మధుసూదన్, నేషనల్ కౌన్సిల్ సభ్యుడు మునిసుబ్రహ్మణ్యం, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు పీకే గోపి ఆచారి, డీఎన్టీ రాష్ట్ర కన్వీనర్ అరబోలు చంద్రశేఖర్, ఓబీసీ మోర్చా కోశాధికారి రామదాసు, దాసరి కార్పొరేషన్ డైరెక్టర్ కొండేటి ప్రేమ్‌కుమార్ తదితరులు విశేషంగా పాల్గొని సంచార జాతులకు భాజపా ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పునరుద్ఘాటించారు.

# డీనోటిఫైడ్ జాతులకు సామాజిక న్యాయం, ఆర్థిక సాధికారత అందించడమే

# భాజపా లక్ష్యం - ఎంపీ పాకా సత్యనారాయణ



భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి ఎనిమిది దశాబ్దాలు పూర్తి కావస్తున్న తరుణంలోనూ, దేశ సాంస్కృతిక ఉనికికి మూలస్తంభాలుగా నిలిచిన సంచార, అర్ధ సంచార, విముక్త జాతులకు స్వాతంత్ర్య ఫలాలు, రాజ్యాంగబద్ధమైన హక్కులు పూర్తిస్థాయిలో అందకపోవడం అత్యంత విచారకరమైన చారిత్రక విషాదమని రాజ్యసభ సభ్యులు, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీ పాకా వెంకట సత్యనారాయణ స్పష్టంచేశారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో అత్యంత ఘనంగా నిర్వహించిన 'సంచార, అర్ధ సంచార జాతుల విమోచన దినోత్సవం' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్వాతంత్ర్యానంతరం అధికా రంలోకి వచ్చిన గత పాలకులు దళితులు (షెడ్యూల్డ్ కులాలు), గిరిజనులు (షెడ్యూల్డ్ తెగలు), వెనుకబడిన తరగతులు (బీసీలు) మైనారిటీల అభ్యున్నతికోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేసినప్పటికీ, సంచార జాతుల విషయానికి వచ్చేసరికి సరైన మదింపు, సమగ్ర జనాభా సేకరణ చేపట్టడంలో తీవ్ర నిర్లక్ష్యం వహించారని ధ్వజమెత్తారు. జనాభా దామాషా ప్రకారం వారిని గుర్తించడంలోనూ, వారు ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల్లో ఏ కేటగిరీకి చెందుతారనే దాని పై స్పష్టమైన వర్గీకరణ లేకపోవడం వల్లనే నేటికీ లక్షలాది కుటుంబాలు ప్రభుత్వ ఫలాలకు, సంక్షేమ పథకాలకు పూర్తిగా దూరమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు ఆధునిక సమాజం అన్ని రంగాల్లోనూ ప్రగతిపథంలో దూసుకుపోతుంటే, మరోవైపు ఈ విముక్త జాతులు కనీస నివాస సౌకర్యాలు, స్థిరమైన జీవనాధారం లేక అట్టడుగున మగ్గిపోతూ అస్తిత్వ పోరాటం సాగించడం తీవ్రమైన సామాజిక అసమానతకు నిదర్శనమని విమర్శించారు. రాబోయే జనాభా మదింపు కుల గణన నేపథ్యంలో ఈ వర్గాల వాస్తవ సంఖ్యను గుర్తించి, వారికి స్థిర నివాసాలు, మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని ఆయన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు.

భారతదేశ అద్భుతమైన సనాతన సంస్కృతి, సాంప్రదాయాల పరిరక్షణలో సంచార, అర్ధ సంచార జాతులు పోషించిన పాత్ర ఎనలేనిదని, దేశ సాంస్కృతిక వేళ్లను వీరి నుంచి వేరుచేసి చూడలేమని శ్రీ పాకా వెంకట సత్యనారాయణ ఉద్ఘాటించారు. చరిత్ర పుటలను పరిశీలిస్తే, యుగయుగాలుగా మన దేశంపై ఎందరో పరాయి పాలకులు, విదేశీ దండయాత్రలు జరిగినప్పటికీ భారతదేశం తన ఉనికిని, జీవకళను కోల్పోకుండా నిలబడగలిగిందంటే దానికి ప్రధాన కారణం ఈ సంచార తెగలేనని కొనియాడారు. తమ సంచార జీవన విధానం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో భారతీయ సంస్కృతిని, కళలను, సంప్రదాయాలను పల్లెపల్లెకూ సజీవంగా తీసుకువెళ్లిన ఘనత వీరికే దక్కుతుందన్నారు. అయితే, ఈ జాతుల సామాజిక ప్రాముఖ్యతను పసిగట్టిన వలసవాద బ్రిటిష్ పాలకులు, భారతీయ మూలాలను దెబ్బతీయాలనే దుర్మార్గపు కుట్రతో శతాబ్దాల క్రితమే అమానుషమైన విధానాలను ప్రవేశపెట్టారని మండిపడ్డారు. సుమారు 18వ శతాబ్దంలో బ్రిటిష్ ప్రభుత్వం



తీసుకొచ్చిన క్రూరమైన చట్టాలద్వారా ఈ జాతులపై 'పుట్టుకతోటే నేరస్థులు' (బోర్న్ క్రిమినల్స్) అనే భయంకరమైన ముద్ర వేసి, అకారణంగా నేర చరిత్రను ఆపాదించారని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజం నుంచి వీరిని పూర్తిగా బహిష్కరించి, ఆ దుర్భర పరిస్థితులను ఆసరాగా చేసుకుని విదేశీ మిషనరీల ద్వారా భారీగా మతమార్పిడులకు పాల్పడ్డారని విమర్శించారు. తద్వారా భారతదేశంపై సాంస్కృతికపరమైన దండయాత్ర చేసి మన దేశ ఆత్మను దెబ్బతీయాలని చూశారని, బ్రిటిష్ కాలం నాటి ఆ అమానుష చట్టాలు, సామాజిక నిందల వల్ల ఈ తెగలు శతాబ్దాల తరబడి దారుణమైన వేధింపులకు గురై తమ ఉనికిని కోల్పోయాయని వివరించారు.




వందల సంవత్సరాల పాటు ఈ జాతులు అనుభవించిన సామాజిక బహిష్కరణ, చారిత్రక అన్యాయాలను తుడిచిపెట్టేందుకు గత పదేళ్లలో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్రమోదీ నాయకత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం విప్లవాత్మక కృషి చేస్తోందని పాకా సత్యనారాయణ హర్షం వ్యక్తం చేశారు. స్వాతంత్ర్యం వచ్చిన ఇన్ని దశాబ్దాల తర్వాత, ఈ సంచార అర్ధ సంచార (విముక్త) జాతుల దుస్థితిని ప్రత్యేకంగా గుర్తించిన మోదీ ప్రభుత్వం, వారి సాధికారత కోసం జాతీయ స్థాయిలో ప్రత్యేక బోర్డులు, కమిషన్లను ఏర్పాటుచేసి నిధులను కేటాయిస్తోందని తెలిపారు. విద్య, వైద్యం, నైపుణ్యాభివృద్ధి ఉపాధి అవకాశాలను మెరుగుపరచడం ద్వారా వారికి సమాజంలో గౌరవప్రదమైన పునరావాసం కల్పించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వ విధానాలు సాగుతున్నాయని స్పష్టంచేశారు. బ్రిటిష్ పాలకులు వేసిన 'నేరస్థులు' అనే చారిత్రక మచ్చను తుడిచేసి, వారి సంప్రదాయ వృత్తులకు ఆర్థిక సహకారం అందిస్తూ, వారిని స్వయంసమృద్ధి వైపు నడిపించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. బాధ్యతాయుతమైన రాజకీయ పక్షంగా భారతీయ జనతా పార్టీ ఈ జాతుల వాస్తవ పరిస్థితియోంను వెలికితీసేందుకు ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ సహా నాలుగైదు కీలక ప్రాంతాల్లో 'విమోచన దినోత్సవ' సదస్సులను విజయవంతంగా నిర్వహిం చిందని చెప్పారు. విజయవాడ సదస్సులో ప్రజా సంఘాలు, నిపుణులతో చర్చించిన కీలక అంశాలను క్రోడీకరించి త్వరలోనే కేంద్ర ప్రభుత్వానికి సమగ్ర నివేదికను అందజేస్తామని వెల్లడించారు. సంచార, విముక్త జాతుల హక్కుల పరిరక్షణ, ఆర్థిక సాధికారత, సామాజిక న్యాయం కోసం నూతన సమగ్ర విధానాల రూపకల్పన దిశగా భాజపా నిరంతరం కృషి చేస్తుందని ఈ సందర్భంగా సత్యనారాయణ పునరుద్ఘాటించారు. కార్యక్రమంలో భాజపా సంఘటనా ప్రధాన కార్యదర్శి మధుకర్ జీ, జిల్లా భాజపా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, మోర్చా ఉపాధ క్షుడు బలివాడ శివకుమార్ పట్నాయక్, భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు బిట్ర శివనారాయణ, భాజపా రాష్ట్ర మీడియా ఇన్చార్జి కిలారి దిలీప్, భాజపా రాష్ట్ర కార్యాలయం ఇన్చార్జి ఉప్పలపాటి శ్రీనివాసరాజు, చోరగండి శివలలిత, లాక వెంకటరావు యాదవ్, తుమ్మిలి రామకృష్ణ, హను మంతరావు, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.





## మహనీయుల త్యాగాలకు, కార్యకర్తల శ్రమకు ప్రతీక

# భాజపా జెండా



రైతాంగానికి ఊతమిచ్చే పిఎమ్ కిసాన్ సమ్మాన్ నిధి, ఫసల్ బీమా, ఈ-నామ్ పథకాలతో పాటు, సమాజంలోని అన్ని వర్గాల అభివృద్ధి ద్వారా భారతదేశాన్ని ప్రపంచంలోనే 'విశ్వగురువు'గా నిలబెట్టే దిశగా కేంద్ర ప్రభుత్వం అడుగులు వేస్తోందని పురందేశ్వరి పునరుద్ఘాటించారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి, ప్రత్యేకించి రాజమహేంద్రవరం సమగ్ర పురోగతికి కేంద్ర ప్రభుత్వం అపారమైన నిధులు, సహాయసహకారాలు అందిస్తోందని పురందేశ్వరి వివరించారు. రాష్ట్ర రాజధాని నిర్మాణానికి ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ నుండి రూ. 1,400 కోట్లు, హడ్కో ద్వారా రూ. 11,000 కోట్ల నిధుల లభ్యతతో పాటు, రాష్ట్ర జీవధార అయిన పోలవరం ప్రాజెక్టుకు

## రాజమహేంద్రవరంలో "మన ఊరు - మన జెండా" కార్యక్రమం

భారతీయ జనతా పార్టీ పతాకం దేశసేవే పరమావధిగా అంకితమైన మహనీయుల త్యాగాలకు, కార్యకర్తల శ్రమకు సజీవ సాక్ష్యమని పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి పేర్కొన్నారు. తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరం లో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన "మన ఊరు - మన జెండా" కార్యక్రమం గోదావరితీరాన పుష్కరాల పండగ వాతావరణాన్ని తలపించింది. భాజపా జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర నాయకత్వంలో రాజమండ్రిలోని ప్రతి వాడవాడనా వందలాది పార్టీ జెండాలను ఎగురవేసి అత్యంత కోలాహలంగా ఈ వేడుకను జరిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న భారతీయ జనతా పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు, పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి ప్రసంగిస్తూ, ఇక్కడ ఆవిష్కరించుకున్న పార్టీ జెండాకు ఎంతో చరిత్ర ఉందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని 12 ఏళ్ల పాలనలో ప్రతి కుటుంబానికీ సమగ్ర భద్రత కల్పించే సంక్షేమ పథకాలను అందించామని తెలిపారు. పొగచూరుతున్న పొయ్యిల నుండి



100 భాజపా జెండాల ఆవిష్కరణ

మహిళల ఆరోగ్యాన్ని పరిరక్షించే 'ఉజ్వల', ఆత్మగౌరవాన్ని పెంపొందించే మరుగుదొడ్ల నిర్మాణం, ఆపద కాలంలో ఆదుకునే 'జీవన్ జ్యోతి', 'జీవన్ సురక్ష' బీమా పథకాలు పేదల జీవితాల్లో భరోసా నింపాయన్నారు. గర్భిణుల సంరక్షణకు 'మాతృత్వ వందన', పసిబిడ్డలను ప్రాణాంతక వ్యాధుల నుండి కాపాడే 'ఇంద్రధనుష్' వ్యాక్సినేషన్ ద్వారా ఆరోగ్య భద్రత చేకూరిందని వివరించారు. యువత కేవలం ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు 'ముద్రా', 'స్వనిధి', నైపుణ్యాభివృద్ధి పథకాలు దోహదపడుతున్నాయని, మహిళలకు 'లఖ్ పతి దీదీ', 'డ్రోన్ దీదీ' ద్వారా ఆర్థిక సాధికారత కల్పిస్తున్నామని స్పష్టం చేశారు. అలాగే

సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని పేర్కొన్నారు. రాజమహేంద్రవరాన్ని ఆధునిక నగరంగా తీర్చిదిద్దేందుకు 'అమృత్ 2.0' పథకాన్ని వర్తింపజేయడమే కాకుండా, రూ. 274 కోట్లతో రైల్వే స్టేషన్ ఆధునీకరణ, రూ. 23 కోట్ల కేంద్ర వాటాతో మల్టీ పర్పస్ స్టేడియం నిర్మాణం, దివాన్ చెరువు హైవే విస్తరణ పనులు వేగవంతం చేశామన్నారు. తన ప్రత్యేక విజ్ఞప్తి మేరకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ గారు బుట్టాయగూడెం నుండి పోలవరం వరకు రూ. 840 కోట్లతో రహదారి నిర్మాణానికి ఆమోదం తెలిపారని వెల్లడించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కేంద్రం, రాష్ట్రంతో పాటు స్థానిక సంస్థల్లోనూ కూటమి అధికారంలోకి వస్తే 'ట్రిపుల్ ఇంజిన్ సర్కార్'గా రాజమహేంద్రవరాన్ని మరింత వేగంగా అభివృద్ధి చేసుకోవచ్చని పిలుపునిచ్చారు. నవభారత నిర్మాణంలో భాజపా కార్యకర్తలు పునరంకితం కావాలని కోరుతూ కూటమి అభ్యర్థులను ఆశీర్వదించాలని ప్రజలను ఆమె అభ్యర్థించారు.

# దేశ సంస్కృతి, ధర్మం, త్యాగాల కలబోత భాజపా : మాధవ్

భాజపా అంటే కేవలం ఒక రాజకీయ పక్షం మాత్ర మే కాదని, దేశ సంస్కృతి, ధర్మం, త్యాగాల కలబో త అని భాజపా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పి.వి.ఎన్. మాధవ్ స్పష్టం చేశారు. ఈ కార్య క్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన శ్రీ మాధవ్ మాట్లాడుతూ, రాజ మండ్రిలో రూపుదిద్దుకున్న ఈ చైతన్యం కేవలం ఒక నగరానికే పరిమితం కాదని, గోదావరి జిల్లాల వ్యాప్తంగా ఉన్న పార్టీ శ్రేణుల్లో వినూత్న ఉత్సాహాన్ని నింపిందని పేర్కొన్నారు. “మన ఊరు – మన జెం డా” స్ఫూర్తితో ఆంధ్రప్రదేశ్‌లోని ప్రతి గ్రామం లోనూ, ప్రతి ఇంట్లోనూ భారతీయ జనతా పార్టీ జెండాను రెపరెపలాడిస్తామని కార్యకర్తలందరూ శపథం చేశారని ఆయన వెల్లడించారు. బిజేపి అంటే కేవలం ఒక రాజకీయపక్షం మాత్రమే కాద ని, దేశ సంస్కృతి, ధర్మం, త్యాగాల కలబోత అని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రాజమహేంద్ర వరం మాజీ డిప్యూటీ మేయర్ బాక్స్ ప్రసాద్ తన అనుచరులతో కలిసి భాజపాలో చేరగా భాజపా రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్.మాధవ్ ఆయనను సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో భాజపా, తెలుగుదేశం, జనసేన కూటమి ఘనవిజ యం సాధించేలా ప్రతి కార్యకర్త అంకితభావంతో శ్రమించాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలసి చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లా లని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సోము వీర్రాజు, రాష్ట్ర ఉ పాధ్యక్షురాలు నిర్మలా కిషోర్, సీనియర్ నాయకు





**100 భాజపా జెండాల ఆవిష్కరణ**

రాలు శరణాల మాలతీరాణి తదితర నాయకులు, వేలాది మంది కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

భారతీయ జనతా పార్టీ సుదీర్ఘమైన, గర్వించదగి న రాజకీయ, జాతీయ చరిత్రను కలిగి ఉందని పి.వి.ఎన్. మాధవ్ ఈ సందర్భంగా ఉద్ఘాటించా రు. స్వతంత్ర భారతదేశంలో దేశసమగ్రత, రక్ష ణే ధ్యేయంగా ఏర్పడి 75 వసంతాల పరంపరను పూర్తిచేసుకున్న ఏకైక జాతీయపార్టీ భాజపా అని ఆయన స్పష్టం చేశారు. “దేశం మొదలు, పార్టీ తర్వాత, వ్యక్తిగతం చివర” అనే ప్రాథమిక సిద్ధాంతంతో పనిచేసే తమ పార్టీ కోసం డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ, పండిత్ దీన్‌దయాళ్ ఉపా ధ్యాయ వంటి మహనీయులు తమ ప్రాణాలను బలిదానం చేశారని గుర్తుచేశారు. స్వతంత్రం వచ్చిన తర్వాత పోర్చుగీసు పాలనలోనే ఉండిపో యిన గోవా విముక్తి కోసం భారతీయ జనసంఘ్ చేపట్టిన ‘చలో గోవా’ ఉద్యమంలో 17 మంది కార్యకర్తలు పోర్చుగీస్ సైన్యం తూటాలకు బల య్యారని, ఆ చారిత్రక పోరాటం వల్లే 1961లో గోవాకు స్వాతంత్ర్యం సిద్ధించిందని తెలిపారు. అలాగే కాశ్మీర్ కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించే 370వ అధికరణ రద్దుకోసం దశాబ్దాలుగా సాగి న పోరాటం, శ్యాంప్రసాద్ ముఖర్జీ ఆత్మబలి దానాల ఫలితంగానే, 2019 ఆగస్టు 5, 6 తేదీల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయక త్వంలో కాశ్మీర్ పూర్తిస్థాయిలో భారతదేశంలో విలీనమైందని వివరించారు. పార్టీ జెండాలోని కాషాయ రంగు దేశ రక్షణ, త్యాగం, భారతీయ పరంపరకు ప్రతీక అయితే, ఆకుపచ్చ రంగు సమృద్ధికి, వికసిత భారత్ లక్ష్యానికి సంకేతమని అన్నారు. కమలం పువ్వు గుర్తు భారతీయ ఆత్మ కు, పవిత్రతకు ప్రతీక అని, రాజకీయాల్లోని మలినాలను ఛేదించుకుని పవిత్రమైన వికాసాన్ని అందించే శక్తి కమలానికి ఉందని, అందులోని





100 భాజపా జెండాల ఆవిష్కరణ

ఎనిమిది రేకులు అష్టైశ్వర్యాలకు చిహ్నాలని ఆయన విశదీకరించారు.

సమకాలీన ప్రపంచ ఆర్థిక సవాళ్లమధ్య ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో భారతదేశం సాధిస్తున్న ఆర్థిక, సామాజిక పురోగతిని శ్రీమాధవ్ గణాంకాలతో వివరించారు. ప్రపంచవ్యాప్తంగా అగ్రరాజ్యాలు ఆర్థికమాంద్యం, యుద్ధ మేఘాలతో సతమతమవుతూ అమెరికా 2.8 శాతం, చైనా 4.1 శాతం వృద్ధి రేటుకు పరిమితమైతే, భారతదేశం ఏకంగా 7.8 శాతం వృద్ధి రేటును నమోదు చేసి ప్రపంచానికే దిశానిర్దేశం చేస్తోందని కొనియాడారు. పొరుగున ఉన్న పాకిస్థాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, నేపాల్ వంటి దేశాల్లో నిత్యావసరాలు, పెట్రోల్, డీజిల్ ధరలు ఆకాశాన్నంటి ప్రజలు అల్లకల్లోలమవుతుంటే, భారత్ లో ధరలను అదుపులో ఉంచి ప్రజలపై భారం పడకుండా మోదీ ప్రభుత్వం అత్యంత సమర్థవంతంగా పాలన అందిస్తోందన్నారు. విశాఖపట్నం, పశ్చిమ తీరాల్లో కొండలను తొలిచి భూగర్భంలో వ్యూహాత్మక చమురు నిల్వలను ఏర్పాటు చేయడం వల్లే అంతర్జాతీయ చమురు సంక్షోభాన్ని భారత్ లబ్ధితో అధిగమించగలిగిందని తెలిపారు. జన్‌ధన్, ఆధార్, మొబైల్ త్రిమూర్తుల అనుసంధానంతో ప్రపంచంలోనే అతిపెద్ద డిజిటల్ ఆర్థిక వ్యవస్థగా భారత్ రూపాంతరం చెందిందని, వీధి వ్యాపారుల నుండి సామాన్యుల వరకు యూపీఐ డిజిటల్ చెల్లింపులు జరపడం మోదీ సాధించిన విప్లవాత్మక మార్పు అని స్పష్టం చేశారు. జీఎస్‌టీ ద్వారా ఒకే దేశం-ఒకే పన్ను విధానాన్ని అమలు చేసి, ఒక్క త్రైమాసికంలోనే రూ. 25 లక్షల కోట్ల పన్ను వసూళ్లతో రికార్డు సృష్టించారని చెప్పారు. రాజ్యాంగబద్ధమైన పదవుల్లో 25 ఏళ్ల సుదీర్ఘ అనుభవంలో ఒక్కరోజు కూడా సెలవు తీసుకోకుండా 'ప్రధాన సేవకుడి'గా మోదీ అహర్నిశలూ శ్రమిస్తున్నారని ప్రశంసించారు.

కేంద్రంలోని మోదీ ప్రభుత్వం, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం కలసి "డబుల్ ఇంజన్" వేగంతో ఆంధ్రప్రదేశ్ ను, ముఖ్యంగా గోదావరి జిల్లాలను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నాయని శ్రీమాధవ్ స్పష్టం చేశారు. రాబోయే గోదావరి పుష్కరాలను పురస్కరించుకుని రాజమహేంద్రవరం నగర అభివృద్ధికి ప్రసాద్ పథకం కింద రూ. 100 కోట్లు కేటాయించామని, స్వదేశీ దర్శన్, అదనపు గ్రాంట్ల ద్వారా మరిన్ని నిధులు అందిస్తున్నామని తెలిపారు. అంతేగాక స్మార్ట్ సిటీ, అమృత్ 1, అమృత్ 2 నిధులతో నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఎల్ఈడీ వీధిదీపాలు, పార్కులు, రూ. 200 కోట్లతో తాగునీటి పథకాలు రూపుదిద్దుకున్నాయని వివరించారు. రాష్ట్రానికి ప్రాణప్రదమైన పోలవరం బహుళార్థసాధక ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా గుర్తించి పూర్తిస్థాయి నిధులు అందిస్తున్నది కేంద్ర ప్రభుత్వమేనని, 2027 నాటికి గ్రావిటీ ద్వారా రాష్ట్రమంతటికీ గోదావరి జలాలను అందించేలా పనులు శరవేగంగా జరుగుతున్నాయనిచెప్పారు. భాజపా ఎగురవేసిన ప్రతీ జెండా స్తంభానికి క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేశామని, దానిని స్కాన్ చేస్తే నగరంలో నిర్మించిన పిఎం ఆవాస్ యోజన ఇళ్లు, జల జీవన్ మిషన్ కనెక్షన్లు, ఉచిత విద్యుత్ అందించే పిఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన వివరాలన్నీ ప్రత్యక్షంగా తెలుసుకోవచ్చని చెప్పారు. 2047 నాటికి 'వికసిత భారత్' సాధించడమే లక్ష్యంగా 'సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్, సబ్‌కా ప్రయాస్' నినాదంతో చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, నరేంద్ర మోదీల నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ మునుపెన్నడూ లేని రీతిలో ముందంజ వేస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.



బాక్స్ ప్రసాద్‌ను పార్టీలోకి ఆహ్వానిస్తోన్న శ్రీ మాధవ్, సోమువీర్రాజు

## భాజపా అభివృద్ధికి చిరునామా :

## నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్యే

సాంస్కృతిక రాజధాని రాజమహేంద్రవరంలో శాసనమండలి సభ్యులు శ్రీ సోము వీర్రాజు గారి రూపకల్పన, నాయకత్వంలో ఒకే రోజు 100 జెండాలను ఆవిష్కరించి 'మన ఊరు – మన జెండా' కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో అత్యంత వైభవంగా నిర్వహించడం పట్ల ఎమ్మెల్యే శ్రీ నల్లమిల్లి రామకృష్ణా రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. భాజపా జాతీయ ఉపాధ్యక్షురాలు, ఎంపీ శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి, ముఖ్య అతిథి శ్రీ పి.వి.ఎన్. మాధవ్, జిల్లా అధ్యక్షుడు పిక్కీ నాగేంద్ర, నాయకులు బొమ్మల దత్తు, సాలగ్రామ లక్ష్మీ ప్రసన్న, మట్టా ప్రసాద్‌ల సమక్షంలో జరిగిన ఈ వేడుకలో 1995 నుండి సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగి, కార్మిక లోకానికి అండగా నిలిచిన మాజీ డిప్యూటీ మేయర్ బాక్స్ ప్రసాద్ భాజపాలో చేరడాన్ని ఆయన సాదరంగా ఆహ్వానించారు. వరుసగా మూడోసారి ప్రధానిగా ఎన్నికవ్వడమే కాకుండా, 25 ఏళ్ల సుదీర్ఘ ప్రజా పాలనా ప్రస్థానంతో భారతదేశ సమగ్రతను, సార్వభౌమాధికారాన్ని పరిరక్షిస్తూ దేశాన్ని 'విశ్వగురు' స్థానం వైపు నడిపిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ పరిపాలనా దక్షతను కొనియాడారు. ఆర్థిక, రక్షణ, సాంకేతిక, వైదేశిక రంగాలలో సాధిస్తున్న విజయాభ్యాసాలను ప్రతి కార్యకర్తా క్షేత్రస్థాయికి తీసుకెళ్లాలని సూచించారు. సెప్టెంబర్ 17 నుంచి నెల రోజుల పాటు నిర్వహించనున్న 'సేవా సంకల్ప్ అభియాన్' ద్వారా కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించి అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు చేకూరేలా చూడాలని కోరారు. ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ల నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ సర్వతోముఖాభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు. స్వతంత్ర భారత దేశ చరిత్రలో ఏ కేంద్ర ప్రభుత్వమూ చేయని రీతిలో మోదీ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు భారీగా నిధులు సమకూరుస్తోందని, తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్న రాష్ట్ర వ్యవస్థకు కేంద్ర సహకారంతో ఊపిరిపోస్తున్నామని పేర్కొన్నారు. అమరావతి రాజధాని నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు, జాతీయ రహదారుల విస్తరణ, 'అమృత్ భారత్' కింద రైల్వే స్టేషన్ల నవీకరణ వంటి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ, క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి ప్రతి నాయకుడు, కార్యకర్తా పునరంకితం కావాలని నల్లమిల్లి రామకృష్ణా రెడ్డి పిలుపునిచ్చారు.



100 భాజపా జెండాల ఆవిష్కరణ

## రాజమండ్రికి శుభ పరిణామాలు :

## సోమువీర్రాజు, ఎమ్మెల్సీ

రాజమహేంద్రవరం రాజకీయాల్లో శుభ పరిణామాలు చోటుచేసుకుంటున్నాయని, ప్రజా సేవకే తను మొదటి ప్రాధాన్యత ఇస్తానని స్పష్టం చేసిన మాజీ డిప్యూటీ మేయర్ బాక్స్ ప్రసాద్ భాజపాలో చేరడం ఎంతో సంతోషదాయకమని భారతీయ జనతా పార్టీ పూర్వ అధ్యక్షులు, శాసనమండలి సభ్యులు శ్రీ సోము వీర్రాజు పేర్కొన్నారు. ప్రజాసేవే పరమావధిగా భావించే భారతీయ జనతా పార్టీ, సమాజహితం కోసం పనిచేసే ప్రతి కార్యకర్తకు, నాయకుడికి అత్యంత సరైన వేదికని, తాను కూడా గత 48 సంవత్సరాలుగా ఇదేనిబద్ధత, భావనతో పార్టీలో నిరంతరం సేవలందిస్తున్నానని ఈ సందర్భంగా తెలిపారు. అర్ధరాత్రి 12 గంటలకు ఫోన్ చేసినా తక్షణమే స్పందిస్తూ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండే బాక్స్ ప్రసాద్ వంటి ప్రజాదరణ, సేవా దృక్పథం కలిగిన నాయకుడు పార్టీలోకి రావడాన్ని స్థానిక ప్రజలు సైతం విశేషంగా స్వాగతించారని చెప్పారు. ఆయన సుదీర్ఘ రాజకీయ అను





తెలియజేశారు. కార్యక్రమాన్ని భాజపా తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర నిర్వహించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జోనల్ ఇంచార్జ్ సాలిగ్రామ లక్ష్మీ ప్రసన్న, మన జెండా సంబంధించిన రాష్ట్ర ఇంచార్జ్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ మట్టా ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి బొమ్ముల, ఓబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు రొంగలి గోపి, ఇంచార్జ్ బుద్దా లక్ష్మీ నారాయణ, నరసాపూర్ వెస్ట్ గోదావరి జిల్లా ఇంచార్జ్ రేలంగి శ్రీదేవి , ఏపి ఏపిఆర్ చౌదరి, ఆకుల శ్రీధర్, ఏలూరు జిల్లా అధ్యక్షులు విక్రమ కిషోర్, కోనసీమ జిల్లా అధ్యక్షులు అడబాల



సత్యనారాయణ, కృష్ణా జిల్లా అధ్యక్షులు తాతినేని శ్రీరామ్, కార్యవర్గ సభ్యులు శ్రీ నరసపిల్లి హారిక్, కొరగంటి సతీష్ , పిల్లమల్లి మురళీకృష్ణ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ కంబాల శ్రీనివాస్, నల్లా పవన్ కుమార్, పద్మజ, అడబాల రామకృష్ణ, పరిమి రాధా , కోడూరు లక్ష్మీనారాయణ, బాల సుబ్రహ్మణ్యం సింగ్, రామ్మోహన్‌రావు గారికి, దువ్వాడ రామకృష్ణ, ఓబిసి మోర్చా సాయి గారికి ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు కుమార్ యాదవ్, మహిళా మోర్చా అధ్యక్షురాలు శ్రీవిద్య, మా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నిర్మలా కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

భవం, నాయకత్వ పటిమతో భాజపా మరింత బలపడుతుందని, ఆయన ప్రతిపాదించిన ప్రజా సంక్షేమ, సేవా కార్యక్రమాలన్నింటికీ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని స్పష్టం చేశారు. ప్రస్తుతం రాజమండ్రిలో అనేకమంది కార్యకర్తలు, నాయకులు భాజపా అభివృద్ధి సిద్ధాంతాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని, స్థానిక సంస్థలతో పాటు అనేక ప్రధాన పదవుల్లో పోటీ చేసేందుకు ఆసక్తి చూపుతుండడం భాజపా బలానికి నిదర్శనమని వెల్లడించారు. గతంలో 1998 ఎన్నికల్లో ఎలాంటి పొత్తులు లేకుండానే గిరిజాల వెంకటస్వామి నాయుడు కేవలం రూ.27 లక్షల అత్యల్ప వ్యయంతో రాజమండ్రి ఎంపీగా విజయం సాధించిన చారిత్రాత్మక ధైర్యం, ప్రజాదరణ భాజపాకు ఉందన్నారు. ప్రస్తుతం తెలుగుదేశం, జనసేన పార్టీలతో కూడిన శక్తివంతమైన కూటమిగా ముందుకు సాగుతూ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు రాజమండ్రి నాయకులు, కార్యకర్తలు అంకితభావంతో కష్టపడి పనిచేస్తుండడం అభినందనీయమని కొనియాడారు. రాజమండ్రిలో చేపట్టిన 'మన ఊరు – మన జెండా' వినూత్న కార్యక్రమాన్ని అత్యంత శ్రమకోర్చి, సమన్వయంతో ప్రణాళికాబద్ధంగా రూపకల్పన చేసి విజయవంతం చేసిన ప్రతి ఒక్క నాయకుడికి, కార్యకర్తలకు సోము వీర్రాజు హృదయపూర్వక ధన్యవాదాలు



# భాజపా జాతీయ నూతన కార్యవర్గం




భారతీయ జనతా పార్టీ నూతన జాతీయ కార్యవర్గాన్ని ప్రకటించింది. 13 మంది జాతీయ ఉపాధ్యక్షులు, ఎనిమిది మంది జాతీయ ప్రధాన కార్యదర్శులు, మోర్చాల అధ్యక్షులు, కార్యదర్శుల పాటు వివిధ కీలక పదవులకు ఎంపికైన వారి జాబితాలను విడుదల చేసింది.

**భాజపా జాతీయ ఉపాధ్యక్షులు**

కేంద్ర మాజీ మంత్రి, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి (ఆంధ్రప్రదేశ్), మాజీ సీఎం వసుంధర రాజే సింధియా(రాజస్థాన్)తో పాటు తీరథ్ సింగ్ రావత్ (ఉత్తరాఖండ్), రామ్ మాధవ్ (ఢిల్లీ), బైజయంత్ జయ్ పాండా (ఒడిశా), రేఖా వర్మ, వర్షాబెన్ నరేంద్రభాయ్ దోషీ (గుజరాత్), డాక్టర్ భారతీ ప్రవీణ్ పవార్ (మహారాష్ట్ర), సర్దార్ మన్‌ప్రీత్ సింగ్‌బాదల్ (పంజాబ్), లాల్ సింగ్ ఆర్య (మధ్యప్రదేశ్), ప్రొఫెసర్ ఎం.నాగరాజు (కర్ణాటక), ప్రొఫెసర్ తారిఖ్ మన్సూర్ (ఉత్తర్‌ప్రదేశ్), డాక్టర్ మధుచంద్ర కర్ (పశ్చిమబెంగాల్) నియమితులయ్యారు.

**జాతీయ ప్రధాన కార్యదర్శులు**

వినోద్ తావ్డే (మహారాష్ట్ర), సునీల్ బన్సాల్ (ఢిల్లీ), బిప్లవ్ కుమార్ దేబ్ (త్రిపుర), స్మృతి ఇరానీ (ఉత్తర్‌ప్రదేశ్), డా.సతీష్ పూనియా (రాజస్థాన్), గజేంద్ర పటేల్ (మధ్యప్రదేశ్), హరీష్ ద్వివేది (ఉత్తర్‌ప్రదేశ్), సంజయ్ భాటియా (హర్యానా) నియమితులయ్యారు.

**పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి (సంస్థాగత): బీఎల్ సంతోష్ (ఢిల్లీ), జాతీయ సంయుక్త ప్రధాన కార్యదర్శులు : శివప్రకాశ్ (ముంబై), సౌదాన్ సింగ్ (చండీగఢ్)**

**జాతీయ కార్యదర్శులు**

కవిత పటీదార్ (మధ్యప్రదేశ్), సురేంద్రన్ (కేరళం), డా.భోలా సింగ్ (ఉత్తర్‌ప్రదేశ్), డా ప్రదీప్ వర్మ (జార్ఖండ్), జగదీశ్ ఈశ్వర్‌భాయ్ పటేల్ (గుజరాత్), డా సందీప్ పాఠక్ (ఢిల్లీ), ఫాంగ్నాన్ కోన్యాక్ (నాగాలాండ్), సంగీత యాదవ్ (ఉత్తర్‌ప్రదేశ్), అనిల్ ఆంటోనీ (కేరళం), డా ఎం.వెంకటేశన్ (తమిళనాడు), మనోజ్ తిగ్గ (పశ్చిమబెంగాల్), సిద్ధార్థ్ శంభు (బీహార్), డా.స్వదేశ్ సింగ్ (ఢిల్లీ), మృగాంకా దేవ్ బర్మన్ (అస్సాం), రోహన్ గుప్తా (గుజరాత్), జయప్రకాశ్ (ఢిల్లీ)

జాతీయ కోశాధికారిగా పీయూష్ గోయల్ (మహారాష్ట్ర), జాతీయ సంయుక్త కోశాధికారి రాజేష్ మంగల్ (రాజస్థాన్), సెంట్రల్ ఆఫీస్ ఇన్చార్జి తరుణ్ ఛుగ్ (పంజాబ్), సెంట్రల్ ఆఫీస్ కార్యదర్శి మహేంద్ర పాండే (ఉత్తరాఖండ్), నార్త్ ఈస్ట్ కోఆర్డినేటర్ – డా సంబిత్ పాత్ర (ఒడిశా), నార్త్ ఈస్ట్ జాయింట్ కోఆర్డినేటర్ – రాజీవ్ బబ్బర్ (ఢిల్లీ), ఆల్ సెల్స్ కోఆర్డినేటర్ విష్ణుదత్ శర్మ (మధ్యప్రదేశ్), ఆల్ సెల్స్ జాయింట్ కోఆర్డినేటర్స్ రితురాజ్ సిన్హా (బీహార్), విష్ణువర్ధన్ రెడ్డి (ఆంధ్రప్రదేశ్).

**మోర్చాల అధ్యక్షులు**

**యువమోర్చా : డా. హేమాంగ్ జోషి (గుజరాత్), మహిళా మోర్చా : రూప్ కుమారి చౌదరి (ఛత్తీస్‌గఢ్), ఓబీసీ మోర్చా : అమర్‌పాల్ మౌర్య (ఉత్తర్‌ప్రదేశ్), కిసాన్ మోర్చా - బన్నిలాల్ గుర్జర్ (మధ్యప్రదేశ్), ఎస్సీ మోర్చా : శివేష్ కుమార్ రామ్ (బీహార్), ఎస్టీ మోర్చా : డా మున్నాలాల్ రావత్ (రాజస్థాన్), మైనార్టీ మోర్చా - కున్వర్ బాసిత్ అలీ (ఉత్తర్‌ప్రదేశ్),**

మీడియా కన్వీనర్: అనిల్ బలూని (ఉత్తరాఖండ్), మీడియా కో–కన్వీనర్లు: ఆశీష్ ఉషా అగర్వాల్ (మధ్యప్రదేశ్), ప్రదీప్ భండారి (ఢిల్లీ), సిద్ధార్థ్ యాదవ్ (ఢిల్లీ), సోషల్ మీడియా కన్వీనర్: దీపక్ మస్కే (ఛత్తీస్‌గఢ్), సోషల్ మీడియా కో–కన్వీనర్లు: ప్రీతి గాంధీ (మహారాష్ట్ర), శివానంద్ ద్వివేది (ఢిల్లీ), అలోక్ భట్ (ఉత్తరాఖండ్), అరుణ్ యాదవ్ (హర్యానా)

# న్యూఢిల్లీలో బ్రిక్స్ సదస్సు విజయవంతం

## న్యూఢిల్లీ వేదికగా 18వ బ్రిక్స్ సదస్సు: ఏకాభిప్రాయ ప్రకటనతో భారత్ దౌత్య ముద్ర






వామరాజు సత్యమూర్తి

న్యూఢిల్లీలోని భారత్ మండపంలో బ్రిక్స్ 18 వ సదస్సు సెప్టెంబర్ 12, 13 తేదీల్లో ఘనంగా జరిగింది. ఈ ఏడాది బ్రిక్స్ కూటమికి భారత్ అధ్యక్షత వహించింది. రష్యా అధ్యక్షుడు పుతిన్, చైనా అధ్యక్షుడు జి జిన్‌పింగ్, దక్షిణాఫ్రికా అధ్యక్షుడు రామఫోసా, ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్, ఈజిప్ట్ అధ్యక్షుడు సిసీతో పాటు పలు భాగస్వామ్య దేశాల అధినేతలు సదస్సులో పాల్గొన్నారు.

2012, 2016, 2021 తర్వాత భారత్ నాలుగో సారి బ్రిక్స్‌కు అధ్యక్షత వహించడం విశేషం. కూటమి ఆవిర్భవించి 20 ఏళ్లు పూర్తయిన సందర్భంగా జరిగిన ఈ సదస్సుపై ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక దృష్టి నెలకొంది. ఏడు వేల మందికి పైగా ప్రతినిధులను వసతి కల్పించగల భారత్ మండపం కేంద్రంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

బ్రెజిల్, రష్యా, భారత్, చైనా మధ్య 2006లో మొదలైన చర్చల ఫలితంగా బ్రిక్స్ కూటమి ఆవిర్భవించింది. 2009లో తొలి శిఖరాగ్ర సదస్సు జరగగా, 2010-11 మధ్యకాలంలో దక్షిణాఫ్రికా ఇందులో చేరింది. 2024, 2025 సంవత్సరాల్లో కూటమి గణనీయంగా విస్తరించి, ఈజిప్ట్, ఇథియోపియా, ఇండోనేషియా, ఇరాన్, యూఏఈ, సౌదీ అరేబియా దేశాలను కలుపుకుంది. కూటమిలో పదకొండు సభ్యదేశాలతో పాటు, బెలారస్, బొలీవియా, క్యూబా, కజకిస్తాన్, మలేషియా, నైజీరియా, థాయిలాండ్, ఉగాండా, ఉజ్బెకిస్తాన్, వియత్నాం లతో కూడిన పది భాగస్వామ్య దేశాలు ఉన్నాయి. రాజకీయ-భద్రతా సహకారం, ఆర్థిక-విత్త సహకారం, సాంస్కృతిక, ప్రజల మధ్య అనుబంధం అనే మూడు మూల స్తంభాలపై బ్రిక్స్ లక్ష్యాలు ఆధారపడి ఉన్నాయి. బహుళ ధ్రువ ప్రపంచ వ్యవస్థను నెలకొల్ప



దం, అభివృద్ధి చెందుతున్న దేశాలకు అంతర్జాతీయ సంస్థల్లో ఎక్కువ వాటా కల్పించడం, గ్లోబల్ సౌత్ గొంతుకకు బలం చేకూర్చడం ఈ కూటమి ప్రధాన ఆశయాలుగా ఉన్నాయి.

"స్థితిస్థాపకత, ఆవిష్కరణ, సహకారం, సుస్థిరత కోసం నిర్మాణం" అన్నది ఈ ఏడాది బ్రిక్స్ సదస్సు ప్రధాన నినాదం. జనవరి 1, 2026న భారత్ బ్రిక్స్ అధ్యక్ష బాధ్యతలు స్వీకరించగా, జనవరి 13న విదేశాంగ మంత్రి జైశంకర్ లోగో, థీమ్, అధికారిక వెబ్‌సైట్‌ను ఆవిష్కరించారు."ప్రధాని మోదీ చెప్పిన 'మానవత్వానికే మొదటిపీట, ప్రజల సంక్షేమమే ముఖ్యం' అనే ఆలోచనే ఈ నినాదానికి అసలు ప్రేరణ అని జైశంకర్ తెలిపారు.




సదస్సుకు ముందు దేశవ్యాప్తంగా విస్తృత సన్నాహాలు సాగాయి. ఫిబ్రవరిలో తొలి షెర్పా సమావేశం న్యూఢిల్లీలో ప్రారంభమైంది, భారత్ షెర్పా సుధాకర్ దలేలా దీనికి నేతృత్వం వహించారు. అధ్యక్ష బాధ్యతల్లో భాగంగా పట్టణీకరణ, విద్య, సాంకేతికత, సమాచార రంగం, ఉపాధి, యువజన అంశాలపై దేశంలోని 30 నగరాల్లో 400కు పైగా సమావేశాలు నిర్వహించారు. సదస్సుకు ఒక రోజు ముందు, సెప్టెంబర్ 11న భారత్ మండపంలోనే బ్రిక్స్ వాణిజ్య వేదిక సమావేశమైంది. అందులో మాట్లాడిన మోదీ, అంతర్గత వాణిజ్యానికి అడ్డంకులుగా ఉన్న అంశాలను గుర్తించాలని, స్టార్టప్‌ల అంతర్జాతీయ విస్తరణకు తోడ్పడాలని, సముద్ర మార్గాల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని బ్రిక్స్ వ్యాపార వర్గాలకు పిలుపునిచ్చారు. అదే సమయంలో 37 దేశీయ డీప్‌టెక్ స్టార్టప్‌లను ప్రదర్శిస్తూ "భారత్ ఇన్నోవేట్స్" ప్రదర్శన కూడా జరిగింది.

సదస్సుకు నాలుగు నెలల ముందు, మే 14, 15 తేదీల్లో న్యూఢిల్లీలోనే జరిగిన బ్రిక్స్ విదేశాంగ మంత్రుల సమావేశం మాత్రం విభేదాలతో ముగిసింది. పశ్చిమాసియా, ఇరాన్ యుద్ధ అంశాలపై సభ్యదేశాలమధ్య ఏకాభిప్రాయం కుదరక, ఉమ్మడి ప్రకటన విడుదల చేయలేకపోయారు. అమెరికా, ఇజ్రాయెల్‌లను లక్ష్యంగా చేసుకుని "రాజ్య ప్రాయోజిత ఉగ్రవాదం" అనే పదజాలాన్ని ప్రకటనలో చేర్చాలని ఇరాన్ పట్టుబట్టగా, మిగతా సభ్యదేశాలు అందుకు అంగీకరించలేదు. గాజా మానవతా సంక్షోభం, ఎర్ర సముద్రంలో నౌకా భద్రతపై కూడా ఒకసభ్యదేశం అభ్యంతరాలు లేవనెత్తింది. చివరికి ఆతిథ్య దేశంగా భారత్ అధ్యక్ష ప్రకటన విడుదల చేసి సమావేశాన్ని ముగించాల్సి వచ్చింది.

ఆసక్తికరంగా, న్యూఢిల్లీ సదస్సులో మాత్రం ఇవే అంశాలపై ఏకాభిప్రాయం సాధ్యమైంది. సదస్సుకు ఒక రోజు ముందు ఇరాన్, యూఏఈ ప్రతినిధుల మధ్య జరిగిన అత్యున్నత స్థాయి భేటీ పశ్చిమాసియా యుద్ధం మొదలైనప్పటి నుంచి ఈ రెండు దేశాల మధ్య జరిగిన తొలి ఉన్నత స్థాయి చర్చ– ఏకాభిప్రాయానికి దోహదపడింది. ఫలితంగా సెప్టెంబర్ 12న సభ్యదేశాలన్నీ ఏకగ్రీవంగా న్యూఢిల్లీ డిక్లరేషన్‌ను ఆమోదించాయి. పశ్చిమాసియా ఉద్రిక్తతలపై "తీవ్ర ఆందోళన" వ్యక్తం చేస్తూ, గరిష్ట సంయమనం పాటించాలని, పౌరుల భద్రత, దేశాల సార్వభౌమత్వాన్ని గౌరవించాలని, చర్చల ద్వారానే శాశ్వత పరిష్కారం సాధించాలని పిలుపునిచ్చారు. అయితే మే నెలలో ఇరాన్ కోరిన విధంగా ఏ దేశాన్నీ పేరుపెట్టి ప్రస్తావించలేదు, సాధారణ దౌత్య భాషలోనే ఈ అంశాలను పొందుపరిచారు.




140 పేరాగ్రాఫుల ఈ సుదీర్ఘ డిక్లరేషన్‌లో ఇంకా అనేక కీలక నిర్ణయాలు చోటుచేసుకున్నాయి. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలితో సహా బహుళపక్ష సంస్థల సంస్కరణలకు మద్దతు తెలుపుతూ, అభివృద్ధి చెందుతున్న దేశాలకు అంతర్జాతీ




య నిర్ణయాధికార వ్యవస్థల్లో మరింత భాగస్వామ్యం కల్పించాలని కోరారు. 2025నాటి పహల్గామ్ ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తూ, ఉగ్రవాద ఆర్థిక సాయం, సురక్షిత స్థావరాలు, సరిహద్దుల మీదుగా ఉగ్రవాదుల రాకపోకలపై “ఖండింపు ప్రకటన’ భారత్‌కు దౌత్యపరమైన విజయంగా నిలిచింది. ఏకపక్ష సుంకాలు, వాణిజ్య అడ్డంకులపై ఆందోళన వ్యక్తం చేస్తూ, ప్రపంచ వాణిజ్య సంస్థ కేంద్రంగా నియమాధారిత వ్యవస్థకు కట్టుబడి ఉన్నట్టు స్పష్టం చేశారు. బ్రిక్స్ ఇంక్యుబేటర్ నెట్‌వర్క్, స్టార్టప్ ఇన్నోవేషన్ ఫండ్, సరఫరా వ్యవస్థల సహకార చట్రం వంటి కొత్త కార్యక్రమాలపై కూడా నేతలు చర్చించారు. ఇంధన భద్రత, పారిస్ ఒప్పంద అమలు, కృత్రిమ మేధ, డిజిటల్ మౌలిక సదుపాయాల్లో సహకారానికి ఆమోదం తెలిపారు. వ్యవసాయ రంగంలో ఆహార భద్రతకు తోడ్పడేలా ప్రతిపాదించిన బ్రిక్స్ గ్రెయిన్ ఎక్స్ఛేంజ్‌పై చర్చలు కొనసాగించాలని నిర్ణయించగా, ఆరోగ్య రంగంలో 2026–29 కాలానికి ఆరోగ్యకర జీవనశైలి ప్రణాళికకు, భారత్‌లోని నిమ్హాన్స్ సంస్థ సమన్వయంతో మానసిక ఆరోగ్య కేంద్రాల నెట్‌వర్క్‌కు ఆమోదం తెలిపారు. వచ్చే ఏడాది చైనా అధ్యక్షతన 19వ సదస్సు నిర్వహణకు మద్దతు ప్రకటించారు. ఆర్థిక రంగంలో ఉమ్మడి బ్రిక్స్ కరెన్సీని ఏర్పాటు చేయకపోయినా, జాతీయ కరెన్సీల్లో వాణిజ్య లావాదేవీలను ప్రోత్సహించాలని, చెల్లింపు వ్యవస్థల మధ్య అనుసంధానాన్ని పెంచాలని నిర్ణయించారు. కొత్త అభివృద్ధి బ్యాంకు (ఎన్‌డీబీ) స్థానిక కరెన్సీల్లో మరిన్ని రుణాలు మంజూరు చేసేలా విస్తరించాలని, కొత్త పెట్టుబడుల వేదిక ఏర్పాటుపై చర్చలు కొనసాగించాలని కూడా నిర్ణయించారు. భారత్ యూపీఐ, చైనా సిప్స్, రష్యా ఎస్పీఎఫ్ఎస్ వ్యవస్థలను అనుసంధానిస్తూ రూపొందించిన “బ్రిక్స్ పే” విధానానికి ఆమోదం లభించింది, ఇది స్విఫ్ట్ వ్యవస్థపై ఆధారపడకుండా సరిహద్దు లావాదేవీలు నిర్వహించేందుకు ఉద్దేశించినది. ఈ ప్రకటన వెలువడిన వెంటనే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, డాలర్‌కు ప్రత్యామ్నాయాలు అన్వేషించే బ్రిక్స్ దేశాలపై నూరు శాతం సుంకాలు విధిస్తానని హెచ్చరించారు. అయితే బ్రిక్స్ పే ఉమ్మడి కరెన్సీ కాదని, డాలర్ నిల్వ హోదాకు ప్రత్యామ్నాయం కాదని విశ్లేషకులు స్పష్టం చేశారు. సదస్సులో మోదీ మాట్లాడుతూ “బ్రిక్స్ ఎవరికీ వ్యతిరేకం కాదు” అని పేర్కొనడం గమనార్హం.

బ్రిక్స్ భవిష్యత్ దిశపై సభ్యదేశాల వైఖరుల్లో స్పష్టమైన భేదాలు కనిపిస్తున్నాయి. రష్యా అధ్యక్షుడు పుతిన్ బ్రిక్స్‌ను పశ్చిమ దేశాలకు ప్రతిఘటనగా తీర్చిదిద్దాలని బహిరంగంగానే పిలుపునిచ్చారు. చైనా కూడా ఈ కూటమిని అమెరికా ఆధిపత్యానికి కళ్లెం వేసే వేదికగానే చూస్తోంది. ఇరాన్ మరింత దూకుడుగా అమెరికా, ఇజ్రాయెల్‌లపై నేరుగా విమర్శలు కోరగా, యూఏఈ అందుకు విముఖత చూపింది. దీనికి భిన్నంగా, పశ్చిమ దేశాలతో సంబంధాలను దృష్టిలో పెట్టుకున్న భారత్ వారధి పాత్రను ఇష్టపడింది. భారత్–చైనాల మధ్య వ్యూహాత్మక పోటీ ఇంకా





కొనసాగుతుండటం కూటమి సమన్వయానికి పరిమితులు విధిస్తోంది. ట్రంప్ సుంకాల ప్రకటనలపై బ్రెజిల్, దక్షిణాఫ్రికా బహిరంగంగా విమర్శలు గుప్పించగా, అదే స్థాయి సుంకాల బెదిరింపులు ఎదుర్కొంటున్నా భారత్ మాత్రం బహిరంగ ప్రతిస్పందన నుంచి దూరంగా ఉంది. న్యూఢిల్లీ డిక్లరేషన్‌లో ఎక్కడా అమెరికా పేరు నేరుగా ప్రస్తావించకపోయినా, ఏకపక్ష సుంకాలు, అనధికార ఆంక్షలపై చేసిన విమర్శలు, డాలర్‌యేతర చెల్లింపు ఏర్పాట్లను ప్రోత్సహించే ధోరణి పరోక్షంగా అమెరికా విధానాలనే గురిపెట్టినట్టు అంతర్జాతీయ విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. ట్రంప్ తక్షణమే స్పందించి సుంకాల హెచ్చరిక జారీ చేయడమే ఇందుకు నిదర్శనం. అయితే బ్రిక్స్‌ను ఏకపక్షంగా అమెరికా వ్యతిరేక కూటమిగా మార్చే ప్రయత్నాలను భారత్ నిరోధించిందని దౌత్య వర్గాలు చెబుతున్నాయి. రష్యా, ఇరాన్‌లతో సాన్నిహిత్యాన్ని కొనసాగిస్తూనే, పశ్చిమ దేశాలతో సంబంధాలను కాపాడుకునేలా భారత్ వ్యూహాత్మకంగా వ్యవహరించింది. ఏడేళ్ల తర్వాత తొలిసారి భారత్‌ను సందర్శించిన చైనా అధ్యక్షుడు జి జిన్‌పింగ్‌తో సరిహద్దు స్థిరత్వంపై చర్చలు జరపడం, రష్యాతో 2030 నాటికి వంద బిలియన్ డాలర్ల వాణిజ్య లక్ష్యాన్ని పునరుద్ఘాటించడం, ఇరాన్-యూఏఈ మధ్య రాజీ కుదిర్చే ప్రయత్నాలకు వేదికగా నిలవడం భారత్ దౌత్య చాతుర్యానికి నిదర్శనాలు. బ్రెజిల్ ఆధ్వర్యం లో మొదలైన "బ్రిక్స్ ఆర్థిక భాగస్వామ్య వ్యూహం 2030"ను విజయవంతంగా ముందుకు తీసుకెళ్లడం, పహల్గామ్ దాడిపై ఖండన పొందడం, గ్లోబల్ సౌత్ ఎజెండాను బలోపేతం చేయడం ఈ సదస్సు ద్వారా భారత్ సాధించిన ప్రధాన విజయాలు. బ్రిక్స్‌ను ఘర్షణాత్మక భౌగోళిక-రాజకీయ కూటమిగా మలచాలని చూసిన ప్రయత్నాలను ఢిల్లీ నిరాకరించింది. పశ్చిమ దేశాలకు, అభివృద్ధి చెందుతున్న ప్రపంచానికి మధ్య వారధిగా నిలవాలన్న భారత్ వ్యూహం ఈ సదస్సుతో మరింత స్పష్టమైంది.



# నిర్ణయాల అమలుకు 'బ్రిక్స్ శాశ్వత యంత్రాంగం



కాలపరిమితి, అమలు స్థితి నమోదవుతాయి.

ప్రసంగంలో మరో కీలకాంశం ప్రస్తుత అంతర్జాతీయ పాలనా స్వరూపంపై విమర్శ. అధికారం పైస్థాయిలో కేంద్రీకృతమై, నిర్ణయాల ప్రభావం మాత్రం దిగువ స్థాయి దేశాలపై పడుతున్న పిరమిడ్ తరహా వ్యవస్థను ఆయన ఎత్తి చూపారు. వర్ధమాన దేశాలు ప్రపంచ సంక్షోభాల నిర్వహణలో ముందుండి, నిర్ణయాత్మకతలో మాత్రం వెనుకబడి ఉండటాన్ని ప్రస్తావిస్తూ, ఈ విశేషాధికారాల పిరమిడ్‌ను భాగస్వామ్య వేదికగా మార్చాలని పిలుపునిచ్చారు, ఇందులో ప్రతి దేశం తన గళం వినిపించగలగాలని, ప్రతి కృషిలోనూ మానవాళి అభ్యున్నతి ప్రధాన లక్ష్యం కావాలని స్పష్టం చేశారు. దీనికోసం అంతర్జాతీయ పాలన సంస్కరణలపై 10 ప్రతిపాదనలు రూపొందించి, తదుపరి సదస్సు నాటికి బ్రిక్స్ వ్యూహాత్మక ప్రణాళికగా తీర్చిదిద్దాలని సూచించారు. ప్రాతినిధ్యం, ప్రతిస్పందన, నియమ నిబంధనల రూపకల్పన అనే మూడు అంశాలను ఇందుకు ప్రాతిపదికగా పేర్కొన్నారు.

## సార్వజనీన అంతర్జాతీయ పరిపాలన బలోపేతంపై చర్చలో ప్రధాని మోడీ ప్రతిపాదన

ఢిల్లీలో సెప్టెంబరు 12న జరిగిన బ్రిక్స్ 18వ శిఖరాగ్ర సదస్సులో ప్రధాని శ్రీ నరేంద్రమోడీ సదస్సుకు హాజరైన నేతలకు స్వాగతం పలుకుతూ ప్రసంగం ప్రారంభించారు. బ్రిక్స్ అధ్యక్ష బాధ్యతలలో భాగంగా ప్రజాకేంద్రక, మానవాళి ప్రధాన విధానాన్ని భారత్ అనుసరిస్తున్నట్లు, పునరుత్థాన సామర్థ్యం, ఆవిష్కరణలలో సహకారం, సుస్థిరతను అగ్ర ప్రాథమ్యాలుగా నిర్దేశించుకున్నట్లు తెలిపారు. బ్రిక్స్ సహకారాన్ని సామాన్య జన జీవనంతో మరింతగా ముడిపెట్టే దృక్కోణంతో 350కి పైగా సమావేశాలు నిర్వహించామని, దేశంలోని దాదాపు 30 నగరాల్లో ప్రతినిధి బృందాలకు స్వాగతం పలికినట్లు వివరిస్తూ, భారత్ అధ్యక్షతను విజయవంతం చేయడంలో సభ్య దేశాల సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ ఏడాది సదస్సును కీలక మలుపుగా అభివర్ణిస్తూ, బ్రిక్స్ 20వ వార్షికోత్సవాన్ని ప్రధానమంత్రి ప్రస్తావించారు. మానవ జీవితంలో 20 ఏళ్లు పూర్తికావడం మానసిక పరిపక్వత, బాధ్యతాయుత దశకు నాంది వంటిదని పోలుస్తూ, గడచిన రెండు దశాబ్దాల్లో బ్రిక్స్ ప్రపంచ వేదికపై స్వీయ గుర్తింపు సముపార్జించిందని, పరస్పర గౌరవం, ఏకాభిప్రాయంతో కూడిన కలుపుగోలు విధానంతో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ఈ ఐక్యతను సుస్థిర అంతర్జాతీయ ప్రయోజనంగా మలచుకుంటూ, రాబోయే 20 ఏళ్లకు వినూత్న, ప్రతిష్ఠాత్మక కార్యాచరణతో ముందుకెళ్లాలని, తొలుత పని విధానాల బలోపేతానికి శ్రీకారం చుట్టాలని సూచించారు. దీని కోసం, అధ్యక్ష బాధ్యతలు ఏటా మారుతున్నా సంస్థాగత కొనసాగింపు దెబ్బతినకుండా ఉండేందుకు 'బ్రిక్స్ శాశ్వతత్వ అమలు యంత్రాంగం' ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. త్రిముఖ సారథ్యంలో పనిచేసే ఈ యంత్రాంగం నిర్ణయాల అమలును పర్యవేక్షించేందుకు సురక్షిత డిజిటల్ భాండాగారాన్ని వినియోగించుకుంటుంది, తద్వారా ప్రతి నిర్ణయ నోడల్ పాయింట్,

ప్రాతినిధ్యం విషయంలో ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి సంస్కరణలకు ఇక జాప్యం తగదని, పత్రాల ఆధారిత చర్చలు నిర్దిష్ట కాల వ్యవధి, ఫలితాలతో ముడిపడి ఉండాలని పేర్కొన్నారు. ఆర్థిక సంస్థలలో ఓటింగ్ అధికారం, నాయకత్వ స్థానం, విధాన ప్రాధాన్యం నేటి ఆర్థిక వాస్తవాలను ప్రతిబింబించాలని, ప్రపంచ ఆర్థిక వృద్ధిని నడిపించే దేశాలన్నిటికీ ఆర్థిక పాలనను తీర్చిదిద్దడంలో తగిన పాత్ర తప్పనిసరని డిమాండ్ చేశారు.

ప్రతిస్పందన అంశం కింద, ప్రపంచ వాణిజ్యంలో కీలకపాత్ర పోషిస్తున్న నావికా సిబ్బందికి ఆపదల వేళ మద్దతుగా అత్యవసర సహాయ యంత్రాంగం ఏర్పాటు చేయాలని కొత్త ప్రతిపాదన తీసుకొచ్చారు, ఇది హెచ్చరికలు, వైద్య సహాయం, కుటుంబాలతో సంప్రదింపులు, సురక్షిత తరలింపు వంటి అంశాలకు ఉపయోగపడుతుంది. నియమ నిబంధనల రూపకల్పనలో, కృత్రిమ మేధ, సైబర్ స్పేస్, అంతరిక్షం, బయోటెక్నాలజీ వంటి భవిష్యత్ సాంకేతికతల పాలనలో వర్ధమాన దేశాలు అనుసరించే స్థాయి నుంచి రూపొందించే స్థాయికి ఎదిగేలా బ్రిక్స్ తోడ్పాటు అందించాలని, యువ దౌత్యవేత్తలు, విధాన రూపకర్తలకు సంప్రదింపు నైపుణ్యాలు, ఆచరణాత్మక శిక్షణ ఇవ్వాలని సూచించారు. ఐక్యరాజ్య సమితి వర్ధమాన దేశాల సహకార దినోత్సవం రోజునే ఈ ప్రతిపాదనలు వెలువడటాన్ని శుభసూచకంగా అభివర్ణిస్తూ, ఈ దిశగా సారథ్యానికి భారత్ సంసిద్ధంగా ఉందని ప్రధాని పేర్కొన్నారు. సమష్టి భవిష్యత్తు అయినప్పుడు దాన్ని తీర్చిదిద్దుకునే హక్కు కూడా ఉమ్మడిగానే ఉండాలని, గళం వినిపించడం నుంచి ప్రభావం చూపే వరకూ, ప్రత్యేక హక్కుల నుంచి భాగస్వామ్యం దాకా కృషిలో లోపం ఉండరాదని స్పష్టం చేస్తూ, రెండు దశాబ్దాలు పూర్తిచేసుకున్న బ్రిక్స్ తక్షణ సంకల్పం ఇదే కావాలని ప్రసంగాన్ని ముగించారు.

# బ్రిక్స్ ఆవిష్కరణల ఫలాలు 'గ్లోబల్ సౌత్' దేశాలకూ అందాలి

స్థిరత్వం, ఆవిష్కరణ, సహకారం, సుస్థిరతపై చర్చకు ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షత వహిస్తూ బ్రిక్స్ కుటుంబ సభ్యులకు ఆత్మీయ స్వాగతం పలికారు. ఖండాలను, సంస్కృతులను, విభిన్న అభివృద్ధి ప్రయాణాలను ఒక్క వేదికపైకి తీసుకొచ్చిన ఈ సభ, బ్రిక్స్‌పై పెరుగుతున్న సామర్థ్యానికి, ఆకర్షణకు, అపూర్వ విశ్వాసానికి నిదర్శనమని పేర్కొన్నారు. భారత్ అధ్యక్షతన స్థిరత్వం, ఆవిష్కరణ, సహకారం, సుస్థిరత అనే నాలుగు ప్రధానాంశాలపై ప్రయత్నాలను కేంద్రీకరించామని, సభ్యదేశాల సహకారంతో ఉమ్మడి లక్ష్యాన్ని అందరికీ ప్రయోజనం చేకూర్చే సహకారంగా మలచినట్లు సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రస్తుత ప్రపంచంలో సంఘర్షణలు, ఉద్రిక్తతలు పెరుగుతూ సాధారణ ప్రజల జీవితాలపై దీర్ఘకాలిక ప్రభావం చూపుతున్నాయని, పరస్పరం అనుసంధానమైన నేటి ప్రపంచంలో మహమ్మారులు, వాతావరణ విపత్తులు, సరఫరా వ్యవస్థ అంతరాయాలు ఏ ఒక్క ప్రాంతానికో పరిమితం కాకపోవడంతో స్థిరత్వ బలోపేతానికి ప్రత్యేక ప్రాధాన్య



## స్థిరత్వం, ఆవిష్కరణ, సహకారం, సుస్థిరతపై చర్చలో ప్రధాని మోదీ స్పష్టీకరణ

మిచ్చామని తెలిపారు. సవాళ్లను సకాలంలో గుర్తించడం, వాటికి సన్నద్ధంగా ఉండటం, తక్షణ చర్య తీసుకోవడం కూడా అంతే కీలకమని స్పష్టం చేస్తూ, అంటు వ్యాధుల నివారణ, ప్రతిస్పందన కోసం బ్రిక్స్ సమీకృత ముందస్తు హెచ్చరిక వ్యవస్థపై అంగీకారం కుదిరిందని, విపత్తు నిర్వహణ కోసం మార్గదర్శకాలు సిద్ధం చేశామని, సరకు రవాణా వ్యవస్థలను విశ్వసనీయంగా మార్చేందుకు బ్రిక్స్ సరఫరా వ్యవస్థ సహకార విధానం దోహదపడుతుందని వెల్లడించారు.

ఆవిష్కరణ అంశం కింద, సభ్య దేశాల అంకుర సంస్థలను, ఇంక్యుబేటర్లను అనుసంధానించే బ్రిక్స్ ఇంక్యుబేటర్ వ్యవస్థను, ఆచరణ సాధ్యమైన పరిష్కారాలను ప్రోత్సహించే బ్రిక్స్ స్టార్టప్ ఇన్నోవేషన్ ఫండ్ ప్రతిపాదనను ప్రస్తావించారు. రైతులకు నూతన అవకాశాలు కల్పించే డిజిటల్ వ్యవసాయంపై బ్రిక్స్ నెట్‌వర్క్‌ను వివరిస్తూ, కృత్రిమ మేధ, జియోస్పేషియల్ సాంకేతికతలు, డిజిటల్ పౌర మౌలిక వసతులను రైతుల వాస్తవ అవసరాలకు అనుసంధానిస్తామని తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని, కీలకఖనిజాలను ఆయుధాలుగా మార్చే ధోరణి ఉమ్మడి పురోగతికి ఆటంకమని, అందుకే సాంకేతిక పరిజ్ఞాన స్వీకరణలో సమ్మిళితత్వానికి ప్రాధాన్యమిచ్చామని హెచ్చరించారు.

సహకార అంశంలో, బ్రిక్స్ వేదిక ద్వారా స్నేహం, భాగస్వామ్యం, సహకారాన్ని భారత్ ముందుకు తీసుకెళ్లిందని, బ్రిక్స్ కార్యకలాపాలను ప్రభుత్వాలకే పరిమితం చేయకుండా వ్యాపారవేత్తలు, రైతులు, పరిశోధకులు, మహిళలు, యువతను, సాధారణ పౌరులను చురుకైన భాగస్వాములుగా మార్చే ప్రయత్నాన్ని వివరించారు. నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలు, శ్రామిక శక్తిలో మహిళలు, సామాజిక భద్రత కోసం బ్రిక్స్ కనెక్ట్ కార్యక్రమాన్ని, చిన్న సంస్థలను జ్ఞానం, రుణాలు, కొత్త మార్కెట్లతో అనుసంధానించే బ్రిక్స్ ఎంఎస్ఎంఈ కోపరేషన్ పోర్టల్‌ను, నగరాల మధ్య ఉత్తమ పద్ధతుల పంపిణీని సులభతరం చేసే బ్రిక్స్ అర్బన్ మొబిలిటీ హబ్‌ను ఆయన ప్రస్తావించారు.

సుస్థిరత అంశంపై మాట్లాడుతూ, భారతీయ నాగరికతలో ప్రకృతికి తల్లి స్థానం ఇచ్చామని, శతాబ్దాలుగా అభివృద్ధి, పర్యావరణం పరస్పర ప్రత్యామ్నాయాలు కాదని, ఒకదానికొకటి తోడ్పాటు అందించుకుంటాయని విశ్వసిస్తున్నట్లు తెలిపారు. మానవ అభివృద్ధికి, పర్యావరణానికి మధ్య సమతౌల్యం సాధించడం భవిష్యత్ తరాల పట్ల బాధ్యత అని, ఇదే సుస్థిరతకు పునాది అని పేర్కొంటూ, స్మార్ట్ గ్రిడ్‌లు, విద్యుత్ నిల్వ కోసం బ్రిక్స్ డిజిటల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను, సంప్రదాయ విజ్ఞానాన్ని ఆధునిక సైన్స్‌తో అనుసంధానించే ఆగ్రో-ఎకాలజీ, రీజనరేటివ్ అగ్రికల్చర్ ఎక్సలెన్స్ కేంద్రాలను, స్వదేశీ విజ్ఞానాన్ని వాతావరణ స్వీకరణ ప్రయత్నాలకు పునాదిగా మలిచే సూత్రాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.

బ్రిక్స్ పరిధిలో రూపొందిన పరిష్కారాల ఫలాలు సభ్య దేశాలకే పరిమితం కాకుండా గ్లోబల్ సౌత్ అవసరాలకు అనుగుణంగా అందరికీ అందుబాటులో ఉండాలని అభిప్రాయపడ్డారు. బ్రిక్స్‌పై గ్లోబల్ సౌత్ దేశాల విశ్వాసం పెరగడానికి కారణం, వాటి గళానికి ప్రాధాన్యం లభించడం, అనుభవాలకు గౌరవం దక్కడం, వాటి కోసం మాత్రమే కాక వాటి భాగస్వామ్యంతో పరిష్కారాలు రూపుదిద్దుకోవడమేనని తన వ్యక్తిగత అనుభవాన్ని పంచుకున్నారు. భిన్న నేపథ్యాలున్నప్పటికీ పరస్పర సహకారంతో కలిసి ఎదుగుతూ మానవాళి శ్రేయస్సు సాధించాలని, వైవిధ్యమే బ్రిక్స్ గుర్తింపుగా, సహకారమే స్ఫూర్తిగా నిలవాలని, ప్రగతి సమస్త మానవాళి సంక్షేమానికి ఉపయోగపడాలని పేర్కొంటూ ప్రసంగాన్ని ముగించారు.

# ఐరాస, ఆర్థిక సంస్థల్లో సంస్కరణలు తప్పనిసరి

## భేదాభిప్రాయాలను పక్కనపెట్టి 140 అంశాలతో కూడిన 'న్యూఢిల్లీ డిక్లరేషన్-2026' కు ఏకగ్రీవ ఆమోదం



ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి, ప్రపంచ బ్యాంకు, ఐఎంఎఫ్, డబ్ల్యూటీవో సహా అంతర్జాతీయ సంస్థలను పునర్వ్యవస్థీకరించి.. అభివృద్ధి చెందుతున్న దేశాలకు మరింత ప్రాతినిధ్యం కల్పించాలని బ్రిక్స్ సభ్య దేశాలు కోరాయి. అదే సమయంలో ఏకపక్ష సుంకాలు, ఆర్థిక ఆంక్షలపై తీవ్ర ఆందోళన వ్యక్తంచేశాయి. ప్రపంచ వాణిజ్యానికి విఘాతం కలిగించే ఆంక్షల ను తొలగించాలని డిమాండ్ చేశాయి. అంతేగా కుండా డాలర్‌పై ఆధారపడటాన్ని తగ్గించుకునే దిశగా అడుగులు వేయాలని నిర్ణయానికి వచ్చాయి. బ్రిక్స్ దేశాలమధ్య చెల్లింపులన్నీ స్థానిక కరెన్సీల్లో జరిగేలా చూడాలని తీర్మానించాయి. ఈ మేరకు బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో 'న్యూఢిల్లీ డిక్లరేషన్'కు ఆమోదం తెలిపాయి. రష్యా, చైనా అధ్యక్షులు పుతిన్, జిన్‌పింగ్, ఇతర దేశాల నేతల సమక్షంలో ప్రధాని మోదీ ఈ డిక్లరేషన్‌పై ప్రకటన చేశారు. డిక్లరేషన్‌లో సుంకాలు, ఆంక్షలు, అంతర్జాతీయ సంస్థలపై పెత్తనం అంశంలో అమెరికా తీరునే తప్పుబట్టినా.. ఎక్కడ అమెరికా పేరును ప్రస్తావించలేదు. ఢిల్లీలోని భారత మండపంలో "న్యాయమైన పోటీ దిశగా సహకారాన్ని బలోపేతం చేయడం, పునరుత్పాదక ఇంధన మార్కెట్లలోనూ సహకా రం" నేపథ్యంతో 18వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు నిర్వహిస్తున్నారు. ఏకపక్ష వాణిజ్య విధానాలపై నిరసన, బహుళధ్రువ ప్రపంచాన్ని బలోపేతం చేయడం, పరస్పర సహకారం తదితర అంశాల పై సుదీర్ఘంగా చర్చలు జరిగాయి. అనంతరం మొత్తం 45 పేజీల్లో 140 అంశాలతో కూడిన 'న్యూఢిల్లీ డిక్లరేషన్-2026'ను బ్రిక్స్ దేశాలు ఏకగ్రీవంగా ఆమోదించాయి. ఇరాన్, సౌదీ అరే బియా, యూఏఈ మధ్య పలు అంశాల్లో పేచీలు తలెత్తినా.. సుదీర్ఘ చర్చలు, భారత్ జోక్యంతో అన్ని దేశాలూ ఏకగ్రీవంగా ఆమోదించేందుకు అంగీకరించాయి.

### ప్రపంచ పాలన వ్యవస్థల్లో మార్పులు..

ఇప్పుడున్న అంతర్జాతీయ సంస్థలు ప్రస్తుత ప్రపంచ ఆర్థిక, జనాభా వాస్తవాలకు అనుగుణంగా లేవని.. ప్రపంచ పాలన వ్యవస్థలో మార్పులు అవసరమని బ్రిక్స్ దేశాలు స్పష్టం చేశాయి. ఐక్యరాజ్యసమితి, భద్రతా మండలి సహా అంతర్జాతీయ సంస్థల్లో అభివృద్ధి చెందుతున్న దేశాలకు మరింత ప్రాతినిధ్యం కల్పించాలని పేర్కొన్నాయి. భద్రతా మండలిలో సంస్కరణలు అవసరమని.. భారత్, బ్రెజిల్ సహా కీలక దేశాలకు మరింత ప్రాతినిధ్యం అవసరమని తెలిపాయి.

డబ్ల్యూటీవో, ప్రపంచ బ్యాంకు, ఐఎంఎఫ్‌లను పునర్వ్యవస్థీకరించాలని.. అభివృద్ధి చెందుతున్న దేశాలకు మరింత ప్రాతినిధ్యం కల్పించాలని కోరాయి. సభ్య దేశాల మధ్య పరస్పర గౌరవం, సమానత్వం, ఐక్యత, ఏకాభిప్రాయం వంటి సూత్రాలపై నిబద్ధతతో ఉంటామని బ్రిక్స్ డిక్లరేషన్ పేర్కొంది. బ్రిక్స్ ఆధ్వర్యంలోని 'న్యూ డెవలెప్‌మెంట్ బ్యాంకు (ఎన్‌డీబీ)' మరింత బలోపేతం చేయాలని సభ్య దేశాలు తీర్మానించాయి. కృత్రిమ మేధ, డిజిటల్ టెక్నాలజీలు, ఔషధాలు, ఆరోగ్య సాంకేతికతలు, ఆహార భద్రత అంశాల్లో మరింతగా సహకరించుకోవాలని.. బ్రిక్స్ దేశాల మధ్య ఈ అంశాల్లో అంతరాలను తగ్గించుకునే దిశగా చర్యలు చేపట్టాలని నిర్ణయించాయి.

### పశ్చిమాసియాలో పరిస్థితి ఆందోళనకరం

దేశాల మధ్య ఘర్షణలను నివారించాలని.. సైన్యంతో, బలప్రయోగంతో కాకుండా దౌత్యం, సంప్రదింపుల ద్వారా పరిష్కారాలను అన్వేషించాలని బ్రిక్స్ దేశాలు స్పష్టం చేశాయి. గాజాలో కాల్పుల విరమణకు అన్నిపక్షాలు కట్టుబడి ఉండాలని, ఎలాంటి ఆటంకాలు లేకుండా మానవతా సాయం అందేలా చూడాలని కోరాయి. 1967లో గుర్తించిన సరిహద్దుల మేరకు స్వతంత్ర పాలస్తీనాతో కూడిన రెండు దేశాల విధానానికి మద్దతును మరోసారి పునరుద్ఘాటించాయి.

పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితులపై తీవ్ర

# బ్రిక్స్ బిజినెస్ ఫోరమ్-2026లో మోడీ ప్రసంగం




బ్రిక్స్ 20వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన 'బ్రిక్స్ బిజినెస్ ఫోరమ్-2026'లో ప్రధానమంత్రి ప్రసంగించారు. ప్రారంభంలో 4 దేశాలతో మొదలైన ఈ కూటమి నేడు 21 దేశాలకు విస్తరించిందని, ప్రపంచ జనాభాలో 50 శాతం, జీడీపీలో 40 శాతం, వాణిజ్యంలో 25 శాతం వాటాతో బ్రిక్స్ ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తోంద ని ఆయన ఉద్ఘాటించారు. ప్రపంచ సగటు ఆర్థిక వృద్ధితో పోలిస్తే బ్రిక్స్ దేశాల వృద్ధి (4.5 రెట్లు) దాదాపు రెట్టింపు వేగంతో దూసుకుపోతోం దని స్పష్టం చేశారు. ప్రస్తుతం భారత్ అధ్యక్షతన "పునరుత్థానం-ఆవిష్క రణ-సహకారం-సుస్థిరత" ఇతివృత్తంగా బ్రిక్స్ ముందడుగు వేస్తోంద న్నారు. "మేక్ ఇన్ ఇండియా.. ఇన్నోవేట్ విత్ ఇండియా.. స్కేల్ ఫర్ ది వరల్డ్" నినాదంతో అంతర్జాతీయ వ్యాపార సంస్థలను భారత్‌కు ఆహ్వాని స్తున్నట్లు ప్రధాని తెలిపారు. మౌలిక సదుపాయాలతో పాటు సెమీకం డక్టర్లు, క్వాంటం టెక్నాలజీ, బయోటెక్నాలజీ వంటి వ్యూహాత్మక రంగా ల్లో భారత్ నూతన అవకాశాలను సృష్టిస్తోందన్నారు. 2 లక్షల పైచిలుకు స్టార్టప్‌లు, 120కి పైగా యూనికార్న్‌లతో భారత్ ప్రపంచ ఆవిష్కరణల కేంద్రంగా (గ్లోబల్ ఇన్నోవేషన్ హబ్) మారిందని, యూపీఐ సాంకేతిక త ద్వారా ప్రపంచవ్యాప్తంగా 50 శాతం తక్షణ డిజిటల్ చెల్లింపులు జరుగుతున్నాయని గుర్తుచేశారు. భారత్ నేతృత్వంలో బ్రిక్స్ ఇంక్యుబేటర్ నెట్‌వర్క్, ఎంఎస్ఎంఈ పోర్టల్‌ను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. నిరాటంక వాణిజ్యానికి సముద్ర మార్గాల భద్రత, నావికా స్వేచ్ఛ అత్యం త కీలకమని, దీనికి భారత్ సంపూర్ణ మద్దతు ఇస్తుందని ప్రధాని స్పష్టం చేశారు. ఈ సదస్సులో 200 మందికి పైగా మహిళా వ్యాపారవేత్తలు పాల్గొనడం హర్షణీయమన్నారు. మూడో దశాబ్దంలోకి అడుగుపెడుతు న్న సందర్భంగా బ్రిక్స్ వాణిజ్య మండలికి ప్రధాని మూడు ప్రధాన లక్ష్యాలను నిర్దేశించారు:

బ్రిక్స్ దేశాల మధ్య ఉన్న 10 ప్రధాన వాణిజ్య అవరోధాల తొలగింపుపై నివేదిక సమర్పించడం. ఏటా 100 బ్రిక్స్ స్టార్టప్‌ల అంతర్జాతీయ విస్త-రణకు మద్దతు తెలపడం. బ్రిక్స్ దేశాల వ్యాపార సంస్థల మధ్య 1,000 కొత్త భాగస్వామ్యాలను నెలకొల్పడం.

ఈ మూడు లక్ష్యాల సాధన ద్వారా బ్రిక్స్ ఉమ్మడి సామర్థ్యాలను ప్రపంచ పరిష్కారాలుగా మారుస్తూ, అంతర్జాతీయ పురోగతికి బాటలు వేయాలని ప్రధానమంత్రి పిలుపునిచ్చారు.

ఆందోళన వ్యక్తం చేశాయి. అన్ని పక్షాలు సంయమనం పాటించాలని విజ్ఞప్తి చేశాయి.

## ఏకపక్ష సుంకాలు, ఆర్థిక ఆంక్షలు వద్దు

ఏకపక్షంగా అడ్డగోలు సుంకాల విధింపు, వాణి జ్యానికి విఘాతం కలిగించేలా ఇతర చర్యలు వంటివి పెరిగిపోయాయని బ్రిక్స్ దేశాలు ఆందో ళన వ్యక్తం చేశాయి. అటువంటి చర్యలు అభివృ ద్ధి చెందుతున్న దేశాల ఆర్థిక వ్యవస్థలపై ప్రతికూ ల ప్రభావం చూపుతున్నాయని పేర్కొన్నాయి. ఈ ఆంక్షలు అంతర్జాతీయ చట్టాలకు, ఐక్యరాజ్య సమితి చార్టర్‌కు వ్యతిరేకమని.. వెంటనే ఆ ఆంక్షలన్నింటినీ తొలగించాలని కోరాయి. ఇక అంతర్జాతీయ చట్టాలకు అనుగుణంగా సముద్ర రవాణాకు భద్రత కల్పించాల్సిన అవసరం ఉంద ని పేర్కొన్నాయి. అభివృద్ధి చెందుతున్న దేశాలు ఇంకా కొంతకాలం శిలాజ ఇంధనాలపై ఆధార పడక తప్పనిపరిస్థితి ఉందని.. ఆ దేశాలకు ఇంధన భద్రత ఉండాలని బ్రిక్స్ దేశాలు డిక్లరేషన్‌లో స్పష్టం చేశాయి.

## పహల్గాం ఉగ్రదాడికి ఖండన..

ఉగ్రవాదం ఏరూపంలో ఉన్నా ఏమాత్రం సహిం చవద్దని, ఉగ్రవాద నిర్మూలనకు సభ్య దేశాలన్నీ కట్టుబడి ఉన్నాయని బ్రిక్స్ డిక్లరేషన్ స్పష్టం చేసింది. 2025 ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో 26 మందిని బలిగొన్న ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్టు పేర్కొంది. ఉగ్రవాదం పట్ల ఏమాత్రం ఉపేక్షించలేని (జీరో టాలరెన్స్) విధానాన్ని అనుసరించాలని, ఉగ్రవాదానికి సహకరించిన వారిని జవాబుదారీ చేయాలని స్పష్టం చేసింది. ఐక్యరాజ్యసమితి సమగ్ర ఉ గ్రవాద నిరోధక సదస్సు తీర్మానాన్ని త్వరగా ఆమోదించాలని కోరింది.

స్థానిక కరెన్సీలలో చెల్లింపులకు ప్రాధాన్యం బ్రిక్స్ దేశాల మధ్య స్థానిక కరెన్సీలలో చెల్లింపులకు ప్రాధాన్యమివ్వాలని డిక్లరేషన్‌లో సభ్యదేశాలు నిర్ణయించాయి. వాణిజ్య చెల్లింపులు, పెట్టుబడులు వంటివి బ్రిక్స్ సభ్య దేశాల స్థానిక కరెన్సీలలో జరిగేలా.. ఆయా దేశాల చెల్లింపుల వ్యవస్థలను అనుసంధానించాలని పేర్కొన్నాయి. ఈ క్రమంలో 'బ్రిక్స్ పేమెంట్ టాస్క్ ఫోర్స్' పనులను స్వాగతించాయి.

# బ్రిక్స్ సభ్యదేశాల అధినేతలతో ప్రధాని మోడీ సమావేశాలు

## చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో సమావేశం



న్యూఢిల్లీలో జరిగిన బ్రిక్స్ సదస్సు సందర్భంగా చైనా అధ్యక్షుడు శ్రీ జిన్‌పింగ్‌తో ప్రధాని మోదీ సమావేశమయ్యారు. ఆగస్టు-2025 తర్వాత భారత్-చైనా ద్వైపాక్షిక సంబంధాల్లో సాధించిన స్థిరమైన పురోగతిని ఇరువురు నేతలు స్వాగతించారు. భేదాభిప్రాయాలు వివాదాలుగా మారకూడదని, పరస్పర గౌరవం, సున్నితత్వం, ప్రయోజనాలతో ముందుకు సాగాలని ప్రధాని స్పష్టం చేశారు. ద్వైపాక్షిక సంబంధాల అభివృద్ధికి సరిహద్దు ప్రాంతాల్లో శాంతి, ప్రశాంతత చాలా అవసరమని మోదీ పేర్కొన్నారు. సరిహద్దు సమస్యకు న్యాయమైన, పరస్పర ఆమోదయోగ్యమైన పరిష్కారం పట్ల ఇరువురు నేతలు తమ నిబద్ధతను వ్యక్తం చేశారు. సాంస్కృతిక మార్పిడులు, వ్యాపార సంబంధాలు, మెరుగైన రవాణాను మరింతగా ప్రోత్సహించాలని నిర్ణయించారు. వాణిజ్య అసమతుల్యతను పరిష్కరించుకుంటూ, అర్థవంతమైన వాణిజ్య అవకాశాలను సులభతరం చేయాల్సిన అవసరాన్ని ప్రస్తావించారు. 2026 బ్రిక్స్ సదస్సు విజయవంతం చేయడంలో చైనా అందిస్తున్న సహకారానికి ప్రధాని ప్రశంసలు తెలిపారు.

## రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో సమావేశం

18వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు సందర్భంగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్



పుతిన్‌తో భారత ప్రధాని సమావేశమయ్యారు. రాజకీయ, ఆర్థిక, రక్షణ, ఇంధన, అంతరిక్ష తదితర రంగాల్లో ద్వైపాక్షిక సహకారంపై ఇరువురు సమీక్షించారు. 2026 సెప్టెంబరులో భారత్‌లో నిర్వహించే 'ఇన్నోప్రోమ్ ఇండియా' పారిశ్రామిక ప్రదర్శనను ఇరువురు స్వాగతించారు. 2026లో భారత్ అధ్యక్షతన నిర్వహిస్తున్న బ్రిక్స్ సమావేశాల్లో భారత్-రష్యా సహకారంపై విస్తృతంగా చర్చించారు. పశ్చిమ ఆసియా, నల్ల సముద్ర ప్రాంత ఘర్షణల పరిష్కారానికి దౌత్యమే సరైన మార్గమని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. భౌగోళిక రాజకీయ అనిశ్చితుల మధ్య కూడా ఇరు దేశాల వ్యూహాత్మక భాగస్వామ్యం దృఢంగా సాగుతోందని హర్షం వ్యక్తం చేశారు. 24వ భారత్-రష్యా వార్షిక సదస్సుకు హాజరుకావాల్సిందిగా పుతిన్ చేసిన ఆహ్వానాన్ని మోదీ అంగీకరించారు. దౌత్యపరమైన చర్చల ద్వారా పరస్పర సౌలభ్యాన్ని బట్టి ఈ శిఖరాగ్ర సమావేశ తేదీలను నిర్ణయించనున్నారు.

## ఇరాన్ అధ్యక్షుడు మసూద్‌తో సమావేశం




బ్రిక్స్ సదస్సు సందర్భంగా ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియన్‌తో ప్రధాని నరేంద్ర మోదీ సమావేశమయ్యారు. రెండు వారాల వ్యవధిలో (ఆగస్టు 31 ఎస్‌సీఓ సదస్సు తర్వాత) ఇరువురు నేతలు సమావేశం కావడం ఇది రెండో సారి. ద్వైపాక్షిక సంబంధాలతో పాటు బ్రిక్స్‌లో ఇరాన్ ఉన్నతస్థాయి ప్రాతినిధ్యంతో పాల్గొనడంపై ప్రధాని ధన్యవాదాలు తెలిపారు. అభివృద్ధి చెందుతున్న దేశాల మధ్య సహకారం, ఆవిష్కరణలను పెంపొందించడంలో బ్రిక్స్ సామర్థ్యాన్ని మోదీ ప్రస్తావించారు. పశ్చిమాసియాలో తాజా పరిణామాలపై చర్చించి, సమస్యలను దౌత్య మార్గాల ద్వారా పరిష్కరించాలని భారత్ స్పష్టం చేసింది. పశ్చిమాసియా ప్రాంతంలో శాశ్వత శాంతి, సుస్థిరత కోసం నిరంతర ప్రయత్నాలు జరగాలని పేర్కొన్నారు. నౌకాయాన స్వేచ్ఛ, వాణిజ్య భద్రత, సముద్ర నౌకల సిబ్బంది సంక్షేమాన్ని కాపాడటం అత్యవసరమని మోదీ తెలిపారు. బ్రిక్స్‌తో పాటు ఇతర బహుపాక్షిక సంస్థల్లో ఇరుదేశాల మధ్య కొనసాగుతున్న సహకారాన్ని ప్రధాని అభినందించారు.

## ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెరస్‌తో సమావేశం




బ్రిక్స్ సదస్సు నేపథ్యంలో ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెరస్‌తో ప్రధాని మోదీ సమావేశమయ్యారు. భారత్ వరుసగా నాలుగో సారి బ్రిక్స్ అధ్యక్షత వహిస్తున్నందుకు ఐరాస సెక్రటరీ జనరల్ అభినందనలు తెలిపారు. సమకాలీన వాస్తవాలను ప్రతిబింబించేలా ఐరాస భద్రతా మండలిని సంస్కరించాల్సిన అవసరాన్ని నేతలు నొక్కిచెప్పారు. ప్రపంచంలో బహుళ ధ్రువత్వ (మల్టీ–పోలారిటీ) ప్రాముఖ్యతను ఇరువురు నేతలు ప్రధానంగా ప్రస్తావించారు. కొనసాగుతున్న ప్రపంచ ఘర్షణలు, నౌకాయాన స్వేచ్ఛ వంటి కీలక అంశాలపై వారి మధ్య చర్చలు జరిగాయి. సుస్థిరాభివృద్ధి, పునరుత్పాదక ఇంధన పురోగతి అంశాలపై కూడా ఇరువురు నేతలు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. మానవ కేంద్రీకృత కృత్రిమ మేధ, ప్రపంచ ఆహార భద్రత వంటి సమకాలీన సవాళ్లపై చర్చించారు. ఐరాస సెక్రటరీ జనరల్ గుటెరస్ పదవీకాలం విజయవంతంగా పూర్తి కావాలని ప్రధాని మోదీ ఆకాంక్షించారు.

## అబుదాబి యువరాజు ఖలీద్‌తో సమావేశం



18వ బ్రిక్స్ సదస్సు సందర్భంగా అబుదాబి యువరాజు షేక్ ఖలీద్ బిన్ మొహమ్మద్‌తో ప్రధాని సమావేశమయ్యారు. భారత్–యూఏఈ మధ్య రాజకీయ, వాణిజ్య, ఇంధన తదితర రంగాల్లో సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం ప్రాముఖ్యతను స్పష్టం చేశారు. 2026 జనవరిలో యూఏఈ అధ్యక్షుడి భారత పర్యటన, మేలో ప్రధాని మోదీ యూఏఈ పర్యటనను గుర్తుచేసుకున్నారు. బ్రిక్స్ వేదికపై భారత్ అధ్యక్షతన యూఏఈ క్రియాశీలక, నిర్మాణాత్మక భాగస్వామ్యాన్ని ప్రధానమంత్రి అభినందించారు. ఒడిశాలో 11.5 బిలియన్ డాలర్లతో యూఏఈకి చెందిన ఇంటర్నేషనల్ హోల్డింగ్ కంపెనీ అల్యూమినియం ప్రాజెక్టును స్వాగతించారు. ఈ ప్రాజెక్టు ఒడిశాను ప్రపంచ అల్యూమినియం తయారీ కేంద్రంగా తీర్చిదిద్దుతుందని నేతలు ఆశాభావం వ్యక్తం చేశారు. భారత్–యూఏఈ భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో యూఏఈ సార్వభౌమ పెట్టుబడి నిధి ఎల్–ఇమాద్ కీలక పాత్ర పోషిస్తుందని గుర్తించారు. రక్షణ, అంతరిక్షం, అణుశక్తి, సాంకేతికత రంగాల్లో సహకారాన్ని పెంపొందించుకునే అవకాశాలపై ఇరువురు చర్చించారు.

## వియత్నాం ప్రధానితో సమావేశం



న్యూఢిల్లీలో వియత్నాం ప్రధానమంత్రి లె మిన్ హుంగ్‌తో భారత ప్రధాని నరేంద్ర మోదీ సమావేశమయ్యారు. బ్రిక్స్ సదస్సులో వియత్నాం భాగస్వామ్య దేశంగా పాల్గొనడాన్ని ప్రధాని మోదీ సాదరంగా స్వాగతించారు. మే 2026లో వియత్నాం అధ్యక్షుడి పర్యటన ద్వారా పెరిగిన సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్య పురోగతిని సమీక్షించారు. పరస్పర ప్రయోజనాలకు సంబంధించిన వివిధ ప్రాంతీయ, ప్రపంచ అంశాలపై ఇరువురు నేతలు అభిప్రాయాలు పంచుకున్నారు. ఇరుదేశాల మధ్య ఉన్న భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడానికి ఇరువురు నేతలు తమ నిబద్ధతను స్పష్టం చేశారు. భారత్, వియత్నాంలమధ్య ఉమ్మడి సాంస్కృతిక వారసత్వం, నమ్మకం ఆధారంగా బలమైన స్నేహబంధం ఉందని పేర్కొన్నారు. భారతదేశం అమలు చేస్తున్న 'యాక్ట్ ఈస్ట్' (Act East) పాలసీలో వియత్నాం అత్యంత కీలకమైన దేశమని ప్రధాని తెలిపారు. ఆగ్నేయాసియాతో భారతదేశ సంబంధాలను విస్తరించడంలో వియత్నాం ప్రధాన భాగస్వామి అని నొక్కిచెప్పారు.

## మలేషియా ప్రధాని ఇబ్రహీంతో సమావేశం

బ్రిక్స్ సదస్సు సందర్భంగా మలేషియా ప్రధాని డాటో సెరీ అన్వర్ బిన్



ఇబ్రహీంతో ప్రధాని మోదీ సమావేశమయ్యారు. భాగస్వామ్య దేశంగా బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో మలేషియా పాల్గొనడాన్ని అభినందిస్తూ మోదీ ఆత్మీయ స్వాగతం పలికారు. 2026 ఫిబ్రవరిలో ప్రధాని మోదీ మలేషియా పర్యటనలో సాధించిన సానుకూల ఫలితాలను ఇరువురు సమీక్షించారు. వాణిజ్యం, రక్షణ, సెమీకండక్టర్లు, డిజిటల్ ఎకానమీ, విద్య తదితర రంగాల్లో ద్వైపాక్షిక సహకార పురోగతిపై చర్చించారు. సబాలోని కోటా కినాబాలు నగరంలో భారత కాన్సులేట్ జనరల్‌ను ఏర్పాటుచేయడానికి మలేషియా అంగీకరించింది. ఆసియాన్-భారత్ సంబంధాలను బలోపేతం చేయడంలో మలేషియా ఇస్తున్న మద్దతును ప్రధాని మోదీ అభినందించారు. ఇరుదేశాల ఉమ్మడి ప్రయోజనాలకు సంబంధించిన కీలకమైన ప్రాంతీయ, ప్రపంచ పరిణామాలపై అభిప్రాయాలు పంచుకున్నారు. భారత్-మలేషియా సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ఉభయులూ అంగీకరించారు.

## ఇథియోపియా ప్రధాని అహ్మద్ అలీతో సమావేశం



18వ బ్రిక్స్ సదస్సు సందర్భంగా ఇథియోపియా ప్రధాని డాక్టర్ అబియ్ అహ్మద్ అలీతో ప్రధాని మోదీ భేటీఅయ్యారు. ఇరుదేశాల ద్వైపాక్షిక వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసే దిశగా నాయకులిద్దరూ చర్చలు జరిపారు. ఆర్థిక సహకారం, రక్షణ, భద్రత, సామర్థ్య నిర్మాణం లాంటి కీలక రంగాల్లో సాధించిన పురోగతిని సమీక్షించారు. 2025 డిసెంబర్‌లో ప్రధాని మోదీ అడిస్ అబాబాలో జరిపిన చారిత్రాత్మక పర్యటనకు కొనసాగింపుగా ఈ సమావేశం జరిగింది. పరస్పర ప్రయోజనాలు ఉన్న ప్రాంతీయ, అంతర్జాతీయ పరిణామాలపై ఇరు దేశాల నేతలు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. బహుపాక్షిక వేదికల్లో సన్నిహిత సహకారాన్ని కొనసాగించేందుకు ఇరువురు తమ నిబద్ధతను ప్రకటించారు. 18వ బ్రిక్స్ సదస్సులో ఇథియోపియా ప్రాతినిధ్యం వహించడాన్ని ప్రధానమంత్రి మోదీ ప్రత్యేకంగా ప్రశంసించారు. ఇథియోపియా భాగస్వామ్యం అభివృద్ధి చెందుతున్న దేశాల (గ్లోబల్ సౌత్) స్వరాన్ని బలోపేతం చేస్తుందని పేర్కొన్నారు.



## దక్షిణాఫ్రికా అధ్యక్షుడితో సమావేశం

న్యూఢిల్లీలో జరిగిన బ్రిక్స్ సదస్సులో దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రామఫోసాతో ప్రధాని మోదీ భేటీ అయ్యారు. భారత్, దక్షిణాఫ్రికాల మధ్య అన్ని రంగాలలో ద్వైపాక్షిక సహకారం సాధించిన ప్రగతిపై వారిద్దరూ సమీక్షించారు. ఉమ్మడి చారిత్రక పోరాటాలు, సాంస్కృతిక, ఆర్థిక సంబంధాలతో ఇరు దేశాల మధ్య సన్నిహిత బంధం ఉందని పునరుద్ఘాటించారు. ఇరు దేశాల వ్యూహాత్మక భాగస్వామ్యం, పరస్పర ఆసక్తి గల అంతర్జాతీయ అంశాలపై వారు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. బహుపాక్షిక వేదికలలో రెండు దేశాల మధ్య సన్నిహిత సమన్వయం కొనసాగించేందుకు అంగీకారం కుదిరింది. దక్షిణాఫ్రికా నుంచి భారత్‌కు చిరుతలను విజయవంతంగా తరలించిన విషయాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. అంతర్జాతీయ బిగ్ క్యాట్ అలయన్స్‌లో సభ్యత్వం తీసుకోవాల్సిందిగా దక్షిణాఫ్రికాను ప్రధాని మోదీ కోరారు. బ్రిక్స్ సదస్సును విజయవంతం చేయడంతో పాటు ఆత్మీయ ఆతిథ్యం ఇచ్చినందుకు మోదీకి రామఫోసా ధన్యవాదాలు తెలిపారు.

## నైజీరియా ఉపాధ్యక్షులు ముస్తఫాతో సమావేశం




బ్రిక్స్ సదస్సు నేపథ్యంలో నైజీరియా ఉపాధ్యక్షులు జీసీవోఎన్ కాశిం షెట్టిమా ముస్తఫాతో ప్రధాని మోదీ సమావేశమయ్యారు. భారత్, నైజీరియాల బహుముఖ సంబంధాలను సమీక్షించి, వివిధ రంగాల్లో సాధిస్తున్న పురోగతి పట్ల సంతృప్తి వ్యక్తంచేశారు. వాణిజ్యం, రక్షణ, వ్యవసాయం, ఆరోగ్యం, డిజిటల్ టెక్నాలజీ వంటి ముఖ్య రంగాల్లో సహకారంపై ప్రధానంగా చర్చించారు. ఇండియా–నైజీరియా వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడంలో తమనిబద్ధతను పునరుద్ఘాటించారు.గ్లోబల్ సౌత్ ప్రాధాన్యతలు, ఆందోళనలతో పాటు పలు అంతర్జాతీయ అంశాలపై నాయకులు తమ ఆలోచనలను పంచుకున్నారు. బహుపాక్షిక వేదికల్లో అందరికీ ప్రాతినిధ్యం ఉండేలా సమ్మిళిత, బహుళ ధృవ అంతర్జాతీయ వ్యవస్థ కోసం పని చేయాలని స్పష్టం చేశారు. నైజీరియా సామర్థ్య నిర్మాణానికి, ఆర్థిక వృద్ధికీ భారత్ అందిస్తున్న సహకారాన్ని ఉపాధ్యక్షులు ప్రశంసించారు. ఆఫ్రికా దేశాలతో బంధాన్ని మరింత బలోపేతం చేయడానికి భారత్ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ప్రధాని స్పష్టం చేశారు.

## ఉగాండా ఉపాధ్యక్షురాలు జెసికా రోజ్ ఎపెల్ అలుపోతో సమావేశం

బ్రిక్స్ సదస్సులో ఉగాండా ఉపాధ్యక్షురాలు జెసికా రోజ్ ఎపెల్ అలుపోతో ప్రధాని మోదీ ఫలవంతమైన సమావేశం నిర్వహించారు. భారత్, ఉగాండాల ద్వైపాక్షిక సంబంధాలను సమీక్షించి, కీలక రంగాల్లో సహకారాన్ని పెంపొందించుకోవాలని నిర్ణయించారు. సాంకేతిక భాగస్వామ్యాలు, జ్ఞాన వినిమయం, పెట్టుబడులకు మార్గం సుగమంచేసుకోవాల్సిన అవసరాన్ని గుర్తించారు. భారత్, ఉగాండాల మధ్య అభివృద్ధి భాగస్వామ్యం రెండు దేశాలకు మరింత బలవర్ధకమవుతుందని వ్యాఖ్యానించారు. ఉగాండా అభివృద్ధి కోసం ప్రకటించిన 'విజన్ 2040' కార్యాచరణలో భారత్ అండగా నిలుస్తుందని ప్రధాని పునరుద్ఘాటించారు. రెండు దేశాల ప్రజల మధ్య ఉన్న సన్నిహిత సంబంధాలే ఈ భాగస్వామ్యానికి బలమైన పునాది అని నేతలు స్పష్టం చేశారు. అభివృద్ధి చెందుతున్న దేశాల వాణిని వినిపిస్తూ, వాటి ప్రయోజనాల పరిరక్షణకు ఇరుదేశాలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో పాల్గొన్నందుకు ఉపాధ్యక్షురాలు జెసికా రోజ్ ఎపెల్ అలుపోకు ప్రధానమంత్రి ధన్యవాదాలు తెలిపారు.




## ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు ఫెర్డినాండ్ ఆర్.మార్కోస్ జూనియర్‌తో సమావేశం

న్యూఢిల్లీ బ్రిక్స్ సదస్సులో ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు ఫెర్డినాండ్ ఆర్.మార్కోస్ జూనియర్‌తో ప్రధాని సమావేశమయ్యారు. ఆసియాన్' కూటమి అధ్యక్ష హోదాలో ఫిలిప్పీన్స్ బ్రిక్స్ సదస్సులో పాల్గొనడంపై ప్రధానమంత్రి హర్షం వ్యక్తం చేశారు. భారత్–ఫిలిప్పీన్స్ మధ్య అన్ని రంగాలలో ద్వైపాక్షిక సహకార విస్తృతిపై ఇరువురు నాయకులు సంతృప్తి వ్యక్తం చేశారు. రక్షణ, వాణిజ్యం, పెట్టుబడులు, అంతరిక్షం, రైల్వే మౌలిక సదుపాయాలు, ఫిన్‌టెక్ తదితర రంగాల్లో సహకారం పెంచుకోవాలని నిర్ణయించారు. 2025 ఆగస్టులో అధ్యక్షుడు మార్కోస్ భారత పర్యటనలోకుదిరిన వ్యూహాత్మక భాగస్వామ్యం ఆధారంగా సంబంధాలు విస్తృతం చేయాలనుకున్నారు. విపత్తు నిరోధక మౌలిక సదుపాయాల కూటమిలో సభ్యత్వం తీసుకునేందుకు ఫిలిప్పీన్స్ తీసుకున్న నిర్ణయాన్ని ప్రధాని స్వాగతించారు. ప్రస్తుత సమావేశంలో పరస్పర ఆసక్తి ఉన్న వివిధ ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై వారు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. వ్యూహాత్మక భాగస్వామ్యంలోని అన్ని రంగాలలో సహకారాన్ని బలోపేతం చేసేందుకు తమ నిబద్ధతను పునరుద్ఘాటించారు.

# ఆంధ్రప్రదేశ్‌లో ప్రజారోగ్య వ్యవస్థకు భారీ ఊతం



## అధునాతన వైద్య సదుపాయాలను ప్రారంభించిన కేంద్ర మంత్రి జె.పి. నడ్డా

కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ జగత్ ప్రకాష్ నడ్డా సెప్టెంబరు 12 న రాష్ట్రంలో నూతనంగా నిర్మించిన 10 క్రిటికల్ కేర్ బ్లాక్‌లు (సీసీబీలు), 12 ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ లాబొరేటరీలను (ఐపీహెచ్ఎల్) లాంఛనంగా ప్రారంభించారు. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్య విద్యా శాఖ మంత్రి శ్రీ సత్య కుమార్ యాదవ్ తదితర ప్రముఖుల సమక్షంలో ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ నియోజకవర్గాల పార్లమెంట్ సభ్యులు, శాసనసభ, శాసనమండలి సభ్యులు, సీనియర్ ప్రభుత్వ అధికారులు, ప్రముఖ వైద్యులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా ప్రజారోగ్య భద్రత, సంసిద్ధతను మెరుగుపరచాలనే కేంద్ర ప్రభుత్వ బృహత్తర లక్ష్యంలో భాగంగా ఈ నూతన సదుపాయాలను అందుబాటులోకి తీసుకువచ్చారు. కేవలం సాధారణ మౌలిక సదుపాయాల కల్పన మాత్రమే కాకుండా, రోగులు తీవ్ర ప్రాణాపాయ స్థితిలో ఉన్నప్పుడు వారిని రక్షించేందుకు, అలాగే ప్రాణాంతక వ్యాధులు ప్రబలి ప్రజారోగ్య అత్యవసర పరిస్థితులుగా మారకముందే వాటి ముప్పును వేగంగా గుర్తించి నిరోధించేందుకు ఈ కేంద్రాలు అత్యంత కీలకంగా పని చేయనున్నాయని శ్రీ జె.పి. నడ్డా ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

సభను ఉద్దేశించి ప్రసంగించిన కేంద్ర మంత్రి, గడచిన కోవిడ్-19 మహమ్మారి నేర్పిన అత్యంత విలువైన పాఠాలను గుర్తుచేశారు. ఒక సాధారణ ఆరోగ్య అత్యవసర పరిస్థితి ఎంతవేగంగా సామాజిక, ఆర్థిక సంక్షోభంగా మారి, చివరికి దేశవ్యాప్త జాతీయ అత్యవసర పరిస్థితికి దారితీస్తుందో ఆ విపత్తు కళ్లకు కట్టిందన్నారు. "ఆరోగ్య భద్రతే నిజమైన జాతీయ భద్రత" అని కోవిడ్ ప్రపంచానికి స్పష్టం చేసిందని ఆయన నొక్కిచెప్పారు. ఆ సమయంలో సాధారణ ఆసుపత్రులను ఐసోలేషన్ వార్డులుగా మార్చాల్సి రావడం వల్ల, ఇతర సాధారణ అత్యవసర వైద్య సేవలకు తీవ్ర అంతరాయం ఏర్పడిందని గుర్తుచేశారు. ఈ లోపాన్ని అధిగమించి, భవిష్యత్తులో మహమ్మారులను దీటుగా ఎదుర్కొంటూనే, సాధారణ వైద్య సేవలకు ఎలాంటి ఆటంకం కలగకుండా చూసేందుకు ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య మౌలిక సదుపాయాల మిషన్ (పీఎం-అభీమ్) పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా రూపొందించిందని వివరించారు. ఈ పథకం కింద కేవలం ఆసుపత్రుల్లో పడకల సంఖ్యను పెంచడం పైనే కాకుండా, అత్యవసర వైద్య సామర్థ్యం, ఆక్సిజన్ సదుపాయాలు, నిపుణులైన సిబ్బంది, అధునాతన ప్రయోగశాలలను ఏర్పాటు చేయడం లక్ష్యంగా నిర్దేశించుకున్నామన్నారు. ఇందులో భాగంగా, ఆంధ్రప్రదేశ్‌కు నాలుగు కీలక ఆరోగ్య అంశాల అభివృద్ధికోసం ఐదేళ్ల కాలానికి కేంద్రం రూ. 1,271.80 కోట్లను మంజూరు చేసిందని, ఇది కమ్యూనిటీ స్థాయి నుంచి తృతీయ స్థాయి ఆసుపత్రుల వరకు వ్యవస్థను సమగ్రంగా తీర్చిదిద్దే ప్రభుత్వ నిబద్ధతను తెలియజేస్తుందని శ్రీ నడ్డా వివరించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా ప్రారంభమైన 10 క్రిటికల్ కేర్ బ్లాక్‌లు (సీసీబీలు), 12 ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ లాబొరేటరీలు (ఐపీహెచ్ఎల్) రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో నేటినుంచి సేవలందించనున్నాయి. కడప ప్రభుత్వ వైద్య కళాశాల (జీఎంసీ), నెల్లూరు ఏసీఎస్ఆర్ జీఎంసీ, శ్రీకాకుళం జీఎంసీ, విశాఖపట్నం ఏఎంసీ, ఒంగోలు జీఎంసీ, రాజమహేంద్రవరం జీఎంసీ, కర్నూలు కేఎంసీ, విజయవాడ ఎస్ఎంసీలతో పాటు అనకాపల్లి, హిందూపూర్ జిల్లా ఆసుపత్రులలో ఈ సీసీబీలను ఏర్పాటు చేశారు. అదేవిధంగా సీతమ్మపేట, గుంతకల్, పలమనేరు, అగనంపూడి, నందిగామ, చీరాల, అరకు, నరసరావుపేట, బనగానపల్లి, అనపర్తి, తుని, గూడూరు ఏరియా ఆసుపత్రులలో ఐపీహెచ్ఎల్ కేంద్రాలను ప్రజలకు అంకితం చేశారు. పీఎం-అభీమ్ కింద ఆంధ్రప్రదేశ్‌కు మొత్తం 24 సీసీబీలను సుమారు రూ. 606 కోట్ల వ్యయంతో మంజూరు చేయగా, తీవ్ర అనారోగ్యంతో బాధపడే రోగులకు అధునాతన అత్యవసర వైద్యాన్ని స్థానికంగానే అందించేందుకు ఇవి దోహదపడతాయి. మరో వైపు, రూ.32.50 కోట్ల కేటాయింపుతో మంజూరైన 26 ఐపీహెచ్ఎల్ కేంద్రాలు వ్యాధుల నిర్ధారణ, నిఘా, నియంత్రణలో కీలక పాత్ర పోషించ

నున్నాయి. ముప్పును ముందుగానే పసిగట్టకపోతే మహమ్మారులను సమర్థవంతంగా ఎదుర్కోవడం అసాధ్యమని, అందుకే ఈఅధునాతన ప్రయోగశాలలు కేవలం రోగ నిర్ధారణ కేంద్రాలుగా మాత్రమే కాకుండా జాతీయ ఆరోగ్య భద్రతా వ్యవస్థలో అంతర్భాగంగా పని చేస్తాయని ఆయన ఉద్ఘాటించారు.

భారతదేశ ఆరోగ్య రంగంలో వచ్చిన గుణాత్మక మార్పులకు 2017 జాతీయ ఆరోగ్య విధానం ఒక బలమైనపునాది అని కేంద్ర మంత్రి శ్రీ నడ్డా విశ్లేషించారు. 2017కు ముందు దేశంలో ఆరోగ్య సంరక్షణ అనగానే కేవలం జబ్బు పడిన తర్వాత ఇచ్చే చికిత్సపై మాత్రమే దృష్టి కేంద్రీకృతమై ఉండేదని, అయితే ఆ తర్వాత విధానపరమైన మార్పులు తీసుకువచ్చి, నివారణ, ప్రాథమిక, ద్వితీయ, తృతీయ స్థాయి ఆరోగ్య సంరక్షణల మధ్య ఒక పటిష్టమైన అనుసంధానాన్ని తీసుకువచ్చామని ఆయన వివరించారు. ప్రజలందరికీ సమగ్రమైన వైద్యాన్ని అందించాలన్న దృఢ సంకల్పంతో, దేశవ్యాప్తంగా అట్టడుగు స్థాయిలో 1.75 లక్షలకు పైగా ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలను స్థాపించినట్లు గుర్తుచేశారు. ఈ కేంద్రాల ద్వారా ప్రాథమిక ఆరోగ్య సేవలను ప్రజల గడప వద్దకే చేర్చగలిగామని తెలిపారు. ఇప్పటివరకు 42 కోట్లకు పైగా ప్రజలకు మధుమేహం, రక్తపోటు పరీక్షలు, 36 కోట్ల మందికి నోటి క్యాన్సర్, 17 కోట్ల మంది మహిళలకు రొమ్ము క్యాన్సర్, 9 కోట్ల మంది మహిళలకు గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు ఉచితంగా నిర్వహించడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. భవిష్యత్ తరాలను క్యాన్సర్ మహమ్మారి నుంచి రక్షించే లక్ష్యంతో హెచ్‌పివి వ్యాక్సిన్‌ను ప్రవేశపెట్టడం దేశ ఆరోగ్య ముఖ చిత్రంలో ఒక విప్లవాత్మకమైన ముందడుగని ఆయన హర్షం వ్యక్తం చేశారు.

ఆరోగ్య సంరక్షణలో సాంకేతిక పరిజ్ఞానాన్ని, ముఖ్యంగా డిజిటల్ టెక్నాలజీని వినియోగించడంలో భారతదేశం సాధించిన ప్రగతిని మంత్రి ఈ సందర్భంగా ప్రశంసించారు. దేశంలో పుట్టినప్పటి




నుంచి 16 సంవత్సరాల వయస్సు వచ్చే వరకు పిల్లలకు అందించే 12 రకాల అత్యవసర టీకాల వివరాలను 'యూ-విన్' ప్లాట్‌ఫామ్ ద్వారా పూర్తి స్థాయిలో డిజిటలైజ్ చేశామని వెల్లడించారు. మిషన్ ఇంద్రధనుష్ కార్యక్రమం కింద అద్భుతమైన టీకా కవరేజీని సాధించిన ఆంధ్రప్రదేశ్ పనితీరును ఆయన ప్రత్యేకంగా కొనియాడారు. దేశవ్యాప్తంగా ఆరోగ్య సూచికలలో కనిపిస్తున్న అద్భుతమైన మెరుగుదలను ప్రస్తావిస్తూ.. 2023-24 నాటికి ఆసుపత్రులలో జరిగే ప్రసవాల రేటు 90 శాతానికి పైగా పెరిగిందని తెలిపారు. మాతృ మరణాల నిష్పత్తి ప్రపంచవ్యాప్తంగా 48 శాతం తగ్గితే, భారతదేశంలో అది ఏకంగా 86 శాతానికి తగ్గిందని గణాంకాలతో సహా వివరించారు. ఐదేళ్లలోపు పిల్లల మరణాలు దేశంలో 79 శాతం తగ్గగా, క్షయవ్యాధి (టీబీ) వ్యాప్తి 25 శాతం తగ్గిందని స్పష్టం చేశారు. సామాన్యులపై వైద్య ఖర్చుల భారాన్ని గణనీయంగా తగ్గించగలిగామని, సొంత ఖర్చుల వాటా 43.4 శాతానికి పడిపోవడం గర్వకారణమన్నారు. కేవలం 12 ఏళ్ల వ్యవధిలో దేశంలో ఎయిమ్స్‌ల సంఖ్యను 23కి పెంచడం ద్వారా తృతీయ స్థాయి వైద్యాన్ని సామాన్యులకు మరింత చేరువ చేశామన్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రజారోగ్యం పట్ల చూపుతున్న ప్రత్యేక శ్రద్ధను శ్రీ జె.పి. నడ్డా మనస్ఫూర్తిగా అభినందించారు. ముఖ్యంగా ఇంటింటికీ వెళ్లి 41 రకాల ఆరోగ్య పారామితుల పరీక్షలను ఉచితంగా, సులభంగా అందిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక 'సంజీవని' కార్యక్రమం పై ఆయన ప్రశంసల జల్లు కురిపించారు. ఇలాంటి వినూత్న కార్యక్రమాలు ప్రాథమిక ఆరోగ్య వ్యవస్థను మరింత బలోపేతం చేస్తాయని, ఈ సంజీవని నమూనాను జాతీయ స్థాయిలో అమలు చేసే అవకాశాలను కేంద్ర ప్రభుత్వం నిశితంగా పరిశీలిస్తుందని ఆయన హామీ ఇచ్చారు. పీఎం-అభీమ్ ప్రాజెక్టులను వేగవంతంగా పూర్తి చేయడంలో రాష్ట్ర ప్రభుత్వ అధికారుల దార్శనికతను కొనియాడిన మంత్రి, క్షేత్రస్థాయిలో అహర్నిశలు శ్రమిస్తున్న వైద్యులు, నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఆశా ఏఎన్ఎం కార్యకర్తల సేవలను స్మరించుకున్నారు. "మౌలిక సదుపాయాలు, సాంకేతికత కేవలం వనరులను మాత్రమే కల్పిస్తాయి, కానీ మానవత్వం, కరుణ, గౌరవంతో రోగులకు అసలైన వైద్యాన్ని అందించేది మన ఆరోగ్య సిబ్బందే" అని వ్యాఖ్యానించారు. భారతదేశం సాధిస్తున్న అపూర్వ ఆరోగ్య పరివర్తనలో ఆంధ్రప్రదేశ్ భాగస్వామి కావడమే కాకుండా, తన అత్యుత్తమ పద్ధతుల ద్వారా భవిష్యత్తులో దేశ ఆరోగ్య రంగానికి ఒక రోల్ మోడల్‌గా నిలుస్తుందన్న ఆశాభావాన్ని కేంద్ర మంత్రి వ్యక్తం చేశారు.

# పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు ప్రారంభం



దాదాపు మూడు దశాబ్దాల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత కరవు ప్రాంతాల ప్రజల జీవనాధారమైన 'పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు' మొదటి దశ ఆగస్టు 31, 2026న ఘనంగా ప్రారంభమైంది. ఉమ్మడి ప్రకాశం జిల్లా దోర్నాల మండలం గంటావానిపల్లి వద్ద ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ ప్రాజెక్టును జాతికి అంకితం చేశారు. విశేష మేమిటంటే, 1996 మార్చి 5న అప్పటి ముఖ్యమంత్రి హోదాలో చంద్రబాబు నాయుడే ఈ ప్రాజెక్టుకు తొలిసారిగా శంకుస్థాపన చేశారు. ఎన్నో అవాంతరాలు, సవాళ్లను అధిగమించి, సరిగ్గా 30 ఏళ్ల తర్వాత ఆయన చేతుల మీదుగానే తొలిదశ ప్రారంభం కావడం ఒక చారిత్రక ఘట్టం.

ఈ ప్రాజెక్టుకు సాంకేతికంగా ఒక గొప్ప ప్రత్యేకత ఉంది. కృష్ణా నది నుంచి నీటిని ఎత్తిపోసేందుకు ఎటువంటి మోటార్లు, విద్యుత్ అవసరం లేకుండా కేవలం గ్రావిటీ (గురుత్వాకర్షణ) ద్వారానే నీటిని తరలిస్తారు. శ్రీశైలం రిజర్వాయర్ బ్యాక్ వాటర్ (కొల్లంవాగు) నుండి నల్లమల కొండల కింది భాగం నుంచి సుమారు 18.8 కిలోమీటర్ల పొడవైన రెండు భారీ జంట సొరంగాలను (ట్విన్ టన్నెల్స్) ఆధునిక టీబీఎం యంత్రాలతో నిర్మించారు. ఆ జలాలు నేరుగా నల్లమల సాగర్ రిజర్వాయర్ కు చేరుతాయి. 11 ముంపు గ్రామాల (కలునూతల, సుంకేసుల, చింతలముడిపి, బూదుంచర్ల, కాటమరాజు తండా, సాయిరాం నగర్, మెట్టిగొండి, బసవాయిపల్లి, లక్ష్మీపురం, అక్కచెరువు, గొట్టిపాడు) ప్రజలను పునరావాస కాలనీలకు తరలించారు. మొత్తం 7321 నిర్వాసిత కుటుంబాలకు రూ.905 కోట్లు నష్టపరిహారంగా చెల్లించారు. ఈ బృహత్తర ప్రాజెక్టు అంచనా వ్యయం రూ. 10,200 కోట్లు కాగా, కేవలం మొదటి దశ పనులకే ప్రభుత్వం సుమారు రూ. 7,983 కోట్లు ఖర్చు చేసింది.

ఈ ప్రాజెక్టు వల్ల ప్రధానంగా ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, వైఎస్సార్ కడప జిల్లాలకు కృష్ణా జలాలు అందుతాయి. ప్రాజెక్టు పూర్తిగా పూర్తయితే ఈ మూడు జిల్లాల్లోని 30 మండలాల పరిధిలో సుమారు 4.47 లక్షల ఎకరాలకు సాగునీరు లభిస్తుంది. అందులో ప్రకాశం జిల్లాలో అత్యధికంగా 3.36 లక్షల ఎకరాలకు, నెల్లూరు జిల్లా

### ఇచ్చిన మాటను ఇవాళ నెరవేర్చాం : చంద్రబాబు నాయుడు, ముఖ్యమంత్రి



"1996లో నేను శంకుస్థాపన చేసిన ఈ ప్రాజెక్టును, నేడు నా చేతులతోనే జాతికి అంకితం చేయడం నా జీవితంలో మరువలేని అదృష్టంగా భావిస్తున్నాను. ఫ్లోరైడ్ భూతంతో అల్లాడుతున్న ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల ప్రజల దశాబ్దాల కష్టాలకు నేటితో శాశ్వత విముక్తి లభించింది. ప్రాజెక్టు కోసం తమ గ్రామాలను వదులుకున్న నిర్వాసితుల త్యాగాలు వెలకట్టలేనివి, వారందరికీ నష్టపరిహారం అందజేసి ఆదుకున్నాం. రాబోయే రోజుల్లో కృష్ణా జలాలతో రాయలసీమ, పశ్చిమ ప్రకాశం జిల్లాలను ఒక గొప్ప హార్టికల్చర్ (ఉద్యానవన) హబ్‌గా తీర్చిదిద్దుతాం. రైతుల కళ్లలో ఆనందం చూడటమే మా ప్రభుత్వ ప్రధానలక్ష్యం, దశాబ్దాలక్రితం ఇచ్చిన మాటను ఇవాళ నెరవేర్చాం."

### కేంద్ర సహకారంతో ప్రాజెక్టుల పూర్తి : మాధవ్ , భాజపా రాష్ట్ర అధ్యక్షులు



"వెలుగొండ ప్రాజెక్టు ప్రారంభం ఈ మూడు జిల్లాల ప్రజల సుదీర్ఘ పోరాటానికి, ఉద్యమాలకు దక్కిన అద్భుతమైన చారిత్రక విజయం. దశాబ్దాలుగా ప్రజలను పట్టి పీడిస్తున్న ఫ్లోరోసిస్ మహమ్మారి నుండి లక్షలాది మందికి ఈ కృష్ణా జలాలతో శాశ్వత విముక్తి కలగడం అత్యంత ఆనంద దాయకం. రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టుల అభివృద్ధికి, మౌలిక వసతుల కల్పనకు కేంద్ర ప్రభుత్వం పూర్తి శ్రద్ధతో సంపూర్ణ సహకారం అందిస్తోంది. కేంద్ర, రాష్ట్రాల్లో ఉన్న ఎన్డీఏ కూటమి ప్రభుత్వాల సమష్టి కృషితోనే రాష్ట్రంలో పెండింగ్ ప్రాజెక్టులన్నీ ఇలా శరవేగంగా పూర్తవుతున్నాయి. ఈ జలాలతో కరవు ప్రాంత రైతుల తలరాత మారబోతోంది, ఇక్కడి వ్యవసాయ, పారిశ్రామిక రంగంలో నూతన శకం మొదలైంది."



తో 447 మీటర్ల పొడవున నిర్మించిన భారీ అక్విడెక్టు ఈ ప్రాజెక్టుకే తలమానికం. ఈ ఎడమ కాలువ ప్రాజెక్టు నిర్మాణం, భూసేకరణ కోసం ప్రభుత్వం ఇప్పటివరకు సుమారు రూ. 4,192 కోట్లు ఖర్చు చేసింది. రోజుకు దాదాపు 2 టీఎంసీల నీటిని తరలించే సామర్థ్యం దీని సొంతం.

**లబ్ధిపొందే జిల్లాలు, వ్యవసాయం, తాగునీరు :** ఈ ప్రాజెక్టువల్ల ప్రధానం గా తూర్పు గోదావరి, కాకినాడ, కోనసీమ, అనకాపల్లి, విశాఖపట్నం జిల్లాలకు అపారమైన ప్రయోజనం కలుగుతుంది. వ్యవసాయపరంగా చూస్తే, మొత్తం 4 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించా లన్నది లక్ష్యం కాగా, ప్రస్తుత నీటి విడుదలతో తక్షణమే సుమారు 2.87 లక్షల ఎకరాలకు సాగునీరు అందుబాటులోకి వస్తోంది. తాగునీటి విషయానికి వస్తే, ఈ కాలువ ద్వారా సుమారు 9.23 లక్షల మంది జనాభాకు స్వచ్ఛమైన తాగునీరు లభిస్తుంది.

ఉత్తరాంధ్ర ప్రాంతం, ముఖ్యంగా విశాఖ, అనకాపల్లి శివారు ప్రాంతాలు దశాబ్దాలుగా తీవ్రమైన నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నాయి. వర్షాభావ పరిస్థితులతో వ్యవసాయం కుంటుపడటం, వేసవిలో తాగునీటికి కటకటలాడటం ఇక్కడి సాధారణ దృశ్యం. విశాఖలో పెరుగుతున్న పారిశ్రామిక అవసరాలకు కూడా నీటి కొరత తీవ్ర అవరోధంగా ఉండేది. వీటన్నింటికీ చెక్ పెడుతూ, పోలవరం ప్రాజెక్టు, ఎడమ కాలువ పనులకు 2004లోనే అప్పటి ప్రభుత్వం అంకురార్పణ చేయగా, ఎన్నో అడ్డంకులు, సవాళ్లను అధిగమించి ఎట్టకేలకు 2026 సెప్టెంబర్ మొదటివారంలో ఈ ఎడమ కాలువ పనులు పూర్తి చేసుకుని, నీటి విడుదలతో ప్రారంభోత్సవం జరుపుకుంది.

# ఘనంగా పోలవరం ఎడమ కాలువ ప్రారంభం

ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల స్వప్నమైన పోలవరం ప్రాజెక్టు ఎడమ కాలువ (లెఫ్ట్ మెయిన్ కెనాల్) నిర్మాణం పూర్తి చేసుకుని, గోదావరి జలాలతో పరవళ్లు తొక్కుతోంది. సెప్టెంబర్ 2026లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గోదావరి జలాలను ఈ కాలువ ద్వారా లాంఛనంగా విడుదల చేసి, ప్రాజెక్టును ఉత్తరాంధ్ర ప్రజలకు అంకితం చేశారు.

**ప్రత్యేకత, పూర్తి వివరాలు, ఖర్చు :** పోలవరం ప్రాజెక్టు నుంచి ఉత్తరాంధ్రకు గోదావరి నీటిని తరలించేందుకు నిర్మించిన ఈ ఎడమ కాలువ పొడవు సుమారు 213 కిలోమీటర్లు. తూర్పు కనుమలను చీల్చుకుంటూ, బండరాళ్లను పగులగొడుతూ సాగిన ఈ ఇంజినీరింగ్ అద్భుతంలో ఎన్నో సొరంగాలు, అక్విడెక్టులు నిర్మించారు. ఇందులో ప్రధానంగా ఏలేరు నది కింద నుంచి నిర్మించిన సైఫన్ వ్యవస్థ, అలాగే తాండవ నదిపై 6 వెంట్ల

లో 84 వేల ఎకరాలకు, కడప జిల్లాలో 27,200 ఎకరాలకు నీరందుతుంది. తాగునీటి విషయానికి వస్తే, మొత్తం ప్రాజెక్టు ద్వారా ఫ్లోరైడ్ ప్రభావిత ప్రాంతాల్లోని సుమారు 15 లక్షల నుండి 23 లక్షలమంది జనాభాకు స్వచ్ఛమైన నీరు లభిస్తుంది. ప్రస్తుతం ప్రారంభించిన మొదటి దశలో నల్లమల సాగర్‌లో 10.70 టీఎంసీల నీటిని నిల్వ చేయడం ద్వారా 1.19 లక్షల ఎకరాలకు

## వెలుగొండ ప్రాజెక్టు ప్రారంభం

సాగునీరు అందనుండగా, 4 లక్షల మంది దాహార్తి తీరనుంది.

పశ్చిమ ప్రకాశం, మార్కాపురం లాంటి ప్రాంతాలు దశాబ్దాలుగా తీవ్రమైన నీటిఎద్దడిని ఎదుర్కొంటున్నాయి. సరైన వర్షాలు లేక పంటలు పండక రైతులు ఉపాధి కోసం వలసల బాట పట్టేవారు.

భూగర్భ జలాల్లో ఫ్లోరైడ్‌శాతం అత్యధికంగా ఉండటం వల్ల, ఆ నీటిని తాగి ఇక్కడి ప్రజలు ఫ్లోరోసిస్ మహమ్మారి బారిన పడి తీవ్ర అనారోగ్యాల పాలయ్యేవారు. 1978లో మాజీ ఎమ్మెల్యే పూల సుబ్బయ్య ఈ ప్రాంతానికి కృష్ణా జలాలు తేవాలని పెద్ద ఎత్తున ఉద్యమించారు. ఆ పోరాటాల ఫలితంగానే రూపుదిద్దుకున్న ఈ అంకురార్పణ, నేడు ఫలించి ఫ్లోరైడ్ రహిత నీటిని అందిస్తోంది.

# పులివెందులలో కూటమి గెలిస్తే జగన్ రాజీనామా చేయాలి



## మీడియా సమావేశంలో ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి డిమాండ్

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పులివెందులలో ఎన్డీయే కూటమి విజయం సాధిస్తే వైఎస్సార్సీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి, ఎంపీ అవినాష్ రెడ్డి తమ పదవులకు తక్షణమే రాజీనామా చేయాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి నేరుగా సవాల్ విసిరారు. ముందుగా తనపై ఉన్న 31 సీబీఐ, ఈడీ కేసులపై సమాధానం చెప్పిన తర్వాతే జగన్ ప్రజా స్వామ్యం, విచారణల గురించి మాట్లాడాలని మండిపడిన ఆయన, ఎన్డీయే ప్రభుత్వ సుపరిపాలనతో రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్సీపీని పూర్తిగా తుడిచి పెడతామని ధీమా వ్యక్తంచేశారు. భాజపా నాయకులు షేక్‌బాజీ, రాజేష్‌రెడ్డిలతో కలసి విలేకరుల సమావేశంలో ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ త్వరలో జరగబోయే మున్సిపాలిటీ, స్థానిక సంస్థల ఎన్నికలను పురస్కరించుకుని వైఎస్సా ర్సీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి తన పార్టీ శ్రేణులకు ఇస్తున్న ఆదేశాలపై ఘాటుగా స్పందించారు. శాసనసభకువచ్చి ప్రజా సమస్యలపై మాట్లాడే ధైర్యంలేని జగన్, స్థానిక ఎన్నికల్లో సరిగా పని చేయకపోతే నాయకుల టికెట్లు రద్దుచేస్తానని బెదిరించడం హాస్యాస్పదమని వ్యాఖ్యానించారు. 2021 స్థానిక ఎన్నికల్లో అక్రమాలు, అరాచకాలతో ప్రజా స్వామ్యాన్ని ఖూనీ చేసిన జగన్‌కు ప్రజాస్వామ్య సూత్రాల గురించి మాట్లాడే అర్హత లేదన్నారు.

డీఎస్సీ, ఏపీపీఎస్సీ పరీక్షలపై సీబీఐ విచారణ కోరుతూ ధర్నాలు చేస్తున్న జగన్, ముందుగా తనపై నమోదైన 31 సీబీఐ, ఈడీ కేసులపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అమికస్ క్యూరీ నివేదిక ప్రకారం జగన్‌పై ఉన్న 11 సీబీఐ, 9 ఈడీ కేసులతో పాటు సుప్రీంకోర్టు పరిధిలోని మొత్తం 31 కేసులు నిజమో కాదో తేల్చాలని, ఆ కేసులు నిజమైతే ఆయన రాజకీయాలకే అనర్హుడని స్పష్టం చేశారు. తనపై ఉన్న కేసుల తీవ్రతను దాచి పెడుతూ వేరే అంశాలపై సీబీఐని అడగడం పచ్చి అవకాశవాదమని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. వైఎస్సార్సీపీ హయాంలో జరిగిన నేరాలు, అవినీతి, స్కాములను వరుసగా బయటపెట్టిన ఆదినారాయణ రెడ్డి... సొంత బాబాయి వివేకానందరెడ్డి దారుణ హత్య వెనుక ఉన్న కిరాతకాన్ని, ఆ తర్వాత ఆరు గంటల పాటు సాగించిన గుండెపోటు నాటకాన్ని వివరంగా ఎండగట్టారు. రూ.40 కోట్ల డీల్, దేవిరెడ్డి శంకర్ రెడ్డి, గంగిరెడ్డిల పాత్ర, దస్తగిరి బ్యాంక్ అకౌంట్లో దొరికిన రూ.29 లక్షల నగదు సాక్ష్యాలతో సహా సీబీఐ దర్యాప్తులో బయటపడ్డాయని, ఈ హత్య కేసులో జగన్ తమ్ముడు, ఎంపీ అవినాష్ రెడ్డి కీలక ముద్దాయిగా ఉన్నారని గుర్తుచేశారు. తిరుమల లడ్డు కల్తీ, లిక్కర్ స్కామ్, ఈడీ దాడుల్లో మాజీ మంత్రి కారుమూరు నాగేశ్వరరావు, ఆయన కుమారుడి అరెస్టులు జగన్ అవినీతి పాలనకు నిదర్శనమని ధ్వజమెత్తారు. "ఇందు గలడందు లేదని" అన్నట్లు జగన్ పాలనలో అవినీతి లేని చోటంటూ లేదని విమర్శించారు. మరొకవైపు, ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ప్రగతి శకానికి నాంది పలికిందని కొనియాడారు. అంతర్జాతీయంగా యుద్ధాలు, సంక్షోభాల వల్ల ధరలు పెరిగినా, దేశంలో నిత్యావసరాల ధరలను అదుపులో ఉంచుతూ మోదీ ప్రభుత్వం అద్భుత పాలన అందిస్తోందన్నారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను నిలుపుదల చేస్తూ కేంద్ర ప్రభుత్వం రూ.11,400 కోట్లు కేటాయించిందని, జమ్మలమడుగులో జేఎస్ డబ్ల్యూ స్టీల్ ప్లాంట్ పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. గ్రీన్ ఎనర్జీ రంగంలో ఏపీకి 160 మెగావాట్లు, జమ్మలమడుగుకు 20 మెగావాట్ల కేటాయింపులతో 24 గంటల త్రీ–ఫేజ్ ఉచిత విద్యుత్ అందిస్తు న్నామని వివరించారు. అమృత పథకం, జలజీవన్ మిషన్, 25 లక్షల ఇళ్ల నిర్మాణం, టిడ్కో ఇళ్లు, రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా మార్చేందుకు మదనపల్లెలో రూ.40,000 కోట్ల కేంద్ర సాయం, రూ.60,000 కోట్ల ప్రైవేట్ పెట్టుబడులతో కూడిన ప్రాజెక్టులు, తల్లికి వందనం, ఉచిత బస్సు ప్రయాణం, అన్నదాత సుఖీభవ వంటి పథకాలే కూటమికి శ్రీరామరక్ష అని ప్రకటించారు.



# ఉగ్రవాదం,లవ్ జిహాద్ వంటి నేరాలపై ఉక్కుపాదం మోపాలి



కాకినాడకు చెందిన పంచాయతీరాజ్ ఏఈ నూక రాజు కుటుంబం విషాద ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని భాజపా రాష్ట్ర అధ్యక్షులు శ్రీపీవీఎన్ మాధవ్ డిమాం డ్ చేశారు. ఈ ఘటనలో ప్రధాన ఆరోపణలు ఎదుర్కొంటున్న షేక్ సాదిక్ ఖాన్‌ను విచారించి చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని, అతడికి సహకరించిన వారిని కూడా గుర్తించి విచారించా లని కోరారు. ఏఈ నూకరాజు కుటుంబం ఆత్మహ త్యకు ముందు రాసిన లేఖలో సాదిక్ ఖాన్‌పై తీవ్ర మైన ఆరోపణలు చేసినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైన అంశాలను ప్రస్తావిస్తూ, ఈ కేసును సాధా రణ ప్రేమ వ్యవహారం లేదా ఆర్థిక వివాదంగా పరి గణించరాదని శ్రీమాధవ్ అన్నారు. బ్లాక్‌మెయిల్, బెదిరింపులు, ఆర్థిక దోపిడీ, బలవంతపు మత మార్పిడి వంటి ఆరోపణలపై అన్ని కోణాల్లో లోతైన దర్యాప్తు జరగాలని డిమాండ్ చేశారు.

**నేరం ఏదైనా నేరంగానే చూడాలి**

ప్రేమ పేరుతో మోసం, బ్లాక్‌మెయిల్, ఆస్తుల కోసం బెదిరింపులు, వ్యక్తిగత సమాచారాన్ని దుర్వినియోగం చేయడం, హత్యకు సంబంధించి న ఆరోపణలు వంటి అంశాలు వెలుగులోకి వస్తే వాటిని అత్యంత తీవ్రంగా పరిగణించాలని మాధ వ్ అన్నారు. సాదిక్ ఖాన్‌పై బాధిత కుటుంబ సభ్యులు చేసిన ఆరోపణలు, నూకరాజు కుటుం బం రాసిన లేఖ, ఇతర ఫిర్యాదుల ఆధారంగా ప్రతి అంశాన్ని శాస్త్రీయంగా పరిశీలించాలని కోరారు.

**డీజీపీ, హోంమంత్రి సమాధానం చెప్పాలి**

రాష్ట్రంలో మహిళలు, యువతులు వేధింపులకు గురవుతున్న ఘటనలపై పోలీసు శాఖ ఎలాంటి చర్యలు తీసుకుంటుందో రాష్ట్ర డీజీపీ, హోంశాఖ మంత్రి ప్రజలకు వివరించాలని పీవీఎన్ మాధవ్ డిమాండ్ చేశారు. ఇప్పటివరకు ఇలాంటి ఘటన లపై వచ్చిన ఫిర్యాదులు ఎన్ని? ఎన్ని ఎఫ్ఐఆర్ లు నమోదయ్యాయి? ఎన్ని కేసుల్లో దర్యాప్తు పూర్తయింది? ఎన్ని కేసుల్లో నిందితులపై చర్యలు తీసుకున్నారు? వంటి వివరాలను రాష్ట్ర ప్రభు త్వం వెల్లడించాలని కోరారు.

బాధితులు పోలీస్ స్టేషన్‌కు వెళ్లినప్పుడు వారి ఫిర్యాదును సీరియస్‌గా తీసుకోవాలని, కౌన్సెలిం గ్ పేరుతో కేసులను నీరుగార్చే విధానం ఉండ కూడదని అన్నారు. బాధితుల వ్యక్తిగత గోప్యత, గౌరవాన్ని కాపాడుతూ వారికి తక్షణ రక్షణ కల్పించాలని సూచించారు.

**పోలీసు మెట్లు ఎక్కుతాం**

మహిళలు, బాలికల భద్రత విషయంలో ప్రభు త్వం నిర్లక్ష్యంవహిస్తే భాజపా చూస్తూ ఊరుకోద ని మాధవ్ స్పష్టం చేశారు. నేరస్థుల మతం, కులం, రాజకీయ పరిచయాలు చూడకుండా చట్టం కఠి నంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. అక్రమ వసూళ్లు, బ్లాక్‌మెయిల్, బలవం తపు మత మార్పిడి, హింస, ఉగ్రవాద సంబంధా లపై అనుమానాలు ఉన్న ప్రతి అంశాన్ని పోలీసు లు లోతుగా దర్యాప్తు చేయాలని కోరారు.

కాకినాడ, పెద్దాపురం ప్రాంతాల్లో గతంలో ఉగ్ర వాద సంస్థలతో సంబంధాలున్న వ్యక్తుల అరెస్టు ల నేపథ్యంలో కూడా భద్రతా సంస్థలు అప్రమ త్తంగా ఉండాలని అన్నారు. అయితే ఏ వ్యక్తిపై నైనా ఉగ్రవాద సంబంధాల ఆరోపణలను నిర్ధా రిత ఆధారాల ఆధారంగానే దర్యాప్తు చేసి, చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

**లవ్ జిహాద్ పేరుతో నేరాలకు అవకాశం ఉండకూడదు**

లవ్ జిహాద్ పేరుతో జరుగుతున్నాయని ఆరోపణ లు ఎదుర్కొంటున్న ఘటనలపై ప్రభుత్వం సమగ్ర అధ్యయనం చేయాలని మాధవ్ కోరారు. పరిచ యం పెంచుకోవడం, వ్యక్తిగత సమాచారాన్ని సేక రించడం, బ్లాక్‌మెయిల్ చేయడం, ఆర్థికంగా దోచు కోవడం, బెదిరింపులకు పాల్పడటం వంటి నేరపూ రిత పద్ధతులు ఎక్కడ కనిపించినా వాటిని కఠినం గా అడ్డుకోవాలని అన్నారు.

జిమ్‌లు, స్పోర్ట్స్ అకాడమీలు, సెలూన్లు, కార్యా లయాలు, షాపింగ్ మాల్స్ తదితర ప్రాంతాల్లో మహిళలు, బాలికల భద్రతకు అవసరమైన అవగా హన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. యు-వతకు సైబర్ బ్లాక్‌మెయిల్, వ్యక్తిగత ఫొటోల దుర్వినియోగం, ఆన్‌లైన్ వేధింపులపై ప్రత్యేక అవగాహన కల్పించాలన్నారు.

**న్యాయం జరిగే వరకు పోరాటం**

ఏఈ నూకరాజు కుటుంబం ఎదుర్కొన్న విషాదం అత్యంత బాధాకరమని పీవీఎన్ మాధవ్ అన్నా రు. ఈ ఘటనకు దారితీసిన ప్రతి కారణాన్ని వెలికితీసి, బాధ్యులందరిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. "బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా, కేసులోని ప్రతి కోణం వెలుగులోకి వచ్చేలా దర్యాప్తు జరగాలి. నేరస్థుల కు రాజకీయ, సామాజిక, ఆర్థిక పలు కుబడి ఏదైనా చట్టం ముందు సమానమే. మహి ళలు, బాలికల భద్రతకు భరోసా కల్పించడంలో ప్రభుత్వం విఫలమైతే భాజపా రాష్ట్రవ్యాప్తంగా పోలీసు మెట్లు ఎక్కి ప్రజల తరపున పోరాడు తుంది. ఉగ్రవాదం, నేరాలు, బ్లాక్‌మెయిల్, బలవంతపు మత మార్పిడి వంటి అంశాలపై ఉ క్కుపాదం మోపాలి" అని పీవీఎన్ మాధవ్ రాష్ట్ర కార్యాలయం నుంచి విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు

# నూకరాజు కుటుంబానికి న్యాయం అందించాలి

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి వల్లూరు జయప్రకాశ్ నారాయణ పత్రికా సమావేశంలో మాట్లాడుతూ... ఏఈ నూకరాజు కుటుంబానికి జరిగిన విషాదకర సంఘటనపై తక్షణమే బాధితులకు చట్టపరమైన న్యాయం అందించాలని డిమాండ్ చేశారు. నిందితుడు సాదిక్ ఖాన్‌పై నమోదైన మోసం, బ్లాక్‌మెయిల్, ఆర్థిక దోపిడీ, బెదిరింపులు, ఆస్తులపై ఒత్తిడి, బలవంతపు మతమార్పిడి యత్నాలతో పాటు కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్న "లవ్ జిహాద్" కోణంపై పారదర్శకంగా, శాస్త్రీయంగా సమగ్ర దర్యాప్తు జరపాలని స్పష్టం చేశారు. కాకినాడ,



## మీడియా సమావేశంలో భాజపా ముఖ్య అధికార ప్రతినిధి జయప్రకాష్‌రెడ్డి డిమాండ్

పెద్దాపురం వంటి సున్నిత ప్రాంతాల్లో గతంలో వచ్చిన ఉగ్రవాద సంబంధాల సమాచారాన్ని దృష్టిలో ఉంచుకుని నిఘా వ్యవస్థను బలోపేతం చేయాలని, నిందితుడికి సహకరించిన వారిపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో మహిళలు, బాలికలపై వచ్చిన ఫిర్యాదులు, నమోదైన ఎఫ్.ఐ.ఆర్లు, అరెస్టులు, చార్జ్ షీట్లు, సైబర్ బెదిరింపులపై పోలీసు యంత్రాంగం తీసుకున్న చర్యలపై రాష్ట్ర డీజీపీ హోంమంత్రి స్పష్టమైన సమాధానం చెప్పాలని కోరారు. ఫిర్యాదు చేయడానికి పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితుల క్యారెక్టర్‌ను ప్రశ్నించే ధోరణిని వీడి, వారి భద్రత, గోప్యతను కాపాడాలని, అలాగే జిమ్‌లు, సెలూన్లు, బ్యూటీ పార్లర్లు, విద్యా సంస్థల్లో పరిచయాల ద్వారా జరిగే మోసాలపై యువతలో ప్రత్యేక అవగాహన పెంచాలని డిమాండ్ చేశారు.

**రాష్ట్ర రాజకీయ - సంస్థాగత** కార్యాచరణపై మాట్లాడుతూ... రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ప్రతి గ్రామం, మండలం, పట్టణం, నగరంలో తన సొంత బలాన్ని పెంచుకుంటూ ప్రతి స్థాయిలో నూ పోటీ చేయడానికి సిద్ధమవుతోందని ప్రకటించారు. 2024 ఎన్నికల్లో రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా టిడిపితో కలిసి కూటమిగా ఎన్నికలకు వెళ్లినప్పటికీ, రాబోయే రోజుల్లో "ప్రతి గ్రామంలో భాజపా – ప్రతి స్థాయిలో భాజపా అనే ప్రధాన లక్ష్యంతో ముందుకు సాగుతామన్నారు. గ్రామ పంచాయతీ వార్డు స్థాయి నుండి ఎంపి టిసి, జడ్పిటిసి (ZPTC), మున్సిపల్ కౌన్సిలర్లు, కార్పొరేటర్ల స్థానాలతో పాటు సముచిత సంఖ్యలో మున్సిపల్ చైర్మన్లు, మేయర్లు, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పదవులను సాధించడమే భాజపా ధ్యేయమని స్పష్టం చేశారు. దీనికోసం ప్రతి నియోజకవర్గం లో బూత్ స్థాయి నుండి నూతన నాయక త్వాన్ని తయారు చేయడం, యువతను, మహిళలను విస్తృతంగా భాగస్వామ్యం చేయడం, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ భాజపా తన సంస్థాగత బలాన్ని క్షేత్రస్థాయిలో మరింత దృఢంగా పునర్నిర్మి స్తుందని వెల్లడించారు.

రాష్ట్ర పునర్నిర్మాణంలో కేంద్ర ప్రభుత్వ సహకారాన్ని వివరిస్తూ... ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వానికి, ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో నిధులు, ప్రాజెక్టులు అందిస్తోందని తెలిపారు. 2026-27 ఆంధ్రప్రదేశ్ బడ్జెట్‌లో అమరావతి రాజధాని అభివృద్ధికి రూ.6,000 కోట్లు, పోలవరం జాతీయ ప్రాజెక్టుకు రూ.6,105 కోట్లు కేటాయించడంతో పాటు, అమరావతిలో కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు, నివాసాల నిర్మాణానికి 2026 లో కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలపడం ఇందుకు నిదర్శనమని గుర్తుచేశారు. అలాగే రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నట్లుగా కేంద్ర-రాష్ట్ర సమన్వయంతో 2026-27 సంవత్సరానికి రికార్డు స్థాయిలో రూ.185.75 కోట్ల ఆయుష్ (AYUSH) యాక్షన్ ప్లాన్‌కు ఆమోదం లభించిందన్నారు. జాతీయ రహదారులు, రైల్వేలు, పోర్టులు, విమానాశ్రయాల అభివృ ద్ధిలో భాజపా కేంద్రానికి – రాష్ట్రానికి మధ్య ఒక బలమైన వారధిగా పనిచేస్తోందని, కేంద్ర సహాయాన్ని ప్రతిగ్రామానికి, ప్రతి కుటుంబానికి చేరేలా చూడటమే భాజపా లక్ష్యమని "ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి – భాజపా లక్ష్యం, కేంద్ర – రాష్ట్ర సమన్వయం – భాజపా బాధ్యత" అని పేర్కొన్నారు.

# హిందూ మహిళలను లక్ష్యంగా చేసుకుని కుట్ర



## మీడియా సమావేశంలో టిటిడి పాలక మండలి సభ్యులు భానుప్రకాష్‌రెడ్డి ఆరోపణ

శతాబ్దాల క్రితం మొఘలుల దాడుల నుంచి నేటి 'లవ్ జిహాద్' వరకు హిందూ సనాతన ధర్మంపై రకరకాల రూపాల్లో దాడులు జరుగుతున్నాయని తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యుడు, భాజపా నాయకులు భానుప్రకాశ్ రెడ్డి తీవ్ర ఆందోళన వ్యక్తంచేశారు. కేరళలో చోటుచేసుకు న్న 'కేరళ ఫైల్స్' దుస్థితి నేడు కాకినాడకూ వ్యాపించిందని, లవ్ జిహాద్ పేరుతో అమాయక హిందూ మహిళలను లక్ష్యంగా చేసుకుని, లక్ష లాది రూపాయల ఆశలు చూపి కుట్రపూరితంగా ట్రాప్ చేస్తున్నారని ఆరోపించారు. కాకినాడలో సాదిక్ అనే వ్యక్తి వేధింపుల తాళలేక సౌజన్య ఆమె కుటుంబ సభ్యులు నదిలో దూకి ఆత్మ హత్యకు పాల్పడటం అత్యంత విషాదకరమని, ఈ ఘటన యావత్ దేశాన్ని ఎంతగానో కదిలించివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. మానసిక వేధింపులు, బ్లాక్‌మెయిలింగ్‌కు గురవుతున్న బాధిత మహిళలు ఎవరూ ధైర్యాన్ని కోల్పోయి ప్రాణాలు తీసుకోవద్దని, అలాంటి దుర్మార్గులను రోడ్డుపై నిలబెట్టి ఎదిరించాలని పిలుపునిచ్చారు. త్రేతాయుగంలో సీతమ్మను కాపాడేందుకు శ్రీరాముడు తోడైనట్లు, దుష్టశిక్షణ కోసం పరశురాముడు గొడ్డలి ఎత్తిన స్ఫూర్తితో.. నేటి కలియుగంలో బాధిత కుటుంబాలకు అండగా నిలబడేందుకు భారతీయ జనతా పార్టీ సిద్ధంగా ఉందని, సనాత న ధర్మాన్ని, మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడు కోవడానికి ఎల్లప్పుడూ ముందుండి పోరాడుతామని హామీ ఇచ్చారు.

రాష్ట్రంలోని ఎన్డీయే ప్రభుత్వం ఈ వ్యవహారాన్ని అత్యంత తీవ్రంగా పరిగణించి, సాదిక్ లాంటి రాక్షస ప్రవృత్తి కలిగిన నేరస్థులపై చట్టపరంగా అత్యంత కఠినమైన చర్యలు తీసుకోవాలని భాను ప్రకాశ్ రెడ్డి డిమాండ్ చేశారు. ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడే వారిపై విచారణ వేగవంతం చేసేందుకు తక్షణమే ఫాస్ట్‌ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేసి, బాధితులకు వేగంగా న్యాయం జరిగేలా చూడాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, భాజపా రాష్ట్ర నాయకత్వానికి విజ్ఞప్తి చేశారు. గంజాయి నిర్మూలనకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లే, లవ్ జిహాద్, సైబర్ బ్లాక్ మైలింగ్, బలవంతపు మతమార్పిడి ఉచ్చులను అరికట్టడానికి రాష్ట్ర డీజీపీ నేతృత్వంలో ప్రత్యేక 'టాస్క్ ఫోర్స్' మానిటరింగ్ టీమ్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. బాధితుల వివరా లు సంపూర్ణంగా గోప్యంగా ఉంచుతూ, వారికి నైతిక భరోసా న్యాయ సహాయం అందించడానికి త్వరలోనే ఒక ప్రత్యేక 'టోల్ ఫ్రీ నెంబర్'ను అందుబాటులోకి తెచ్చేలా రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడతామన్నారు.

'యత్ర నార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవతాః' అనే సాంప్రదాయం ఉన్న ఈ పవిత్ర గడ్డపై మహిళల భద్రతకు, గౌరవానికి భంగం కలిగిస్తే సహించేది లేదని స్పష్టం చేశారు.

గత 2019-2024 వైకాపా పాలనలో జగన్మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్‌ను 'అన్నపూర్ణ ప్రదేశ్' నుంచి 'అన్యమత ప్రదేశ్'గా మార్చేందుకు దుర్మార్గమైన ప్రయత్నాలు చేశారని భాను ప్రకాశ్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

ఆ సమయంలో హిందూ దేవాలయాలపై దాడులు, విగ్రహాల ధ్వంసం, రథాల దగ్ధం వంటి అనేక అపచారాలు జరిగాయని, వైకాపా ముఖ్య నేత విజయసాయిరెడ్డి ఇటీవల చేసిన వ్యాఖ్యలే ఇందుకు ప్రత్యక్ష నిదర్శనమని పేర్కొన్నారు. అధికారంలో ఉన్నప్పుడు మౌనంగా ఉండి, పదవి పోయాక బయటకు వచ్చి మాట్లాడటం వల్ల ఉపయోగం లేదని ఎద్దేవాచేస్తూ, అన్యాయం జరిగినప్పుడే అంతర్గతంగా నిలదీసే నిజాయితీ ఉండాలని హితవు పలికారు. సనాతన ధర్మానికి ముప్పు తలపెట్టాలని లేదా సమాజంలో అలజడులు సృష్టించాలని చూసే ఏ శక్తినైనా ఉపేక్షించకుండా తిప్పికొట్టడానికి భాజపా కంకణబద్ధులై ఉందని స్పష్టం చేశారు. ప్రస్తుతం ఉన్న కూటమి ప్రభుత్వం సనాతన ధర్మ పరిరక్షణతో పాటు, బాధిత కుటుంబాల వెన్నంటి ఉంటూ నేరస్థులకు చట్టపరిధిలో కఠిన గుణపాఠం చెబుతుందని పత్రికా సమావేశంలో పునరుద్ఘాటించారు.

★★★

# స్థానిక సంస్థల ఎన్నికలపై మడమ తిప్పిన జగన్




స్థానిక సంస్థల ఎన్నికలు, ఏకగ్రీవాల విషయంలో జగన్మోహన్ రెడ్డి వైఖరి ఊసరవెల్లి రంగులు మార్చినట్లుగా ఉందని యామిని శర్మ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. భాజపా రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీమతి సాధినేని యామిని శర్మ మీడియా సమావేశంలో మాట్లాడుతూ... 2021లో అధికారంలో ఉన్న పుడు ఏకగ్రీవాలు "ప్రజాస్వా మ్యానికి మకుటాలు" అని, గ్రామాభివృద్ధికి సోపానా లని ప్రభుత్వం తరపున ఫుల్ పేజీ ప్రకటన లు ఇచ్చి రూ.5 లక్షల నుండి రూ.20 లక్షల వరకు నజరానాలు ప్రకటించిన జగన్, నేడు ప్రతిపక్షంలోకి రాగానే అదే ఏకగ్రీవాలను "డిక్టేటర్‌షిప్", ప్రజాస్వామ్య కూనీ అని అన డం ఆయన పచ్చి అవకాశవాద రాజకీయాల కు అద్దం పడుతోందన్నారు. ఒకవేళ ఏక గ్రీవం చేస్తే సొంత పార్టీ ఇంచార్జులకే టికెట్లు ఇవ్వనని భయభ్రాంతులకు గురి చేయడం ఆయన ఓటమి భయానికి నిదర్శనమని విమ ర్శించారు. గత ఐదేళ్ల వైకాపా పాలనలో భాజపా, టిడిపి, జనసేన మహిళా కార్యకర్త లపై కత్తులతో దాడులు చేసి, నామినేషన్లు వేయకుండా రక్తసిక్తం చేసిన జగన్ రూల్ అసలైన నియంతృత్వమని దుయ్యబట్టారు. చట్టసభలకు వెళ్లి ప్రజా సమస్యలపై మాట్లా డకుండా రోడ్లపైకి వస్తామనడం విడ్డూర మని, అభివృద్ధి ని కోరుకుంటున్న ప్రజలు రాబోయే స్థానిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమికే మళ్లీ తగిన పెద్దాపూర్వం తీర్పునిస్తారని ధీమా వ్యక్తం చేశారు. వైకాపా నేత విజయసాయిరెడ్డి వ్యాఖ్యలపై స్పంది స్తూ... వైసిపి అధికారంలో ఉన్నప్పుడు 200కు పైగా హిందూ దేవా లయాలపై దాడులు జరుగుతున్నా, విచ్చలవిడిగా బలవంతపు మత మార్పిడులు సాగుతున్నా మౌనంగా ఉండి, ప్రభుత్వం చేసిన అవినీతి కుట్రల్లో భాగస్వామి అయిన ఆయన, నేడు పెద్ద తులసి మొక్కలా నటిస్తూ డ్రామాలు ఆడటం విడ్డూరంగా ఉందని మండిపడ్డారు. కాకి నాడలో సౌజన్య అనే యువతి కుటుంబం బలవంతపు మతమార్పిడి, భౌతిక దాడుల వేధింపులతో ఆత్మహత్య చేసుకున్న ఘటనపై భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి గారి ఆధ్వర్యంలో ఇప్పటికే రాష్ట్రవ్యా ప్తంగా కలెక్టర్లు, ఎస్పీలకు వినతిపత్రాలు ఇచ్చి కఠిన చర్యలను డిమాండ్ చేశామని తెలిపారు. క్షేత్రస్థాయిలో భాజపా నిరంతరం పోరాడుతుంటే, నిద్రపోతున్నారా అని మాట్లాడటం విజయసాయిరెడ్డి తన ఉనికిని చాటుకునేందుకు ఆడుతున్న నాటకమేనని ఎద్దేవా చేశా- రు. పారదర్శక పాలన అందించే ఎన్డీఏ ప్రభుత్వం, మరియు సనాతన ధర్మ పరిరక్షణకు కట్టుబడిన భాజపా ప్రజల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తుందని శ్రీమతి యామిని శర్మ స్పష్టం చేశారు.



# గెలుపే లక్ష్యంగా పనిచేయాలి -మాధవ్






స్థానికసంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని భాజపా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పీవీఎన్ మాధవ్ పిలుపునిచ్చారు. ప్రతి కార్యకర్త ప్రజా ప్రతినిధిగా ఎదగాలనే లక్ష్యంతో పని చేయాలని, పార్టీ నిర్ణయిస్తే ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. గుంటూరులో సెప్టెంబరు 11న జరిగిన రాష్ట్ర పదాధికారుల సమావేశంలో ఆయన ప్రసంగించారు. 2024లో ప్రజలు ఎన్డీఏకు ఇచ్చిన విజయాన్ని స్థానిక సంస్థల ఎన్నికల్లో మరింత బలోపేతం చేయాలని మాధవ్ అన్నారు. రిజర్వేషన్లు, ఎన్నికల తేదీల ప్రకటన అనంతరం స్థానిక ఎన్నికలు జరిగే అవకాశం ఉన్నందున పార్టీ శ్రేణులు ఇప్పటి నుంచే క్షేత్రస్థాయిలో సన్నద్ధం కావాలని చెప్పారు. ఎన్డీఏ భాగస్వామ్య పార్టీలతో సమన్వయంతో పనిచేస్తూ ప్రతి ప్రాంతంలో గెలుపే లక్ష్యంగా కార్యాచరణ రూపొందించాలన్నారు. సెప్టెంబర్ 15 నుంచి అక్టోబర్ 17 వరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్న 'సేవా సంకల్ప అభియాన్'లో ప్రతి కార్యకర్త భాగస్వామి కావాలని శ్రీ మాధవ్ కోరారు. వాడవాడలా, ఊరూరా ప్రజలతో మమేకమై సేవా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఆశీర్వాద దీపం, సేవా జ్యోతి యాత్ర, వికసిత్ భారత్ సంకల్ప యాత్ర తదితర సుమారు 12 కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. జనధన్–ఆధార్–మొబైల్ అనుసంధానం, ప్రత్యక్ష నగదు బదిలీ వంటి విధానాలతో సంక్షేమ పథకాల్లో పారదర్శకత పెరిగిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అభివృద్ధి, సంక్షేమ పథకాలను లబ్ధిదారుల వద్దకు తీసుకెళ్లి వాటి ఫలాలను ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు. 'జనతా వారధి' కార్యక్రమం ద్వారా ప్రతి వారం ఒక ప్రజా సమస్యను గుర్తించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని మాధవ్ తెలిపారు. సమస్య పరిష్కారమయ్యే వరకు ఫాలోఅప్ చేయాలన్నారు. అన్ని సామాజిక వర్గాలను పార్టీతో అనుసంధానం చేస్తూ 'సర్వస్పర్శి–సర్వవ్యాప్తి'గా బీజేపీని విస్తరించాలని సూచించారు. యువతను రాజకీయాల్లోకి తీసుకురావడంతోపాటు వికసిత్ భారత్, వికసిత్ ఆంధ్రప్రదేశ్ నిర్మాణంలో వారిని భాగస్వాములను చేయాలన్నారు. భాజపా జాతీయ సహ సంఘటన ప్రధాన కార్యదర్శి శ్రీశివప్రకాశ్ జీ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలే ప్రాధాన్యంగా తీసుకుని అందరూ ఇప్పటినుంచే సిద్ధం కావాలన్నారు. ఎమ్మెల్సీ, భాజపా పూర్వ అధ్యక్షులు శ్రీసోము వీర్రాజు మాట్లాడుతూ లక్ష్యంతో పనిచేస్తే ఫలితాలు వస్తాయన్నారు.




వైద్య ఆరోగ్యశాఖ మంత్రి వై.సత్యకుమార్ యాదవ్, ఎంపీ సీఎం రమేష్, రాజ్యసభ సభ్యుడు పాకా సత్యనారాయణ, ఎమ్మెల్యేలు పెన్మెత్స విష్ణుకుమార్‌రాజు, నడికుదిటి ఈశ్వరరావు, డాక్టర్ పార్ధసారధి, ఎమ్మెల్సీ పోతుల సునీత, భాజపా రాష్ట్ర సంఘటనా ప్రధాన కార్యదర్శి మధుకర్‌జీ, రాష్ట్ర పదాధికారులు, జిల్లా అధ్యక్షులు పాల్గొన్నారు.



Declaration : Rc.(A11)A9/150-11/2023 RNI.NO.70770I1999.




Published and Printed by NOOKALA MADHUKAR on behalf of Bharateeya Janata Party and Printed at Kala Jyothi Process Pvt Ltd, Nidumukkula Village, Guntur -522016, Andhra Pradesh , A.P. Editor : VAMARAJU SREE SATYA MURTHY Phone: 0866-2441135, 9494949059. Email.kamalavani2017@gmail.com